WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం, జూన్ 29, 2025 | సంపుటి - 21 | సంచిక 284 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

యాంకర్ స్వేచ్ఛ బలవన్మరణంపై

## పోలీసుల దర్యాప్తు

పూర్ణచందర్ రావు కారణమని స్వేచ్ఛ తండ్రి ఫిర్యాదు



2లో..

TV3 CHANNEL

## ఇది ముమ్మాటికీ టిఎంసి ప్రభుత్వ వైఫల్యం

4లో..

- తన కూతరు ఘటన తరవాత పరిస్థితులు మారలేదు
- తాజా ఘటనపై ఆర్జీకర్' మృతురాలి తండ్రి తీవ్ర ఆవేదన

## సర్వీస్ ట్యాక్స్‌పై వెనక్కి తగ్గని కెనడా

కెనడాతో వాణిజ్య చర్చలు ముగిసినట్లు ట్రంప్ ప్రకటన

4లో..

కెనడా విధిస్తున్న డిజిటల్ సర్వీస్ ట్యాక్స్ పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గుర్రుగా ఉన్నారు. ఈ నేపథ్యంలో తాజాగా కీలక ప్రకటన చేశారు. ఈ డిజిటల్ సర్వీస్ ట్యాక్స్‌పై కెనడా వెనక్కి తగ్గకపోవడంతో ఆ దేశంతో అన్ని రకాల వాణిజ్య చర్చలు ముగిస్తున్నట్లు తాజాగా ప్రకటించారు. ఈ మేరకు తన సొంత సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్రూత్‌లో సంచలన ప్రకటన చేశారు.



## జన్మతః పౌరసత్వం ఇక అందని ద్రాక్ష

సుప్రీం తీర్పుతో...నెగ్గనున్న ట్రంప్ పంతం

## జలయజ్ఞంతో మొదలైన ధనయజ్ఞం

ప్రాజెక్టులు చేపట్టి.. దోచుకునే యత్నం

పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయడంలో నిర్లక్ష్యం



4లో..

## రా చీఫ్‌గా పరాగ్ జైన్ నియామకం

**న్యూఢిల్లీ, నినాదం:** 'రిసెర్చ్ అండ్ ఎనాలసిస్ వింగ్' చీఫ్‌గా పంజాబ్ క్యాడర్ ఐపీఎస్ అధికారి పరాగ్ జైన్ నియమితుల య్యారు. ప్రస్తుత చీఫ్ రవి సిన్హా పదవీకాలం ఈనెల 30తో ముగియనుండ టంతో.. కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.




వివరాలు 2లో..



# 2029లో నియోజకవర్గాల పునర్విభజన

4 నియోజకవర్గాలుగా శేరిలింగంపల్లి

- జంటనగరాల దాహార్తిని తీర్చిన ఘనత పీజేఆర్‌దే
- కంచగచ్చిబౌలి భూములను అభివృద్ధి చేస్తాం
- మహానగరానికి మరో మణిహారం..
- పీజేఆర్ ఫ్లై ఓవర్ ను ప్రారంభించిన సీఎం రేవంత్

02

- భాగ్యనగర అభివృద్ధికి ఎవరు అడ్డుపడినా ఊరుకునేది లేదు..

**హైదరాబాద్/ శేరిలింగంపల్లి ప్రతినిధి, జూన్28(నినాదం):** నియోజకవర్గాల పునర్విభజన 2029లో జరగబోతోందని.. శేరిలింగంపల్లి 4 నియోజకవర్గాలుగా మారుతుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్ ప్రజల దాహార్తిని తీర్చడంలో పీజేఆర్‌ది కీలకపాత్ర అని కొనియాడారు. పీజేఆర్ కృషి వల్లే హైదరాబాద్‌కు గోదావరి, కృష్ణా జలాలు వచ్చాయని ఉద్ఘాటించారు. శనివారం పీజేఆర్ ఫ్లై ఓవర్‌ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఆటంకాలను అధిగమించి కంచ గచ్చిబౌలిని అభివృద్ధి చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. అక్కడి భూముల్లో అభివృద్ధి ఆటంకాలు తాత్కాలికమేనని, కంచ గచ్చిబౌలిలో కొత్త కంపెనీల ఏర్పాటుతో 5 లక్షల ఉద్యోగాలు వస్తాయన్నారు. కొండాపూర్-గచ్చిబౌలి మార్గంలో 6 లైన్లతో 1.2 కిలోమీటర్ల పై వంతెనను ప్రభుత్వం నిర్మించింది. రూ.182.72 కోట్ల వ్యయంతో గచ్చీబౌలి నుంచి కొండాపూర్



## జాబ్ క్యాలెండర్ అమలు ఏదీ..?

20 నెలలుగా కాంగ్రెస్ కాలయాపన

- నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి
- 4న నిరుద్యోగుల చలో సచివాలయానికి బీఆర్ఎస్ మద్దతు
- పోస్టర్‌ను ఆవిష్కరించిన మాజీ మంత్రి హరీశ్ రావు

**హైదరాబాద్,జూన్28(నినాదం):** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు అవుతున్న జాబ్ క్యాలెండర్ ఎందుకు అమలు చేయడం లేదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ప్రశ్నించారు. జాబ్ క్యాలెండర్ అమలు చేయకపోవడంతో నిరుద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని జూలై 4వ తేదీన ఛలో సచివాలయం సమ్మెకు నిరుద్యోగులు పిలుపునిచ్చారని తెలిపారు. నిరుద్యోగుల ఛలో సచివాలయం సమ్మెకు తాము సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని ప్రకటించారు.



2లో

## వైద్యారోగ్య శాఖ పోస్టులకు ఆర్థికశాఖ ఆమోదం

- 607 పోస్టులకు భర్తీకి నోటిఫికేషన్
- ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ

02

## నేడు పసుపుబోర్డు కార్యాలయ ప్రారంభం

- అమిత్ షా చేతుల మీదుగా బోర్డుకు శ్రీకారం
- ఇచ్చిన హామీని నెరవేర్చిన ఘనత బిజెపిదే
- నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్

## నేడు నోటిఫికేషన్.. రేపు నామినేషన్

జూలై1న అధ్యక్ష ఎన్నిక కార్యక్రమం

### తెలుగు రాష్ట్రాల బీజేపీ అధ్యక్షుల ఎన్నిక

**హైదరాబాద్, నినాదం:** తెలుగు రాష్ట్రాల బీజేపీ అధ్యక్షుల నియామకాలకు ముహూర్తం ఖరారు అయ్యింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు ఒకే రోజు బీజేపీ అధిష్ఠానం అధ్యక్షులను ప్రకటించనుంది. బీజేపీ ఏపీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నికకు నోటిఫికేషన్ విడుదలైంది. మూడు రోజుల్లో ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని అధిష్ఠానం నిర్ణయించింది. బీజేపీ రాష్ట్ర ఎన్నికల అధికారి, ఎంపీ



పాకా సత్యనారాయణ విజయవాడలో మీడియా సమావేశం నిర్వహించి.. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించారు. పాకా సత్యనారాయణ మాట్లాడుతూ? 'అంతర్గత ప్రజాస్వామ్యం పాటిస్తున్న ఏకైక పార్టీ బీజేపీ అన్నారు. ఆదివారం అధ్యక్ష ఎన్నిక నోటిఫికేషన్ జారీ అవుతుంది. 30న ఉదయం 11 నుంచి 1 వరకూ నామినేషన్ స్వీకరణ ప్రక్రియ ఉంటుంది. 30న మధ్యాహ్నం 1 నుంచి 2 వరకూ నామినేషన్ల స్క్రూటిని నిర్వహిస్తారు.

## ఇరిగేషన్ శాఖను భ్రష్టు పట్టించిన కెసిఆర్

- ప్రాజెక్టుల నిర్వహణను పట్టించుకోని నాటి పాలకులు
- జూరాల ప్రాజెక్టును సందర్శించిన మంత్రి ఉత్తమ్

**గద్వాల, నినాదం:** పదేళ్ల కేసీఆర్ పాలనలో ఇరిగేషన్ శాఖని భ్రష్టు పట్టించారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లపాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రాజెక్ట్‌లకు మాజీ సీఎం కేసీఆర్ మెయింటనెన్స్ చేయలేదని మండిపడ్డారు.శనివారం జూరాల ప్రాజెక్ట్‌ని మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, వాకిటి శ్రీహరి, కాంగ్రెస్ నేతలు సందర్శించారు.

02





5లో..

## విజయనగరం ఉగ్రకుట్ర లింకుల కేసు

ఎన్ఐఏకు బదిలీ చేస్తూ ఆదేశాలు

విజయనగరం ఉగ్రకుట్ర లింకుల కేసు జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ)కు బదిలీ అయింది. సిరాజ్ ఉర్ రెహ్మాన్, సయ్యద్ సమీర్‌ల ఉగ్రకుట్ర కేసును కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు ఏపీ ప్రభుత్వం ఎన్ఐఏకు అప్పగించింది.

## ఉద్దానం పేజ్ -2

### మంచినీటి పథకానికి శంకుస్థాపన



ప్రజలకు సేవ చేయడమే కటూమి లక్ష్యం

కేంద్రమంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు

## బీజేపీకి తొత్తులుగా కూటమి పార్టీలు

వాటికి తోడైన వైసీపీ

కాంగ్రెస్ పాలనతోనే దేశం సుభిక్షం : వైఎస్ షర్మిల

5లో..



# 2029లో నియోజకవర్గాల పునర్విభజన



వరకు వంతెన నిర్మాణం చేపట్టింది. దీంతో గచ్చిబౌలి చౌరస్తా దగ్గర ట్రాఫిక్ సమస్య తగ్గనుంది. దీనిని ప్రారంభించిన అనంతరం మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ఉపాధి కోసం చాలామంది హైదరాబాద్ వస్తుంటారని తెలిపారు పేదల నాయకుడిగా పీజేఆర్ గొప్పపేరు సంపాదించారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశంసించారు. ప్రజలు ఎప్పుడు పిలిచినా పలికే నాయకుడు పీజేఆర్ అని అభివర్ణించారు. గతంలో పీజేఆర్ ఇల్లు ఒక జనతా గ్యారేజ్‌లా కనిపించేదని గుర్తు చేసుకున్నారు. జంటనగరాల్లో 25 ఏళ్లపాటు పీజేఆర్ శకం నడిచిందని గుర్తుచేసుకున్నారు. పీజేఆర్ మంత్రిగా ఉన్నప్పుడే హైటెక్ సిటీకి పునాది పడిరదని తెలిపారు. హైటెక్ సిటీని ముందుకు తీసుకెళ్లింది చంద్రబాబే అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. భాగ్యనగర అభివృద్ధికి ఎవరూ అడ్డుపడినా ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఎన్నికల వరకే రాజకీయాలు.. ఆ తర్వాత అభివృద్ధిపైనే తమ దృష్టి అని స్పష్టం చేశారు. హైదరాబాద్‌ను కాలుష్య రహితంగా మార్చాలని కోరారు. అభివృద్ధిలో స్పష్టమైన ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నామని అన్నారు. రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులను తెచ్చేందుకు కృషి చేస్తున్నామని వెల్లడిరచారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను కొందరూ అడ్డుకునే కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. రాజకీయం ముసుగులో అవాంతరాలు కల్పిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'హైదరాబాద్‌లో ఆర్టీసీ డీజిల్ బస్సులు ఉండొద్దని నిర్ణయించాం. డీజిల్ బస్సులను జిల్లాలకు తరలించాలని ఆదేశించాం. హైదరాబాద్‌లో ఎలక్ట్రిక్ వాహనాలకు పన్ను మినహాయింపు ఇస్తున్నామని అన్నారు. ఆటోలు కూడా సిఎన్‌జి ఎలక్ట్రిక్ వెర్షన్‌లోకి మారాలి. హైదరాబాద్ నగరంలో అనేక నాలాలు, చెరువులు కబ్జాకు గురయ్యాయి. ఆక్రమణలకు గురైన వాటిని హైడ్రా ద్వారా తొలగిస్తున్నాం. ఎన్ కన్వెన్షన్‌లో రెండెకరాలను ప్రభుత్వానికి స్వచ్ఛందంగా అప్పగించి.. నటుడు నాగార్జున నిజమైన హీరో అనిపించుకున్నారు. రంగారెడ్డి జిల్లాకు శ్రీధర్‌బాబును ఇన్‌చార్జి మంత్రిగా చేశాం. రంగారెడ్డి జిల్లా అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లాలి. మెట్రో, మూసీ ప్రాజెక్టులకు కేంద్రం సహకరించడం లేదు. రేపు అమిత్ షా తెలంగాణకు వస్తున్నారు.. మరోసారి కలిసి విజ్ఞప్తి చేస్తాం. రాజకీయాలు వదిలేసి హైదరాబాద్ అభివృద్ధికి కలిసి పనిచేద్దాం.నేను దాదాపు 35 సార్లు ఢల్లీ వెళ్లా. ప్రధాని సహా అనేకమంది కేంద్ర మంత్రులను కలిశా. కానీ రాష్ట్రానికి కేంద్రం నుంచి చెప్పుకోదగ్గ ప్రాజెక్టులు రాలేదు. హైదరాబాద్‌కు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఏం ఇచ్చారు. ఈ విషయం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆలోచించుకోవాలి. తెలంగాణ ప్రజలు బీజేపీకి 8 మంది ఎంపీలను ఇచ్చారు. కేంద్రం నుంచి బీజేపీ నేతలు ఏం తెచ్చారో చెప్పగలరా' అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. 3 లేయర్లుగా తెలంగాణను విభజించాలనుకున్నాం. రాబోయే 100 రోజుల్లో కోర్ అర్బన్ రీజియన్‌కు సంబంధించిన ప్రణాళికలు సిద్ధమవుతాయి. కాలుష్యం కారణంగా నేడు దిల్లీలో నివసించలేని పరిస్థితి ఏర్పడిరది. దేశ రాజధానిలో నివసించలేని పరిస్థితి వచ్చిందంటే పాలకులు సరైన ప్రణాళిక లేకపోవడమే కారణం. వర్షం వస్తే చెన్నై అతాలాకుతలమవుతోంది, బెంగళూరు నగరం ట్రాఫిక్‌లో చిక్కుకుంటోంది. దిల్లీ, చెన్నై, బెంగళూరు నుంచి మనం నేర్చుకోవాలి. హైదరాబాద్‌లో కాలుష్యం తగ్గించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాం. డీజిల్ బస్సులను నగరానికి అవతలకు పంపించే చర్యలు చేపట్టాం. నగరంలో 3వేల ఎలక్ట్రిక్ బస్సులు మాత్రమే తిరిగేలా చూస్తాం. ఎలక్ట్రిక్ కార్లు, ఆటోలు కొంటున్న వారికి పన్ను లేకుండా చేస్తున్నాం. నాలాలు కబ్జాలకు గురవడం వల్లే నగరంలో ముంపు తీవ్రత పెరిగింది. చెరువుల్లో అక్రమ నిర్మాణాలను మాత్రమే హైడ్రా కూల్చివేసింది. వరద నీళ్లు వెళ్లేందుకు చెరువుల్లేకుండా కొందరు కబ్జాలు చేశారు. బతుకమ్మకుంటను భారాస నాయకులు ఆక్రమించుకుంటే.. కబ్జా నుంచి విడిపించాం. హైదరాబాద్‌పై ఒత్తిడి పెరుగుతున్నందునే 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీని చేపట్టాం. 2029లో నియోజకవర్గాల పునర్విభజన జరగబోతోంది. శేరిలింగంపల్లి నియోజకవర్గం నాలుగు నియోజకవర్గాలుగా మారబోతోంది. అందరికీ అభివృద్ధిలో భాగస్వాములయ్యే అవకాశం వస్తుంది' అని సీఎం అన్నారు.

ఈ ప్రారంభోత్సవంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు వెంనరేందర్ రెడ్డి, శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, బల్మూరి వెంకట్, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి , డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభా రెడ్డి, చైర్మన్లు జేరిపేటి జైపాల్, పటేల్ రమేష్ రెడ్డి, ఫాహీం, పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్లు హమీద్ పటేల్, రాగం నాగేందర్ యాదవ్, గంగాధర్ రెడ్డి, జగదీశ్వర్ గౌడ్, నార్నె శ్రీనివాసరావు, పూజిత జగదీశ్వర్ గౌడ్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్, జోనల్ కమిషనర్ హేమంత్ బొర్ఖడే, డీసీ ప్రశాంతిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ ఫ్లై ఓవర్ కి పీజేఆర్ పెట్టడం గొప్ప విషయమని, ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలియజేశారు. పిజెఆర్ 5 సార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా సీఎల్పీ నేతగా సేవలు అందించారని, పేదల క్షేమం కోసం, కార్మికుల సంక్షేమం కోసం ఆయన ఎంతో పాటుపడ్డారని పిజెఆర్ లాంటి మహా నాయకుడికి దక్కిన అపూర్వ గౌరవమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వెంకట్ రెడ్డి, తహసీల్దార్ వెంకరెడ్డి ప్రాజెక్ట్స్ అధికారులు ఎస్.ఈ శ్రీ లక్ష్మీ, ఈఈ నామ్య, డిఈ హరీష్ బాబు, ఏఈ శివ కృష్ణ, జిహెచ్ఎంసి ఎస్ఈ శంకర్ నాయక్, డిఈ ఆనంద్, మాజీ కార్పొరేట్లరు, మాజీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



## స్వేచ్ఛ బలవన్మరణంపై పోలీసుల దర్యాప్తు

హైదరాబాద్, నినాదం: తన కూతురు స్వేచ్ఛ వోటార్కర్ ఆత్మహత్యకు పూర్ణచందర్ రావు అనే వ్యక్తి కారణమని ఆమె తండ్రి తెలిపారు. భర్తతో విడిపోయాక పూర్ణచందర్ రావుతో స్వేచ్ఛ ఉంటున్నారన్నారు. స్వేచ్ఛ, పూర్ణచందర్‌రావు మధ్య కొన్నాళ్లుగా విభేదాలు ఉన్నాయని, స్వేచ్ఛను పెళ్లి చేసుకుంటానని పూర్ణచంద్రరావు మాట ఇచ్చి ఆమెతో సహజీవనం చేశాడని పేర్కొన్నారు. పెళ్లి చేసుకోవాలని స్వేచ్ఛ ఒత్తిడి చేయడంతో కాలయాపన చేస్తూ అతడు వచ్చాడని, ఈ విషయంలోనే తన కూతురు మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకుందన్నారు. తన కూతురు ఆత్మహత్యకు కారణమైన పూర్ణచంద్రరావును కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పూర్ణచందర్ రావు ఓ న్యూస్ చానల్ వని చేసేవాడని తండ్రి తెలిపారు. గతంలో పూర్ణచందర్ రావుతో విభేదాలు రావడంతో విడిపోతామని పలుమార్లు తన కూతురు చెప్పిందని వాపోయారు. చిక్కడ పల్లిలో జవహర్ నగర్ లో ప్రముఖ తెలుగు న్యూస్ ఛానల్ యాంకర్ స్వేచ్ఛ వోటార్కర్(40) ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. తెలుగు న్యూస్ ఛానల్ యాంకర్ గా పనిచేస్తున్న స్వేచ్ఛ ఆత్మహత్య చేసుకుంది. చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని జవహర్ నగర్ లో తాను నివసిస్తున్న ఇంటిలోనే శుక్రవారం రాత్రి ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. సమాచారం అందుకున్న చిక్కడపల్లి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని స్వేచ్ఛ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. తల్లిదండ్రులు శంకర్, శ్రీదేవిలతో కలిసి కొన్నిరోజుల క్రితం వరకు రాంనగర్ లోని ఒక ఇంట్లో ఉన్న స్వేచ్ఛ ఇటీవలే జవహర్ నగర్ లోని ఇంటికి మారింది. చిక్కడపల్లి ఏసిపి రమేష్ కుమార్, ఇన్‌స్పెక్టర్ రాజు నాయక్ ఘటనా స్థలాన్ని సందర్శించి స్వేచ్ఛ ఆత్మహత్యకు దారితీసిన కారణాలను అన్వేషిస్తున్నారు. ఐదేళ్ల క్రితం భర్తతో విడాకులు తీసుకున్న ఆమె.. కూతురు, మరో స్నేహితుడితో కలిసి ఉంటున్నారని సమాచారం. అతనితో వచ్చిన మనస్పర్థల కారణంగానే ఆత్మహత్య చేసుకుని ఉంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు. తండ్రి శంకర్ ఉమ్మడి ఏపీలో పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేయగా.. తల్లి శ్రీదేవి చైతన్య మహిళా సంఘంలో పనిచేస్తున్నారు. తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఇటీవల జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ ఎన్నికల్లో స్వేచ్ఛ ఈసీ మెంబర్‌గా ఎన్నికయ్యారు.

## రా చీఫ్‌గా పరాగ్ జైన్ నియామకం

తదుపరి రా చీఫ్‌గా పరాగ్ జైన్‌ను నియమిస్తూ నియామకాల క్యాబినెట్ కమిటీ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. జులై 1న పరాగ్ జైన్ రా చీఫ్‌గా పదవీ బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ పదవిలో ఆయన రెండేళ్లపాటు కొనసాగనున్నారు. కాగా, పరాగ్ జైన్.. 1989 బ్యాచ్ పంజాబ్ క్యాడర్‌కు చెందిన ఐపీఎస్ అధికారి. ప్రస్తుతం ఏవియేషన్ రీసెర్చ్ సెంటర్‌లో హెడ్‌గా పనిచేస్తున్నారు. పాకిస్థాన్‌పై ఇటీవల భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌లో పరాగ్ జైన్ కీలక పాత్ర పోషించారు. ఇంటెలిజెన్స్ విభాగానికి సంబంధించిన కీలక సమాచారాన్ని అందించడంలో కృషి చేశారు. అదేవిధంగా జమ్ము కశ్మీర్‌లోని ఉగ్రవాద కార్యకలాపాలను వ్యతిరేకంగా చేపట్టిన ఆపరేషన్‌లో సైతం పరాగ్ తన వంతు పాత్రను సమర్థవంతంగా నిర్వర్తించారు.

## నేడు నోటిఫికేషన్..రేపు నామినేషన్

సాయంత్రం 4 లోపు ఉపసంహరణకు గడువు. జులై 1న అధ్యక్ష ప్రకటన, బాధ్యతల స్వీకరణ ఉంటుంది. జాతీయ కౌన్సిల్ పీసీ మోహన్ ఎన్నికల అబ్జర్వర్‌గా ఉంటారని చెప్పారు.అలాగే తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక కోసం ఆదివారం నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. సోమవారం నామినేషన్లు స్వీకరిస్తారు. జులై 1న ఎన్నికలు నిర్వహిస్తారు. ఈ మేరకు బీజేపీ పార్టీ ప్రకటన విడుదల చేసింది. ప్రస్తుతం దగ్గుబాటి పురందేశ్వరి, కిషన్ రెడ్డిలు తెలుగు రాష్ట్రాలకు అధ్యక్షులుగా ఉన్నారు. నోటిఫికేషన్‌తో భాజపా సంస్థాగత ఎన్నికల ప్రక్రియ తుది దశకు చేరుకుంది. రెండురాష్ట్రాల్లోనూ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక కోసం ఆదివారం నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. సోమవారం నామినేషన్లను స్వీకరిస్తారు. జులై 1న ఎన్నికలు నిర్వహిస్తారు. ఈ మేరకు పార్టీ ప్రకటన విడుదల చేసింది. తెలంగాణ నుంచి పలువురు పోటీలో ఉన్నారు. డికె అరుణ, ఈటెల రాజేందర్, రఘునందన్ రావు,రామచంద్రరావులు ప్రధాన పోటీ దారులుగా ఉన్నారు.

## పివి జయంతి సందర్భంగా సిఎం తదితరుల నివాళి

### ఆర్థిక సంస్కరణల పితామహుడిగా కొనియాడిన రేవంత్

### నెక్లెస్ రోడ్డు పివి ఘాట్ వద్ద నివాళి అర్పించిన మంత్రులు

హైదరాబాద్, : మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్‌లోని పీవీ ఘాట్ వద్ద పలువురు కాంగ్రెస్ నేతలు నివాళి అర్పించారు. భారతరత్న పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పీవీ నరసింహారావు సేవలను గుర్తు చేసుకున్నారు. బహుభాషాకోవిదుడిగా, రచయితగా, ఆర్థిక సంస్కరణల పితామహుడిగా ఆయన దేశానికి ఎనలేని సేవలను అందించారని కొనియాడారు. దేశాన్ని ప్రగతిపథంలో నడిపించడంలో పీవీ పాత్ర ఎనలేనిదన్నారు. సీఎంతో పాటు ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి.. పీవీకి నివాళులు అర్పించారు. మాజీ ప్రధాని పీవీ నరసింహా రావు జయంతి సందర్భంగా పీవీ ఘాట్‌లో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ప్రధానిగా, ముఖ్యమంత్రిగా పీవీ దేశంలో రాష్ట్రంలో అనేక సంస్కరణలు తెచ్చారన్నారు. ఆర్థిక సంస్కరణలు తో భారత దేశాన్ని ప్రపంచంలో బలమైన ఆర్థిక శక్తిగా నిలబెట్టారని గుర్తుచేశారు. భూ సంస్కరణలతో సమాజంలో సమానత్వానికి కృషి చేశారని తెలిపారు. భూ సంస్కరణల్లో భాగంగా కాంగ్రెస్ ఇప్పటి వరకు 24 లక్షల ఎకరాలను పైగా భూమిని పేదలకు పంచిందన్నారు. తెలంగాణలో గత పదేళ్ల పాలించిన ప్రభుత్వం ధరణి తెచ్చి పేదలను ఇబ్బంది పెట్టిందని విమర్శించారు. పేదల హక్కులను కాపాడటానికి భూభారతి చట్టాన్ని తెచ్చామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. విద్యారంగం బలోపేతం పీవీతోనే సాధ్యమైందన్నారు. దేశ ఆర్థిక రంగంలో ఆయన చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఆయన అనేక సంస్కరణలు తెచ్చారని వివరించారు. కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ, సీనియర్ నేత వి.హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.



## ఇరిగేషన్ శాఖను భ్రష్టు పట్టించిన కెసిఆర్



ప్రాజెక్ట్ క్రస్ట్ గేట్లను, 4,8 గేట్స్ ఐరన్ రోప్‌లను పరిశీలించారు. అనంతరం మీడియాతో మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో కమిషన్లకు కక్కుర్తి పడ్డారని ఆరోపించారు. భారీ వాహనాలను జూరాలపై నడపటం సేఫ్టీ కాదని ఆనాడే అధికారులు నిర్ధారించారని... కానీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. జూరాల డ్యామ్‌కు అనుసంధానంగా మరో బ్రిడ్జికి రూ. 100 కోట్లు ఇప్పుడే మంజూరు చేస్తున్నామని ప్రకటించారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. భారీ వాహనాల వల్ల జూరాల ప్రాజెక్ట్‌కు ప్రమాదం ఉందని తెలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తరఫున రూ. 100 కోట్లు మరో బ్రిడ్జి నిర్మాణానికి మంజూరు చేస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడిరచారు. పదేళ్లపాటు కేసీఆర్ ప్రభుత్వం అధికారంలో ఉండి ప్రాజెక్ట్‌లను పట్టించుకోకపోవడంతోనే దెబ్బతింటున్నాయని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వంలో పూడికతీత పనులు కూడా చేపట్టలేదని ధ్వజమెత్తారు. జూరాల ప్రాజెక్ట్ పూడికతీత పనులు వెంటనే చేపడతామని స్పష్టం చేశారు. <రూ.300 కోట్లతో రెండవ గ్యాంటి క్రెన్ మంజూరు చేస్తున్నామని తెలిపారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. నీటిని ర్యాలంపాడు రిజర్వాయర్‌లో నింపేలా పనులు చేపడుతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. మల్లమ్మకుంట రిజర్వాయర్ పనులను కూడా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. 90శాతం పూర్తయినా నె టటెంపాడు పనులను కూడా కేసీఆర్ ప్రభుత్వం పూర్తి చేయలేకపోయిందని దుయ్యబట్టారు. తమ ప్రభుత్వంలో నె `టటెంపాడుకి రూ.2,753 కోట్లు మంజూరు చేశామని గుర్తుచేశారు. డిసెంబర్ నాటికి వందశాతం పనులు చేసి నె `టటెంపాడు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. మక్తల్‌లో పెండిరగ్‌లో ఉన్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని అన్నారు. ఇరిగేషన్ శాఖలో 1100 మంది ఇంజనీర్లను నియమించామని ప్రకటించారు. ప్రతిపక్షాలు సాగు, నీటి ప్రాజెక్ట్‌లపై తప్పుడు ప్రచారాలు చేయొద్దని హితవు పలికారు. ఇరిగేషన్ శాఖ అభివృద్ధికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. వర్షాలు ముందుగా రావడంతో జూరాల ప్రాజెక్ట్ పనులు పూర్తి కాలేదని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని మండిపడ్డారు. జూరాల ప్రాజెక్ట్‌పై ప్రతిపక్షాల నేతలు ప్రజలను భయాందోళనకు గురిచేశారని చెప్పారు. కాళేశ్వరం కుంగిపోతే ఏమికాదని మాట్లాడిన బీఆర్ఎస్ నేతలు, ఇప్పుడు జూరాలపై అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారని ర్ అయ్యారు. ప్రతిపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూసిన.. వారు నమ్మరని మంత్రి శ్రీహరి పేర్కొన్నారు.

## వైద్యారోగ్య శాఖ పోస్టులకు ఆర్థికశాఖ ఆమోదం

హైదరాబాద్, నినాదం: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలిసారి వైద్య ఆరోగ్యశాఖలో ఉద్యోగాల భర్తీకి భారీ నోటిఫికేషన్ జారీ చేసింది. మొత్తం 607 పోస్టుల భర్తీకి ఆర్థికశాఖ అనుమతి ఇచ్చినట్టు ఇచ్చినట్టు తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు (టీజీఎంహెచ్ఎస్ఆర్బీ) సెక్రటరీ గోపీకాంత్‌రెడ్డి తెలిపారు. మల్టీ జోనల్1 లో 379 పోస్టులు, మల్టీ జోనల్2 లో 228పోస్టుల భర్తీకి నియామక పక్రియ జరగనుంది. జూలై 10వ తేదీ నుంచి దరఖాస్తుల స్వీకరణ పక్రియ ప్రారంభం కానున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. రాష్ట్రంలో వైద్య ఆరోగ్యశాఖ చాన్నాళ్ల తర్వాత భారీ ఉద్యోగ నోటిఫఇకేషన్ జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని మెడికల్ కళాశాలల్లో 607 అసిస్టెంట్ ప్రొఫెసర్ ఖాళీలను ఈ నియామకం కింద భర్తీ చేయనున్నారు. దరఖాస్తు చేసుకునే వారి వయసు 46 ఏళ్ల లోపు ఉండాలి. సంబంధిత విభాగంలో అర్హత కలిగిన అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ ఓపెన్ చేసి పూర్తి వివరాలను తెలుసుకోవచ్చు. దరఖాస్తుల స్వీకరణ పక్రియ జూలై 10వ తేదీ నుంచి ఆరంభమ వుతుంది. జూలై 17 సాయంత్రం 5 గంటలలోపు అర్హులైన అభ్యర్థులు అధికారిక వెబ్ సైట్ – లో అప్లై చేసుకోవాల్సి ఉంటుంది. ఆన్‌లైన్ ద్వారా మాత్రమే దరఖాస్తులు స్వీకరిస్తారని గుర్తుంచుకోవాలి. దరఖాస్తు ఫీజు రూ.500 లు కాగా ప్రాసెసింగ్ ఫీజు రూ.200 చెల్లించాల్సి ఉంటుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్, దివ్యాంగ అభ్యర్థులు ప్రాసెసింగ్ ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదు. జూలై 18–జూలై 19 వరకూ అప్లికేషన్ ఎడిట్ ఆప్షన్ ద్వారా వివరాలు సరిచేసుకునే వెసులుబాటు ఉంటుంది. ఈ పోస్టుకు ఎంపికైన వారికి నెల జీతం రూ.68,900–రూ.2,05,500 మధ్య ఉంటుంది. నోటిఫికేషన్ ద్వారా పూర్తి వివరాలను తెలుసుకోవచ్చు.

## నేడు పసుపుబోర్డు కార్యాలయ ప్రారంభం


నిజామాబాద్ : పసుపుబోర్డు సాధించడం, ఇక్కడే బోర్డు కార్యాలయం ఏర్పాటు చేసుకోవడం నిజామాబాద్ రైతుల విజయమని ఎంపి ధర్మపురి అర్వింద్ అన్నారు. ఆదివారం నిజామాబాద్‌లో పసుపుబోర్డు కార్యాలయాన్ని హోంమంత్రి అమిత్ షా ప్రారంభించనున్నారు. ఈ క్రమంలో ఆదివారం తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా రానున్నారు. ఉదయం 11.25 గంటలకు గుజరాత్ లోని అహ్మదాబాద్ ఎయిర్ పోర్టు నుంచి బయలుదేరి మధ్యాహ్నం 1 గంటకు బేగంపేట విమానశ్రయానికి చేరుకోనున్నారు. మధ్యాహ్నం 1.45 గంటలకు బేగంపేట్ నుంచి ప్రత్యేక హెలికాప్టర్ లో నిజామాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయ లోని హెలిప్యాడ్ వద్దకు చేరుకోనున్నారు. అక్కడి నుంచి వినాయక్ నగర్ లో జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్నీ ప్రారంభించడానికి వెళ్లనున్నారు. ఇక, మధ్యాహ్నం 2 గంటలకు జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రారంభించనున్నారు. 2 నుంచి 2.30 వరకు జాతీయ పసుపు బోర్డు కార్యాలయంలోనే ఉండనున్నారు. మధ్యాహ్నం 2.35 గంటలకు నిజామాబాద్ లోని కంటేశ్వర్ క్రాస్ రోడ్ లో ఏర్పాటు చేసిన డి శ్రీనివాస్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. 2. 45 నుంచి 4 గంటల వరకు పాలిటెక్నిక్ గ్రౌండ్ లో జరిగే కిసాన్ మహా బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించనున్నారు. సాయంత్రం 5 గంటలకు బేగంపేట ఎయిర్ పోర్టుకు చేరుకుని ఢల్లీకి తిరుగు ప్రయాణం అవుతారు. ఈ సందర్భంగా అర్వింద్ మాట్లాడుతూ బిజెపి అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలోని కేంద్రం ప్రభుత్వం దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తుందని అర్వింద్ అన్నారు. పసుపుబోర్డుకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ఘనత బిజెపిదన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం పసుపు బోర్డును సాధించుకున్నామని అన్నారు. ఈనెల 29వ తేదీన నిజామాబాద్‌లో జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని ప్రారంభించడానికి కేంద్ర మంత్రి అమిత్‌షా వస్తున్నారని చెప్పారు. రైతు సభకు అధిక సంఖ్యలో తరలిరావాలన్నారు. దీంతో పసుపురైతులకు గిట్టుబాటు ధరలు దక్కడంతో పాటు, అంతర్జాతీయంగా ఎగుమతులకు అవకాశం పెరుగుతుందని అన్నారు. మోడీ 11 ఏళ్లలో కోట్లాది మంది పేదలకు ఇళ్లు కట్టించారని, వారికి నల్లా కనెక్షన్లు ఇప్పించారని ఎంపీ అన్నారు. అంతర్జాల సౌకర్యాన్ని విస్తరించారని, మారుమూల గ్రామాలకు విద్యుత్తు సౌకర్యం కల్పించారని, దేశంలో 60 కోట్ల మందికి ఆయుష్మాన్ భారత్ సౌకర్యం అందిస్తుందని, 50 కోట్ల మందికి జన్‌ధన్ బ్యాంకు ఖాతాలు ఇచ్చారని చెప్పారు. కొత్తగా 88 ఎయిర్‌పోర్టులు ఏర్పాటు చేశారని అన్నారు.

## పూరి రథయాత్రలో తొక్కిసలాట

### వందలాది మందికి తీవ్ర గాయాలు - వివిధ ఆస్పత్రల్లో వారికిచికిత్స

భువనేశ్వర్ : ఒడిశాలోని పూరి జగన్నాథ ఆలయంలో రథయాత్ర సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో 625 మంది గాయపడ్డారు. స్థానిక మీడియా కథనం ప్రకారం చాలా మంది పరిస్థితి విషమంగా ఉంది. గాయపడిన వారిలో మహిళలు, పిల్లలుఎక్కువ మంది ఉన్నారు. వీరంతా ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. గాయపడిన వారిలో జర్నలిస్టులు కూడా ఉన్నారని వార్తలొస్తున్నాయి. రథయాత్రను లాగుతున్న తాళ్లను పట్టుకోవడానికి భక్తులు పెద్ద సంఖ్యలో ముందుకు రావడం వల్ల తొక్కిసలాట జరిగి ఒకరిపై ఒకరు పడిపోయారని మీడియా పేర్కొంది. క్షతగాత్రులలో దాదాపు 70 మంది పూరి జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని, వారిలో ఎనిమిది మంది పరిస్థితి విషమంగా ఉందని అధికారులు తెలిపారు. మిగిలిన వారు స్థానిక ఆసుప్రతుల్లో చికిత్స తీసుకుంటున్నారు. బాలగండి ప్రాంతానికి సమీపంలో జరిగిన రథయాత్రలో అనేక మంది గాయపడ్డారని వర్గాలు తెలిపాయి. కాగా, ఈ ఘటనపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మారీa స్పందించారు. గాయపడిన వారికి చికిత్స అందించే విధంగా ఏర్పాట్ల చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.

## జాబ్ క్యాలెండర్ అమలు ఏదీ..?



ఈ సందర్భంగా హలో నిరుద్యోగి, ఛలో సెక్రటేరియట్ సమ్మె పోస్టర్‌ని హరీష్‌రావు శనివారం తెలంగాణ భవన్‌లో విడుదల చేశారు. అనంతరం మీడియాతో హరీష్‌రావు మాట్లాడారు. నిరుద్యోగుల ఛలో సచివాలయం సమ్మెకి సీపీఎం పార్టీ మద్దతు ఇచ్చినట్లు నిరుద్యోగులు చెప్పారని పేర్కొన్నారు హరీష్‌రావు. బీఆర్ఎస్ హయాంలో 95 శాతం ఉద్యోగాలు తెలంగాణ బిడ్డలకే దక్కేలా మాజీ సీఎం కేసీఆర్ చొరవ తీసుకున్నారని హరీష్‌రావు గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తామన్న జాబ్ క్యాలెండర్‌లో ఒక్క నోటిఫికేషన్ కూడా విడుదల చేయడం లేదని.. నిరుద్యోగులు ఆందోళనలో ఉన్నారని చెప్పుకొచ్చారు. ఇది జాబ్ క్యాలెండర్ కాదు.. జాబ్ లెస్ క్యాలెండర్. ఇది దగా క్యాలెండర్ అని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఏడాదికి లక్ష ఉద్యోగాలు ఇస్తామని కాంగ్రెస్ నిరుద్యోగులకు హామీ ఇచ్చిందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 12 వేల ఉద్యోగాలకు మించి ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. ఎన్నికల సమయంలో ఇందిరమ్మ మనమరాలుగా మాట ఇస్తున్నానని ప్రియాంకాగాంధీ యూత్ డిక్లరేషన్ ఇచ్చారని హరీష్‌రావు గుర్తుచేశారు. యూత్ డిక్లరేషన్‌లో చెప్పిన ఐదు అంశాలను కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క హామీ ఎందుకు నెరవేర్చలేదని హరీష్‌రావు ప్రశ్నించారు. స్కూటీ అంటే తనకు ఇష్టమని చెప్పిన ప్రియాంకాగాంధీ, మహిళ స్టూడెంట్స్‌కి ఇస్తామన్న స్కూటీ ఎందుకు ఇవ్వడం లేదో సమాధానం చెప్పాలని నిలదీశారు. నిరుద్యోగ భృతి ఇస్తామని ప్రియాంక గాంధీ చెప్పారని.. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 20 నెలలవుతున్న నిరుద్యోగ భృతి ఇవ్వడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. యూత్ డిక్లరేషన్‌లో ఐదు హామీలు ఇచ్చిన ప్రియాంకాగాంధీ, అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క హామీ ఎందుకు నెరవేర్చడం లేదని ప్రశ్నించారు యూత్ డిక్లరేషన్ అమలు చేయనందుకు సీఎం రేవంత్‌రెడ్డిపైన ప్రియాంకాగాంధీ ఎందుకు మొట్టికాయలు వేయడం లేదని హరీష్‌రావు నిలదీశారు. ఎన్నికల సమయంలో తెలంగాణకు వచ్చిన గాంధీ కుటుంబం నిరుద్యోగ యువతి, యువకులకు హామీలు ఇచ్చి దారుణంగా మోసం చేశారని ధ్వజమెత్తారు. నిరుద్యోగుల పక్షాన మాట్లాడిన ప్రొఫెసర్ కోదండరాం, ఆకునూరి మురళీ, రియాజ్, ఆఖరికి ప్రియాంక గాంధీకి కూడా ఉద్యోగాలు వచ్చాయని ఎద్దేవా చేశారు. తెలంగాణ రక్తంలోనే ప్రశ్నించే తత్వం ఉంటుందని స్పష్టం చేశారు. నిరుద్యోగులు వారి సమస్యలపై పోరాడాలని.. వారి న్యాయబద్ధమైన పోరాటానికి తాము సంపూర్ణ మద్దతు ఇస్తామని మాటిచ్చారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని రేవంత్ ప్రభుత్వాన్ని హరీష్‌రావు డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీల సాధనకు భారాస అండగా ఉంటుందని తెలిపారు. అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. భారాస పాలనలో 1.62 లక్షల ఉద్యోగాలు ఇచ్చినట్లు చెప్పారు. కాంగ్రెస్ హయాంలో జాబ్ క్యాలెండర్ ప్రకారం నోటిఫికేషన్లు వస్తాయని యువత ఎన్నో ఆశలు పెట్టుకుందని.. కానీ ఒక్క నోటిఫికేషన్ ఇవ్వలేదని దుయ్యబట్టారు. 'దగా క్యాలెండర్‌తో నిరుద్యోగ యువతను మోసం చేశారు. నోటిఫికేషన్లు వద్దని యువత ధర్నాలు చేస్తున్నారని రేవంత్‌రెడ్డి దుష్ప్రచారం చేస్తున్నారు. ప్రియాంక గాంధీ యూత్ డిక్లరేషన్ ప్రకటించారు.. 2 లక్షల ఉద్యోగాలు ఇచ్చేవరకు కాంగ్రెస్ ప్రభుత్వం వెంట పడతాం. కమిషన్లు రావని రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయడం లేదా?' అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

# అక్రమ రిజిస్ట్రేషన్లపై ఉక్కుపాదం

- పిటీషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను సరైన పద్ధతిలో అమలు చేయాలి
- డివిజన్ల వారీగా ఏసీపీ అధికారులు ప్రతి నెలా నేర సమీక్షలు నిర్వహించాలి
- సమీక్ష సమావేశం నిర్వహించిన కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్




**కరీంనగర్, జూన్ 28(నినాదం న్యూస్) :** కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలులో శనివారం కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌష్ ఆలం నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్, పోలీసు అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ప్రభుత్వ భూములను ఆక్రమించేవారిపై అక్రమ రిజిస్ట్రేషన్ల పై ఉక్కుపాదం మోపాలన్నారు. సంబంధిత చట్టాలకనుగుంగా నిందితులపై కేసులు నమోదు చేయాలన్నారు. చిట్ ఫండ్ మోసాలు కూడా ఎక్కువగా నమోదు అవుతున్నందున వాటి పై కూడా ప్రత్యేక దృష్టి పెట్టి బాధితులకు న్యాయం చేసేందుకు కృషి చేయాలన్నారు. పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను సరైన పద్ధతిలో అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు తమ పరిధిలోని పోలీస్ స్టేషన్లను తరచూ సందర్శిస్తూ సిబ్బంది పనితీరును పర్యవేక్షించాలని సూచించారు. డివిజన్ల వారీగా ఏసీపీ అధికారులు ప్రతి నెలా నేర సమీక్షలు నిర్వహించాలని తెలిపారు. సీసీసీ ద్వారా వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిచ్చి త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. ఆకస్మికంగా తలెత్తే శాంతిభద్రతల సమస్యలను ఎదుర్కొనేందుకు సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా వుంటూ బారికేడ్ లు , లాఠీలు, హెల్మెట్‌లు వంటివి సిద్ధంగా ఉంచుకోవాలని చెప్పారు. ఎస్ హెచ్ ఓలుగా విధులు నిర్వహిస్తున్న ఎస్సై, ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారులు పోలీస్ స్టేషన్ మేనేజ్‌మెంట్‌ను సక్రమంగా నిర్వహించాలని, పోలీస్ స్టేషన్ మరియు పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. రికార్డుల నిర్వహణ సరైన పద్ధతిలో ఉండాలని, నమోదైన కేసుల వివరాలు సీసీటీఎన్ఎస్‌లో నమోదు చేయాలని సూచించారు. పెండింగ్ కేసులపై సమీక్ష నిర్వహించి, వాటికి గల కారణాలను తెలుసుకుని త్వరగా పూర్తి చేయాలని అన్నారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో స్వాధీనం చేసుకున్న వాహనాలను రికార్డుల్లో నమోదు చేయాలని, వదిలివేయబడిన వాహనాలను వేలం వేసేందుకు పై అధికారులకు తెలియజేయాలని చెప్పారు. రికార్డు నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షన్, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, పాయింట్ బుక్‌ల ఏర్పాటు, సమన్ల జారీ వంటి విధులను సమర్థవంతంగా నిర్వహించాలని, డివిజన్‌ను సెక్టార్లుగా విభజించి, ప్రతి సెక్టార్‌కు ఏఎస్సై లేదా హెడ్ కానిస్టేబుల్‌ను ఇంచార్జ్‌గా నియమించాలని, తిరిగి సెక్టార్‌లను రెండు మూడు గ్రామాలతో కలిపి సబ్-సెక్టార్లుగా విభజించి వాటికి పోలీస్ కానిస్టేబుళ్లను కేటాయించాలని ఆదేశించారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఉంచాలని, వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలని, ప్రతి నెలా వారికి సంబంధించిన కొత్త సమాచారం సేకరించి నమోదు చేసుకోవాలని అన్నారు. గంజాయి రవాణా, అక్రమ ఇసుక రవాణా, పి.డి.ఎస్. బియ్యం అక్రమ రవాణా, పేకాట స్థావరాలను గుర్తించి వాటిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. సైబర్ నేరాల సంఖ్య పెరుగుతున్నందున ప్రజల్లో వాటిపై అవగాహన పెంచాలని, పెండింగ్ వారెంట్లను అమలు చేయాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలపై చర్చించి, తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాలను బ్లాక్ హోల్స్‌గా గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ భూములను ఆక్రమించేవారిపై అక్రమ రిజిస్ట్రేషన్ల పై ఉక్కుపాదం మోపాలన్నారు. సంబంధిత చట్టాలకనుగుంగా నిందితులపై కేసులు నమోదు చేయాలన్నారు. చిట్ ఫండ్ మోసాలు కూడా ఎక్కువగా నమోదు అవుతున్నందున వాటి పై కూడా ప్రత్యేక దృష్టి పెట్టి బాధితులకు న్యాయం చేయాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ , ఏసీపీలు వెంకటస్వామి టౌన్, హుజురాబాద్ ఏసీపీ వి మాధవి , యాదగిరి స్వామి ట్రాఫిక్, శ్రీనివాస్ ఎస్బి, వేణుగోపాల్ సీటీసీ, లతో పాటు కమిషనరేట్ లోని అన్ని విభాగాల, పోలీస్ స్టేషన్ల, సర్కిల్‌లకు చెందిన ఇన్‌స్పెక్టర్లు, హెడ్ క్వార్టర్స్ లోని అన్ని విభాగాల రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ఎస్ హెచ్ ఓలు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సమగ్రాభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా పని చేయాలి

- ఎరువులు, విత్తనాల సరఫరా పై రైతులు ఆందోళన చెందవద్దు
- అవసరాలకు అనుగుణంగా విద్యుత్ శాఖ ఇన్ ఫ్రా ఏర్పాటు
- రోగులను ఇతర ఆసుపత్రికి రిఫర్ చేయడం మానివేయాలి
- ఎస్సారెస్పీ కాల్వలలో సిల్ట్ తొలగింపు చర్యలు తీసుకోవాలి
- శివ కిరణ్ గార్డెన్స్‌లో 4 మండలాల అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించిన రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు



**మంథని జూన్ 28 (నినాదం న్యూస్):** మంథని సమగ్రాభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా పని చేయాలని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. శనివారం మంథని పట్టణంలో శివ కిరణ్ గార్డెన్ లో 4 మండ లాల అధికారులతో అభివృద్ధి పనుల పై సమీక్ష నిర్వహించారు. విద్యుత్ శాఖ, పౌరసర ఫరాల శాఖ, సింగరేణి , జాతీయ రహదా రుల భూ సేకరణ, వైద్య శాఖ, మిషన్ భగీరథ శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ, విద్యా శాఖ, నీటిపారుదల శాఖ పని తీరు సంబంధిత అధికారులు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని ప్రాంతంలో రైతులకు ఎరువులు విత్తనాలు స్టాక్ కొదుతూ ఉందని దుష్ప్రచారం జరుగుతుందని, మన దగ్గర అవసరానికి మించి స్టాక్ సమృద్ధిగా అందుబాటులో ఉందని ఎవరు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. భవిష్యత్తు విద్యుత్ అవసరాలను, పీక్ డిమాండ్ దృష్టిలో ఉంచుకొని మంథని ప్రాంతంలో అవసరమైన సబ్ స్టేషన్, అదనపు విద్యుత్ లైన్ల ఏర్పాటుకు చర్యలు తీసు కోవాలని మంత్రి సూచించారు. గంగదేవిపల్లి లో సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు వారం రోజులలో శంకుస్థాపన చేయాలని, మచ్చుపేట లో 132 కేవి సబ్ స్టేషన్ ఏర్పాటు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. మంథని పట్టణంలో విద్యుత్ సరఫరా హెచ్చుతగ్గులు (ఫ్లక్చువేషన్) జరుగుతుందని, దీనిని వెంటనే ఎస్ఈ ప్రత్యేకంగా సమీక్షించి పరిష్కరించాలని అన్నారు. ప్రతి సబ్ స్టేషన్ వారిగా గ్రామాల్లో విద్యుత్ సరఫరా సమస్యలు లేకుండా పరిష్కరించాలని, రాబోయే 3 నెలల పాటు విద్యుత్ సరఫరా చాలా కీలకమని, అధికారులు అప్రమత్తం ఉండాలని తెలిపారు. సన్న బియ్యం సరఫరాకు సంబంధించి ప్రజలలో స్పందన తెలుసుకోవాలని అన్నారు. మంథని పరిధిలో నూతనంగా 1417 రేషన్ కార్డులు జారీ చేశామని, 12 వేల 559 సభ్యులకు అదనంగా రేషన్ అందుతుందని అన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి తప్పనిసరిగా పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు రేషన్ కార్డులు జారీ చేయాలని అన్నారు. ధాన్యం కొను గోలు అంశంలో ఎక్కడ కోతలకు ఆస్కారం ఉండడానికి వీలు లేదని అన్నారు. మంథని ప్రాంతంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద రేషన్ షాపు వద్ద చిన్న సూపర్ మార్కెట్ ఏర్పాటు చేసే దిశగా ప్రణాళికలు తయారు చేయాలని కలెక్టర్ కు మంత్రి సూచించారు. రేషన్ షాపు లకు ప్రత్యేక గుర్తింపు ఉండేలా చూడాలని అన్నారు. మంథని ఆసుపత్రికి వచ్చే రోగులను అధికంగా గోదావరిఖని, పెద్దపల్లి ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని, ఈ పద్దతి వెంటనే మార్చుకోవాలని, ఆసుపత్రికి వచ్చే రోగులను తప్పనిసరిగా అటెండ్ కావాలని మంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మంథని ప్రాంతంలో వైద్య శాఖ పరిధిలో సబ్ సెంటర్ల నిర్మాణ పనుల పురోగతి పై సమీక్ష నిర్వహించి సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకుని రావాలని మంత్రి డి.ఎం.హెచ్.ఓ ను ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవసరమైన అన్ని పరికరాలు, సామాగ్రి అందుబాటులో ఉండేలా చూడాలని కలెక్టర్ కు మంత్రి సూచించారు. మంథని ప్రాంతంలో ఉన్న ఎస్సారెస్పీ కాల్వలలో సిల్ట్ తొలగింపు చర్యలు తీసుకోవాలని, రాబోయే నెల రోజుల్లో యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రతి సంవత్సరం రెగ్యులర్ గా ఉపాధి హామీ పనుల క్రింద కాల్వల డీ సిల్టింగ్ జరగాలని అన్నారు. మంథని ప్రాంతంలో పెండింగ్ ఇరిగేషన్ ప్రాజెక్టుల డిపిఆర్ పూర్తి చేయాలని అన్నారు. అటవీ అనుమతుల మంజూరు ప్రక్రియ, ప్రాజెక్టు డిపిఆర్ రూపకల్పన సమాంతరంగా జరగాలని అన్నారు. పోడు భూముల పట్టాలు ఉన్న రైతులను ఎట్టి పరిస్థితుల్లో ఇబ్బందులకు గురి చేయవద్దని, ఎక్కడా కొత్తగా అటవీ నరికివేత జర్గకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. మంథని నియోజకవర్గం పరిధిలో ఏ.సి.డి.పి క్రింద పంచాయతీ రాజ్, ఆర్ బీ క్రింద మంజూరు చేసిన పనుల పురోగతి వివరాలు వారం నాటికి తయారు చేసి అందించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి సుందిళ్ళ గ్రామంలో సింగరేణి మైనింగ్ లీజు భూముల పరిహారం అర్హులకు అందించేందుకు ఎంజాయ్ మెంట్ సర్వే చేశామని, గ్రామ సభ నిర్వహించి అర్హులైన వారికి మాత్రమే పరిహారం అందేలా కృషి చేస్తున్నామని అన్నారు. అంతకుముందు రామగిరి, ముత్తారం, మంథని, మండలాలకు సంబంధించి 4 కోట్ల విలువ గల కళ్యాణ లక్ష్మి, సిఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఆర్.డి.ఓ. సురేష్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పీవీ జయంతి సందర్భంగా నివాళులర్పించిన బీజేపీ నాయకులు




**భీమదేవరపల్లి జూన్ 28 (నినాదం న్యూస్):** భారత మాజీ ప్రధాని, భారత రత్న, బహుభాషా కోవిదుడు శ్రీ పి.వి. నరసింహారావు 104వ జయంతి సందర్భంగా వంగరలోని వారి స్వగృహమందు వారి విగ్రహానికి పూలమాలలు వేసి పీవీ మదన్ మోహన్ రావు తో కలిసి నివాళులర్పించిన భారతీయ జనతా పార్టీ నాయకులు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మాచర్ల కుమారస్వామి గౌడ్ మాట్లాడుతూ దేశం క్లిష్టపరిస్థితుల్లో ఉండగా ప్రధానిగా బాధ్యతలు స్వీకరించి ఆర్థిక సంస్కరణల ద్వారా దేశగతిని మార్చిన పీవీ ఎప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తారన్నారు. పీవీ నరసింహారావు ని అటు కాంగ్రెస్ పార్టీ ఇటు బిఆర్ఎస్ పార్టీ రెండు కూడా రాజకీయంగా వాడుకుంటున్నారు తప్పితే ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వం వారి యొక్క శతజయంతోత్సవాల సందర్భంగా వంగర గ్రామంలో స్మృతి వనం ఏర్పాటు చేస్తామని చెప్పి నాలుగు సంవత్సరాలు కాలయాపన చేశారు ఆ తర్వాత ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికి రెండు సంవత్సరాల పూర్తవుతున్నప్పటికీ ఈరోజు వరకు కూడా వారి యొక్క స్మృతి వనాన్ని పూర్తి చేయకపోవడం నిజంగా బాధాకరం. ఈ ప్రభుత్వం ఇప్పటికైనా వారి యొక్క స్మృతి వనాన్ని త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకి అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో ఊసకోయిల కిషన్, నోముల బిక్షపతి, కంకల సదానందం, శనిగరపు ఐలయ్య, బొల్లంపల్లి శ్యామ్, అయితా సాయి తేజ, గాజుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అదనపు కట్నం కోసం వేధిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

**మల్యాల, జూన్ 28( నినాదం న్యూస్):** మండలంలోని నూకపల్లి గ్రామానికి చెందిన నులిగొండ సుప్రియ కు జగిత్యాల మండలం జాబితాపూర్ గ్రామానికి చెందిన మరి శెట్టి గంగ మహేష్ తో నాలుగు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు .గంగ మహేష్ తరచూ వేధిస్తూ అదనంగా కట్నం తేవాలని ఇబ్బంది పెట్టడంతో సుప్రియ శనివారం మల్యాల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది .కాగా గంగా మహేష్ పై వరకట్నం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మల్యాల ఎస్ఐ నరేష్ తెలిపారు.

## బాలనగర్ డిసిపి కె సురేష్ కుమార్‌ను వరించిన ఉత్కంఠ సేవా పథకం

- అభినందనలు శుభాకాంక్షలు తెలిపిన పోలీస్ అధికారులు సిబ్బంది



**కుత్బుల్లాపూర్, జూన్ 28 (నినాదం న్యూస్) :** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బాలానగర్ డిసిపి కే సురేష్ కుమార్ ను కేంద్ర ప్రభుత్వం చే ప్రదానం చేయబడే ఉత్కృష్ట సేవా పతకం వరించింది ( ఎంపికైనారు ) గత 15 సం వత్సరాలుగా విధి నిర్వహణలో, శాంతి భద్రతలు కాపాడుటలో, కమ్యూనిటీ పోలిసింగ్, మావోయిస్ట్ నిరోధక కార్యకలాపాలలో ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం ఈ అవార్డు ప్రకటించింది. డి సి పి కే సురేష్ కుమార్ నిర్వహించిన విధుల్లో భాగంగా ములుగు, భూపాలపల్లి, ఆసిఫాబాద్ జిల్లాలో మావోయిస్ట్ కార్యక్రమాలు నిరోధించుటలో, ఆసిఫాబాద్ జిల్లాలో కమ్యూనిటీ పోలిసింగ్ లో ప్రత్యేకంగా చేపట్టిన అనేక సేవ కార్యక్రమాల ద్వారా ఆయన గుర్తింపుపొందారు. విధి నిర్వహణలో డిసిపి కే. సురేష్ కుమార్ చూపిన చొరవ, ధైర్య సాహసాలకు, సేవా దృక్పథానికి గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం ఉత్కంఠ సేవా పథకం కు ఎంపిక చేశారు. ఈ ప్రతిష్ఠాత్మక ఈ అవార్డు పొందినందుకు డిసిపి కే సురేష్ కుమార్ కు పోలీసు ఉన్నతాధికారులు, సిబ్బంది, బంధు మిత్రులు అభినందించినారు .

# జీడిమెట్ల పోలీస్ స్టేషన్ వద్ద రోడ్డు ప్రమాదం

- స్పందించిన జీడిమెట్ల పోలీసులు
- బాధితులను ఆసుపత్రికి తరలింపు




**కుత్బుల్లాపూర్, జూన్ 28 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జీడిమెట్ల పోలీస్ స్టేషన్ వద్ద రోడ్డు ప్రమాదం జరిగినట్లుగా పెద్దగా శబ్దం రావడంతో సెకండ్ల వ్యవధిలో జీడిమెట్ల పోలీస్ స్టేషన్ సీఐ గడ్డం మల్లేష్, సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని తీవ్ర రక్తస్రావంతో ఇబ్బంది పడుతున్న ఇద్దరు యువకుల్ని ఆటోలో సమీపంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స చేయించారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఇద్దరు యువకులు అధిక రక్తస్రావం కాకుండా సకాలంలో వైద్యులు కావలసిన చికిత్స చేయడంతో ఇద్దరు యువకులు ప్రాణాలతో బయటపడ్డారు. ఆ ఇద్దరు విద్యార్థులు బైక్ పైన టెంపుల్ కు వెళ్తున్నట్లుగా ఆ ర్టీసీ బస్ ను ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. సమాచారంను జీడిమెట్ల పోలీసులు గాయపడ్డ యువకుల తల్లిదండ్రులకు సమాచారం అందించడంతో యువకుల తల్లిదండ్రులు ఆసుపత్రికి చేరుకొని సకాలంలో స్పందించిన పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాల్సిందిగా జీడిమెట్ల ఇన్స్పెక్టర్ గడ్డం మల్లేష్ ఆస్పత్రి యాజమాన్యాన్ని కోరారు.

# మాజీ ప్రధాని పీవీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

- కాంగ్రెస్ పార్టీ ఇల్లందకుంట మండల అధ్యక్షులు పెద్ది కుమార్
- ఘనంగా పీవీ జయంతి వేడుకలు



**జమ్మికుంట, జూన్ 28 (నినాదం న్యూస్) :** మాజీ ప్రధానమంత్రి పీవీ నర్సింహారావు నిజాయితీ, నిబద్ధత గల నాయకత్వం అందరికీ ఆదర్శమని కాంగ్రెస్ పార్టీ ఇల్లందకుంట మండల అధ్యక్షులు పెద్ది కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో పీవీ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో పెద్ది కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీవీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. పీవీ రాష్ట్రానికి, దేశానికి చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఎమ్మెల్యేగా, మంత్రిగా, ఎంపీ గా, కేంద్ర మంత్రిగా, ప్రధాన మంత్రిగా అనేక పదవులు చేపట్టి ఆ పదవులకే వన్నె తెచ్చిన మహా నాయకుడని అన్నారు. 2024 ఫిబ్రవరి 9న భారతరత్న పురస్కారం పొందడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి గా అనేక సంస్కరణలు తీసుకొచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇంగిలే రామారావు, సంజీవరెడ్డి, అన్నం ప్రవీణ్, పెద్ది శివకుమార్, గూడెపు ఓదెలు, మారేపల్లి ప్రశాంత్, గంగారం మహేష్, గౌడిశాలపరమేశ్వర్, గోలి కిరణ్, బండి మల్లయ్య, బుర్ర రమేష్ , బీనవేణి మహిపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు

- ఎంఈఓ లక్ష్మణ్ నాయక్, ఎంపీడీఓ అపర్ణ
- పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులకు సన్మానం




**చేవెళ్ల జూన్ 28 (నినాదం న్యూస్):** ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు, అని సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులే కీలక పాత్ర పోషిస్తారని ఎంఈఓ లక్ష్మణ్ నాయక్, ఎంపీడీవో అపర్ణ పేర్కొన్నారు. శనివారం చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ పట్టణ కేంద్రంలోని గర్ల్స్ హైస్కూల్లో, బయోసైన్స్ ఉపాధ్యాయునిగా ప్రభాకర్ రెడ్డి, షాబాద్ మండలంలోని అంతిరెడ్డి కూడా ఎంపీపీ ఎస్ పాఠశాలలో (ఎగ్జిటీ) ఉపాధ్యాయుల మిట్ట రవీందర్ లు ఉపాధ్యాయులుగా సేవలందించారు. ఇటీవలే పదవి విరమణ పొందిన నేపథ్యంలో షాబాద్ మండల పిఆర్టియు ఆధ్వర్యంలో పదవి విరమణ పొందిన, ప్రభాకర్ రెడ్డి,మిట్ట రవీందర్ ఘనంగా వీడ్కోలు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారికి శాలువాతో సత్కరించి, జ్ఞాపిక పీటికను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు అని, సమాజ నిర్మాణం కోసం కీలక పాత్ర పోషిస్తారని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు జ్ఞానాన్ని అందించడమే కాకుండా, వారి వ్యక్తిత్వ వికాసానికి, నైపుణ్యాల పెంపొందించడానికి భవిష్యత్తుకు సిద్ధం చేయడానికి మార్గదర్శకులుగా ఉంటారని తెలిపారు. విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించడమే కాకుండా, విభిన్న విషయాలపై అవగాహన నైతిక విలువలు, సామాజిక నైపుణ్యాలు ఆత్మవిశ్వాసం పెంపొందించడానికి కృషి చేస్తారని. విద్యార్థులను వారి కలలను లక్ష్యాలను సాధించడానికి మరింత బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడానికి ఉపాధ్యాయులు కృషి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు మండల నాయకులు, అంజయ్య నర్సింలు కృష్ణయ్య, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి




**మల్లాపూర్, జూన్ 28 (నినాదం న్యూస్) :** మల్లాపూర్ మండలంలోని కొత్త దాంరాజ్ పల్లి ప్రాథమిక పాఠశాలను శనివారం రోజున ఎంపిడిఒ పి శశికుమార్ రెడ్డి, ఎంపిఒ జగదీష్ సందర్శించారు. పాఠశాలలో అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకం (ఎండీఎంఎస్) అమలు పరిస్థితులను పరిశీలించి, నాణ్యత, పరిశుభ్రత, విద్యార్థులకు అందుతున్న ఆహారం యొక్క ప్రమాణాలపై సమీక్ష నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న ఆహారం నాణ్యత, పరిశుభ్రత, వంటశాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్శనలో పంచాయతీ కార్యదర్శి, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇండియన్ మెడికల్ ట్రస్ట్ చైర్మన్‌గా డా.రామ్మూర్తి యాదవ్ ఎన్నిక




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 28( నినాదం న్యూస్) :** పేదల డాక్టర్ గా పిలువబడుతున్న డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్ సూర్యాపేట ఇండియన్ మెడికల్ ట్రస్ట్ చైర్మన్ గా శనివారం ఎన్నికయ్యారు. డాక్టర్. ఊర రామమూర్తి యాదవ్ గత 30 ఏండ్లు గా సూర్యాపేట లో హాస్పిటల్ నేల కల్పి ఎంతోమంది పేద ప్రజలకు ఉచితంగా వైద్యం అందించి మన్నలు పొందుతున్నారు. ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన ఉండ్రుగొండ లక్ష్మీనరసింహ స్వామి గిరి దుర్గం అభివృద్ధి కమిటీ చైర్మెన్ గా సేవలు అందించడం తో పాటు మరొక శ్రీ కృష్ణ ట్రస్ట్ నేల కల్పి ప్రతి సంవత్సరం సుమారు 1500 మంది పేద విద్యార్థులకు స్కాలర్ షిప్ లను అందిస్తున్నారు. వీరి నియామకం పట్ల పలువురు మిత్రులు శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా పీవీ జన్మదిన వేడుకలు

**భీమాదేవరపల్లి జూన్ 28 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమాదేవరపల్లి మండలంలోని వంగర గ్రామంలో శుక్రవారం రోజున పీవీ నరసింహారావు తహసీల్దార్ రాజేష్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంతకు ముందు తహసీల్దార్ రాజేష్ పీవీ మదనమోహన్ పీవీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ పీవీ ఆశయాలు మరువలేనివని కొనియాడారు. ఆయన రాజకీయం పట్ల ఎన్నో సేవలు అందించారు. ప్రధానిగా బాధ్యతలు చేపట్టి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు చేపట్టారు. ఈకార్యక్రమంలో సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ కెడం లింగమూర్తి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్టెం పెల్లి ఐలయ్య, మహిళా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షురాలు చిదురాల స్వరూప సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ మండల అధ్యక్షుడు ఊస కోయిల ప్రకాష్, ఆర్ వెంకట్ రెడ్డి, గోపాల్ రెడ్డి, గజ్జల రమేష్, కండె సుధాకర్, మాట్ల వెంకటస్వామి,వంగర ఏఎస్ఐ ఆర్ ప్రకాష్ పోలీసులు కూన యాదగిరి తదితరులు ఉన్నారు.





# బనకచర్ల... మరో కాళేశ్వరం..!

సంపాదకీయం

బనకచర్లపై ఇరు రాష్ట్రాలతో సమావేశం ఏర్పాటు చేస్తానని కేంద్రమంత్రి పాటిల్ ప్రకటించిన నేపథ్యంలో ముందుగా ఇరు రాష్ట్రాలు కూర్చుని ఈ సమస్యపై చర్చించాలి. అలాగే కేంద్రం కూడా వివరాలు తెప్పించుకుని సాధ్యాసాధ్యాలను పరిశీలించాలి. కెసిఆర్ కాళేశ్వరం చేపడతామని అన్నప్పుడు కేంద్రం ప్రేక్షక పాత్ర వహించింది. ఇవాళ లక్షకోట్లకు పైగా దుబారా అయ్యాయి. కాళేశ్వరం ఎటిఎంగా మారిందన్న మోడీ, అమిత్ షాలు ఏనాడూ నిలదీసి అడగలేదు. నిజాయితీగా ప్రశ్నించలేదు. విచారణకు ఆదేశించలేదు. ఇప్పుడు బనకచర్ల విషయంలో అలాంటి పొరపాట్లుజరక్కూడదు. ఎందుకంటే సాధ్యాసాధ్యాలపై కేంద్రం అధ్యయనం చేయించాలి. ఆర్థిక వనరులపై చర్చించాలి. బనకచర్ల ప్రాజెక్టు ఎత్తిపోతల ప్రాజెక్టు. కింది నుండి పైకి నీటిని ఎత్తిపోయడానికి 4,125 మెగావాట్ల విద్యుత్ అవసరం అవుతుంది. ఇందుకు ప్రతి సంవత్సరం భారీగా ఖర్చు చేయాలి. నిపుణుల అంచనా ప్రకారం కొత్తగా సాగులోకి వచ్చే మూడు లక్షల ఎకరాల ఆయకట్టుకు ప్రతి సంవత్సరం ఒక ఎకరానికి రూ.50 వేలు ఖర్చు అవుతుంది. ఇంత ఖర్చును ఎవరు భరించాలన్నది చెప్పాలి. ఎందుకంటే కాళేశ్వరంలో ఇదే జరిగింది. కాళేశ్వరం కొనసాగించాలంటే విద్యుత్ వినియోగం తడిసి మోపెడు అవుతుంది. ఇది కళ్లముందు కనిపిస్తున్న సత్యం. దీనిని కాదని బనకచర్ల అంటూ చంద్రబాబు పలవరించడం, కేంద్రం తలూపడం సరికాదు. ఇకపోతే బిఆర్ఎస్ గత తప్పిదాలను పక్కన పెట్టి బనకచర్లపై ఏదో కొంపలు అంటుకున్నట్లుగా గగ్గోలు పెడుతోంది. ప్రాజెక్టులన్నీ దెబ్బతిన్నా యని, వాటికి ప్రమాదం పొంచివుందని అంటోంది. పదేళ్లపాటు లేని ప్రమాదం ఏడాదిన్నరలో ఎలా వచ్చిందో హరీష్ రావు, కెటిఆర్‌లు చెప్పాలి. గగ్గోలు పెడితే అబద్దాలు నిజాలై పోవు. కాళేశ్వంరపై ప్రజల దృష్టిని మళ్లించే ఎత్తుగడలో భాగంగా బిఆర్ఎస్ హంగామా చేస్తోంది. ఎందుకంటే ఓ పద్దతి ప్రకారం ప్రాజెక్టులు, బనకచర్ల, స్కూళ్లు, హాస్టళ్లు తదితర సమస్యలపై ప్రస్తావిస్తూ తెలంగాణ ఆగమై పోయిందన్న రీతిలో మాట్లాడుతున్నారు. బిఆర్ఎస్ నేతలు చేసే ఆరోపణలు నిజమైతే అందుకు వారే బాధ్యత వహించాలి.ఎందుకంటే పదేళ్ల పాటు తెలంగాణను ఏలింది వారే కనుక వారే సమాధానం చెప్పాలి.ఇకపోతే బనకచర్లపై ఎపిలో మాట్లాడి సాధ్యాసాధ్యాలు చర్చించాలి. ఎపి సిఎం చంద్రబాబు కూడా పోలవరం పూర్తి కాకుండానే ఇప్పుడు బనకచర్ల గురించి మాట్లాడుతున్నారు. అసలు లోటు బడ్జెట్‌లో ఉన్న సమయంలో దీనికి డబ్బులు ఎక్కడి నుంచి తెస్తారో చెప్పడం లేదు. ఇది సాధ్యమా అన్నది చర్చించడం లేదు. విభజిత ఆంధ్రప్రదేశ్ తర్వాత పోలవరం ఆంధ్రకు వరం అంటూ హంగామా చేసిన నేతలే నేడు బనకచర్ల గురించి హడావుడి చేయడం వెనుక అనుమానాలు ఉన్నాయి.ఈ ప్రాజెక్టు కూడా కాంట్రాక్టర్ల, రాజకీయ నాయకుల ఆదాయం సమకూర్చేదిగా మారకూడదన్నదే సకలజనుల అభిప్రాయం. గోదావరి వరద నీటిని రాయలసీమలోని పెన్నా బేసిన్‌కు మళ్లించి తద్వారా రాయలసీమ, ఉమ్మడి నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు సాగునీరు ఇవ్వడం లక్ష్యంగా టిడిపి కూటమి ప్రభుత్వం చెబుతుంది. గోదావరి నుండి ప్రతి సంవత్సరం సుమారుగా రెండువేల టిఎంసీల నీరు వృథాగా సముద్రంలో కలిసిపోతుంది. ఈ నీటిలో పదో వంతు కనీసం 200 టిఎంసిల నీటిని వెనుకబడిన జిల్లాలకు మళ్లిస్తే రాష్ట్ర అభివృద్ధి పరుగులు పెరుగుతుందంటూ నేతలు చెబుతున్నారు. ఇందుకోసం రూ.80,112 కోట్లు ఖర్చు అవుతుందని ప్రాథమికంగా అంచనా వేసి, జలహారతి కార్పొరేషన్ ఏర్పాటుకు రాష్ట్ర కేబినెట్ అంగీకరించింది. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రం సహాయం చేయాలని ప్రధానమంత్రిని, కేంద్ర ఆర్థికమంత్రిని రాష్ట్ర ముఖ్యమంత్రి కోరారు. రాష్ట్ర ఉన్నతస్థాయి అధికారులు ఢిల్లీవెళ్లి కేంద్ర ఆర్థిక శాఖ, జలశక్తి శాఖ అధికారులకు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. మూడు లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు ఇవ్వడానికి 48 వేల ఎకరాల భూమిని సేకరించడం, సుమారు 27 కిలో మీటర్ల సొరంగం తవ్వడం, రూ.80 వేల కోట్లు పైగా ఖర్చు పెట్టడం సాధ్యమయ్యే పనేనా అన్న అనుమానాలు వస్తున్నాయి. కాళేశ్వరం తరహాలో కాంట్రాక్టర్లకు దోచిపెట్టేందుకే అన్న అనుమానాలు వస్తున్నాయి. అందుకే కేంద్ర అధికారులు ఆదిలోనే అడ్డువేసినట్లు వార్తలు వస్తున్నాయి. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ తోపాటు ఇతర హామీలు అమలు చేయడానికి ఖజానా ఖాళీ అని చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం రూ.80 వేల కోట్ల భారీ ఖర్చుతో బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేస్తాననడం అనుమానాలకు తావిస్తోంది. ఇది సాధ్యమేనా అని అనేకమంది ఇప్పటికే సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. అఖిలపక్ష సమావేశం వేసి, నీటిపారుదలరంగ నిపుణుల అభిప్రాయాలను, సూచనలను తీసుకోవడం ప్రభుత్వ కనీస బాధ్యత. ఆ తరవాతే దీనిపై ముందుకు సాగాలి. దీనికన్నా ముందు పోలవరం సజావుగా పూర్తి కావాలి. పోలవరం బాధితులు ఇప్పటికే రోడ్డున పడ్డారు. వారిని ఆదుకునే ప్రయత్నాలు ముందుకు సాగడం లేదు. భూములు, ఇళ్లు కోల్పోయిన గిగిరిజనులు గౌరవంగా బతికేలా చేయాలి. అమరావతికి భూమలు ఇచ్చిన రైతులు కూడా దర్జాగా బతకగలగాలి. ఇవన్నీ చేయకుండా, నిపుణలుతో చర్చించకుండా ముందుకు సాగాలనుకోవడం చంద్రబాబుకు తగనిపని. ఈ ప్రాజెక్టు గేమ్ చేంజర్, సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టు, హైబ్రిడ్ యాన్యూటీ (హమ్) స్కీమ్ అని చెబుతున్నారు. ప్రాజెక్టులు కట్టి, నీటి పారుదల అభివృద్ధి చేస్తే ఎవరికి అభ్యంతరం వుండదు. కానీ గత ఐదేళ్ల చంద్రబాబు ప్రభుత్వ హయాలో అలా జరగలేదు. ఉమ్మడి ఎపిలో కూడా చంద్రబాబు అనేక ప్రాజెక్టులు చేపట్టినా పూర్తిచేయలేక పోయారు. గత కొన్ని దశాబ్దాలుగా ఆంధ్రప్రదేశ్‌లో ఎంతో ఆర్భాటంగా ప్రారంభించిన అనేక సాగునీటి ప్రాజెక్టులు పూర్తి కాలేదు. అవేవీ వ్యవసాయాభివృద్ధికి తోడ్పడలేదు. కానీ కాంట్రాక్టర్లకు, అధికార పార్టీల నాయకులకు ప్రధాన ఆదాయ వనరులుగా మారాయి. అందుకు పోలవరమే సాక్ష్యం. విభజన తరవాత ఐదేళ్లు పాలించిన చంద్రబాబు అమరావతిని, పోలవరాన్ని పూర్తి చేయలేక పోయారు. తరవాత అధికారంలోకి వచ్చిన జగన్ కూడా ఈ రెంటినీ పక్కన పెట్టి ఎపిని అప్పులకుప్పగా తయారు చేశారు. ఈ క్రమంలో కేంద్రం నుండి నిధులను రాబట్టకుండా ఈ ప్రాజెక్టును ఎలా పూర్తి చేస్తారన్న దానికి సమాధానం లేదు. కానీ ఇరు తెలుగు రాష్ట్రాల మధ్య మాత్రం నిత్యం రచ్చ చేసుకునేలా చేస్తున్నారు. పెండిరగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తే ఇప్పటికే పెట్టిన ఖర్చుకు ఫలితం దక్కుతుంది. వాటిని వదిలేసి భారీ ఖర్చులతో కొత్త ప్రాజెక్టులు ప్రకటిస్తున్నారు. ఇదంతా డబ్బులు దండుకోవడానికే అని వేరుగా చెప్పనక్కర లేదు. కేంద్రం కూడా సాధ్యాసాధ్యాలను పరిశీలించాలి. ఇప్పటికే విద్యుత్ ప్రైవేటీకరణ వల్ల నడ్డివిరిగి పోతున్న రాష్ట్ర ప్రజలు, సాగునీటికి భారీగా చార్జీలు చెల్లించి వ్యవసాయం చేయడం అసాధ్యం. కార్పొరేట్ అనుకూల విధానాలు మోడీ మన్ననలు పొందుతాయేమోకానీ ప్రజల వ్యతిరేకతను మాత్రం పెంచడం ఖాయం. అందువల్ల మాటలతో కాకుండా చేతలతో పనులు చూపాలి. సత్వరం పోలవరం పూర్తి చేసి నిర్వాసితులను ఆదుకోవాలి. అలా చేయకుండా బనకచర్ల జపం చేయడం సరికాదు. కేంద్రం తనకు అనుకూలంగా ఉందని చంద్రబాబు అతి విశ్వాసానికి పోరాదు.

# తెలంగాణ బీజేపీలో అధ్యక్ష మార్పు..

## నూతన నాయకత్వానికి రంగం సిద్ధం

**బీజేపీలో కొత్త నాయకత్వానికి సంకేతాలు... తెలంగాణలో మారనున్న సమీకరణాలు**

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుని ఎన్నిక... అవకాశాల నేపథ్యం**

**భారతీయ జనతా పార్టీ (బీజేపీ) దేశ రాజకీయ రంగంలో ప్రధాన శక్తిగా కొనసాగుతోంది. కేంద్రంలో అధికారాన్ని నిర్వహిస్తున్న ఈ పార్టీకి రాష్ట్రాల్లో బలం పెంపు ఒక నిరంతర లక్ష్యం. ఈ పరంగా, రాష్ట్ర అధ్యక్షుని నియామకం ప్రతి రాష్ట్రంలోనూ ఒక కీలక పరిణామంగా మారుతోంది. తెలంగాణలో ప్రస్తుతం ఈ ప్రక్రియ చురుగ్గా సాగుతోంది. నూతన రాష్ట్ర అధ్యక్షుని ఎంపికకు సంబంధించి పార్టీ అంతర్గతంగా చర్చలు తారాస్థాయికి చేరాయి.**



బీజేపీలో రాష్ట్ర అధ్యక్షుని నియామకం సాధారణంగా పార్టీ సంస్థాగత ఎన్నికల ప్రకా ప్రకారమే ప్రజాస్వామ్య బద్ధంగా జరుగుతుంది. గ్రామ, మండల స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు పార్టీ ప్రతినిధులు తమ అభిప్రాయాన్ని వెల్లడించగా, రాష్ట్ర స్థాయి నాయకత్వం ఆ ఎన్నికను అమలు చేస్తుంది. అయితే, అధిష్టాన నిర్ణయం కేంద్రంగా ఉండే బీజేపీలో ఆఖరి నిర్ణయం కేంద్ర నాయకత్వం చేతుల్లోనే ఉంటుంది. అందువల్ల అభ్యర్థుల ఎంపికలో సామాజిక సమీకరణాలు, ప్రాంతీయ సమతుల్యత, రాజకీయ వ్యూహాలు కీలక పాత్ర పోషిస్తాయి.

తెలంగాణలో ప్రస్తుతం రాష్ట్ర బీజేపీ అధ్యక్ష పదవిని కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి నిర్వహిస్తున్నారు. ఆయన పదవీ కాలం ముగియ నుండగా, కేంద్ర మంత్రిత్వ బాధ్యతల నిమిత్తం పూర్తి స్థాయి సమయం కేటాయించ లేని కారణంగా, కొత్త రాష్ట్ర అధ్యక్షుని నియామకంపై చర్చలు ముమ్మరంగా జరుగుతున్నాయి.

ఈ అంశం పట్ల పార్టీ వర్గాలు, కార్యకర్తలు, రాజకీయ పరిశీలకుల మధ్య ఆసక్తి పెరిగింది. ఈ నేపథ్యంలో అనేక మంది ప్రముఖుల పేర్లు బహిరంగంగా, అంతర్గతంగా చర్చల్లో నిలుస్తున్నాయి.

ఈటల రాజేందర్ పేరు ఈ రేసులో ప్రధానంగా వినిపిస్తోంది. బీఆర్ఎస్ నుంచి బీజేపీలో చేరిన ఆయనకు ప్రజాదరణ ఉంది. బీసీ వర్గానికి చెందిన నాయకుడిగా ఆయనను ముందుంచే ప్రయత్నాలు జరుగుతున్నట్టు తెలుస్తోంది. మల్కాజిగిరి లోక్‌సభ స్థానం నుంచి గెలవడం ద్వారా ఆయన తన బలం మరింత ప్రభావ వంతంగా నిరూపించుకున్నారు. పార్టీకి కొత్త ఉత్సాహం, దూకుడు అవసరమన్న అభిప్రాయాలను వ్యక్త పరచడం ద్వారా ఆయన తన ఆసక్తిని వ్యక్త పరిచినట్టుగా కనిపిస్తోంది.

ఇంకొక ప్రబలమైన అభ్యర్థి ధర్మపురి అరవింద్. నిజామాబాద్ ఎంపీగా రెండోసారి గెలిచిన ఆయన యువ నేతగా, బలమైన వ్యక్తిగా, వక్తగా గుర్తింపు పొందారు. ఆయన బీసీ వర్గానికి చెందినవారు కావడం, అత్యంత అనుభవం కలిగిన, వివిధ పదవులు అనుభవించిన దివంగత నేత ధర్మపురి శ్రీనివాస్ తనయునిగా, కేసీఆర్ తనయ కవితను ఓటమి పాలు చేసిన నేతగా, కేంద్ర హై కమాండ్‌తో అనుసంధానం కలిగి ఉండడం ఆయనకు అనుకూలంగా పని చేయవచ్చు.

డీకే అరుణ కూడా రాష్ట్ర అధ్యక్ష పదవికి ఒక అవకాశంగా చూస్తున్నారు. ఆమెకు మహిళా కోటా ద్వారా అవకాశం దక్కవచ్చని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. మహిళా నేతగా, మాజీ మంత్రిగా, జాతీయ ఉపాధ్యక్షురాలిగా అనేక బాధ్యతలు నిర్వహించిన అనుభవం ఆమెకు తోడుగా నిలవనుంది.

ఇంకా పలువురు బలమైన నాయకులు కూడా ఈ రేసులో ఉన్నారు. మాజీ ఎమ్మెల్సీ ఎన్. రాంచందర్ రావు, మెదక్ ఎంపీ ఎం. రఘునందన్ రావు, గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్, పార్టీ సీనియర్ నాయకుడు మురళీధర్ రావు, ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్ర రెడ్డి తదితరుల పేర్లు కూడా పరిశీలనలో ఉన్నాయి. వీరి అనుభవం, సైద్ధాంతిక నిబద్ధత, సీనియారిటీ, సీనియారిటీ పార్టీకి ఎంత వరకూ ఉపయోగ పడుతుందన్నదే పరిశీలానాంశం.

మాజీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్ ఇప్పటికే మంత్రి పదవిలో ఉన్నప్పటికీ, పార్టీకి అవసరమైతే పదవి త్యాగానికైనా సిద్ధమని ప్రకటించడం ద్వారా ఆయనపైన కూడా చర్చలు కొనసాగు తున్నాయి. అయితే ప్రస్తుతం ఆయన రేసులో లేరని ఆయన స్వయంగా ప్రకటించారు.

ఇప్పటి రాజకీయ పరిస్థితుల ప్రకారం, రాష్ట్ర అధ్యక్షుని ఎంపికలో నాలుగు ప్రధాన అంశాలు దృష్టిలో పెట్టు కోవాల్సినవి...బలమైన ప్రజాకర్షణ కలిగిన నాయకత్వం, సామాజిక సమీకరణాలకు తగిన ప్రాతినిధ్యం, రాష్ట్ర రాజకీయాల్లో పార్టీని ముందుకు నడిపించే వ్యూహాత్మక దృష్టికోణం, కేంద్ర నాయకత్వానికి నిబద్ధత, అనుసంధానం.

ఈ నేపథ్యంలో, బీజేపీ అధిష్టానం రాష్ట్ర అధ్యక్షుని ఎన్నిక సంబంధిత కార్యక్రమం చేపట్టి, జూలై 1వ తేదీన కొత్త అధ్యక్షుని ఎన్నిక పూర్తి చేయనున్న క్రమంలో... రాష్ట్రానికి తగిన నాయకత్వాన్ని ఎంపిక చేయడం ద్వారా పార్టీ తన బలాన్ని పునర్నిర్మించు కోవడం, రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు సమర్థంగా సిద్ధం కావడం లక్ష్యంగా పెట్టుకుంది.

ఈ ఎన్నిక కేవలం ఒక అంతర్గత ప్రక్రియ మాత్రమే కాదు. ఇది బీజేపీ భవిష్యత్తుకు మార్గ నిర్దేశకంగా నిలవనుంది. ఈ ప్రక్రియలో జరిగే చర్చలు, వ్యూహాలు, నిర్ణయాలు రాష్ట్ర రాజకీయాల్లో దిశా నిర్దేశకంగా మారతాయి. అన్ని వర్గాలను కలుపుకొని పార్టీకి కొత్త ఊపు నింపగల నాయకుని ఎంపిక – తెలంగాణ బీజేపీకి కీలక మలుపుగా మారనుంది.

రామ కిష్టయ్య సంగన భట్ల
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్,
కాలమిస్ట్...9440595494

# జలయజ్ఞంతో మొదలైన ధనయజ్ఞం

## ప్రాజెక్టులు చేపట్టి.. దోచకునే యత్నం

## పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయడంలో నిర్లక్ష్యం

అమరావతి, నినాదం :

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వై.ఎస్.రాజశేఖర రెడ్డి జలయజ్ఞం పేరుతో అనేక ప్రాజెక్టులను ఏకకాలంలో చేపట్టి అవి కాంట్రాక్టర్లకు, రాజకీయ నాయకులకు ధనయజ్ఞం లాగా మారిన వైనం చూసాం. అలాగే 2014-15 నుండి 2018-19 మధ్య కాలంలో తెలుగుదేశం ప్రభుత్వం పోలవరంతో కలిపి 56 సాగునీటి ప్రాజెక్టులను రూ.80,792 కోట్లతో పూర్తి చేస్తామని చెప్పి వేల కోట్లు ఖర్చు చేసి ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తిచేయలేదు. గత వైసిపి ప్రభుత్వం కొత్తగా మరో 37 ప్రాజెక్టులను ఒకేసారి ప్రారంభించి 4 సంవత్సరాల్లో పూర్తిచేస్తామని ప్రకటించి రూ.61,573.15 కేటాయించి, అందులో రూ.32,059,61 కోట్లు కూడా ఖర్చు చేయలేదు. రాష్ట్రంలో పెండిరగ్‌లో వున్న లేదా నిర్మాణంలో వున్న ప్రాజెక్టులు పూర్తయితే భారీ ప్రాజెక్టుల ద్వారా 580.692 టిఎంసీల నీటితో 50,95,394 ఎకరాలు, మధ్యతరహా ప్రాజెక్టుల ద్వారా 25.111 టిఎంసీల నీటితో 2,82,238 ఎకరాలు, చిన్నతరహా ప్రాజెక్టుల ద్వారా 3.742 టిఎంసీల నీటితో 58,052 ఎకరాలు మొత్తం 54,35,684 ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉంది. ఈ ప్రాజెక్టులు పూర్తి చేయకుండా బనకచర్ల ప్రాజెక్టు గురించి అధికార పార్టీ మాట్లాడినా, ప్రతిపక్షం ప్రశ్నించకపోయినా ప్రజలు ప్రశ్నించాలి. కేంద్రం ఆరా తీయాలి. ఎందుకంటే ఇది సాధ్యమా కాదా అన్నది ముందు తేల్చాలి. కెసిఆర్ లాగా చంద్రబాబు చేస్తానంటూ చూస్తూ ఊరుకోరాదు. బనకచర్ల ప్రాజెక్టును మూడు దశల్లో నిర్మించాలని నిర్ణయించినట్లు సిఎం చంద్రబాబు చెబుతున్నారు. మొదటి దశలో ప్రస్తుతం వున్న పోలవరం కుడి కాలువ సామర్థ్యాన్ని 17,500 నుండి 38,000 క్యూసెక్కులకు పెంచుతారు. పోలవరం ఎత్తును 45.72 మీటర్ల నుండి 41.15 మీటర్ల ఎత్తుకు కుదిస్తూ కేంద్ర కేబినెట్ గత ఆగస్టులో తీర్మానించింది. ఈ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించలేదు. 41 మీటర్ల వరకే నీరు వుంటే 42 మీటర్ల నుంచి బనకచర్ల ప్రాజెక్టుకు నీరు తరలిస్తామనడం ఎలా సాధ్యం? అలాగే రెండో దశలో కొత్తగా పల్నాడు జిల్లాలోని బొల్లాపల్లి దగ్గర 150 టిఎంసీల నీటిని నిల్వ చేసే రిజర్వాయర్ నిర్మించాలి. దీనివల్ల బొల్లాపల్లి మండలంలో 15 గ్రామాలు నీటి మునుగుతాయి. వీరికి పునరావాసం కల్పించాలి. రెండు దశాబ్దాల క్రితం ప్రారంభించిన పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకే ఇప్పటికీ పరిహారం, మౌలిక సౌకర్యాలు కల్పించక పోవడంతో వారు పోరాడుతున్నారు. కొత్తగా ఈ 15 గ్రామాల పునరావాసం ఎప్పటికి తీరుతుందన్నది ప్రశ్నార్థకంగా ఉంది. మూడో దశలో బొల్లాపల్లి రిజర్వాయర్‌లో 172 మీటర్ల నుండి 300 మీటర్లకు ఎత్తిపోసి, నల్లమలలో తవ్వే టన్నెళ్ల ద్వారా బనకచర్ల రెగ్యులేటర్‌కు తరలించాలి. బనకచర్ల మొత్తం ప్రాజెక్టు ఖర్చులో ఈ మూడో దశ పనులకే దాదాపు సగం ఖర్చు అవుతుంది. మొదటి, రెండు దశలతో పోలిస్తే మూడో దశ పని క్లిష్టమైంది. బనకచర్ల ప్రాజెక్టును సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టు అంటున్నారు. అంటే నీటిపారుదల శాఖ సిబ్బంది వేతనాలు, ప్రాజెక్టు నిర్వహణకు అయ్యే ఖర్చును రైతులే భరించాలేమో! ప్రస్తుత ఖర్చుల ప్రకారం ఎకరాకు యాభై వేల రూపాయలను రైతులు చెల్లించాలి. ఇది ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం పెరగడమే తప్ప తగ్గే సమస్యే లేదు. దాదాపు ఉచితంగా సాగునీరు ఇస్తేనే పండిన పంట గిట్టుబాటు కాక ప్రాజెక్టులో నీరు వున్నప్పటికీ ధాన్యం పడిరచడానికి రైతులు సిద్ధపడని స్థితిలో ఇంత ఖర్చును భరించడం వ్యవసాయదారులకు సాధ్యమా? ఈ మాత్రం ఆలోచన పాలకులకు తెలియక కాదు. డిజిటల్ అగ్రి మిషన్ పేరుతో కార్పొరేట్ కంపెనీలకు వ్యవసాయాన్ని అప్పగించేందుకు ప్రయత్నిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. ఇప్పటికే విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించి వ్యవసాయ మోటర్లకు మీటర్లు బిగించే విధానాన్ని గతంలో జగన్ మోహన్ రెడ్డి, ప్రస్తుతం చంద్రబాబు నాయుడు ద్వారా అమలు చేయించడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు. అటు విద్యుత్ చార్జీలు, ఇటు సాగునీటి ఖర్చులను పేద రైతులే కాదు, మధ్యతరగతి రైతులు కూడా భరించడం సాధ్యం కాదు. ఇప్పటికే రాష్ట్రంలో సోలార్ విద్యుత్ ఉత్పత్తి పేరుతో 11 లక్షల ఎకరాల భూమి కార్పొరేట్ కంపెనీల చేతుల్లోకి పోతుంది. రానున్న రోజుల్లో బనకచర్ల లాంటి సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టుల ద్వారా మరికొన్ని లక్షల ఎకరాల భూమి ఈ కంపెనీల చేతుల్లోకి వెళ్తుంది. అందువల్ల ముందుగా పెండిరగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి చిత్తశుద్దిని చాటుకోవాలి. జలయజ్ఞం పేరుతో చేపట్టిన ధనయజ్ఞానికి చెల్లుచీటి పలకాలి.

# సర్వీస్ ట్యాక్స్‌పై వెనక్కి తగ్గని కెనడా

## కెనడాతో వాణిజ్య చర్చలు ముగిస్తున్నట్లు ట్రంప్ ప్రకటన

వాషింగ్టన్ :

కెనడా విధిస్తున్న డిజిటల్ సర్వీస్ ట్యాక్స్ పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గుర్రుగా ఉన్నారు. ఈ నేపథ్యంలో తాజాగా కీలక ప్రకటన చేశారు. ఈ డిజిటల్ సర్వీస్ ట్యాక్స్‌పై కెనడా వెనక్కి తగ్గకపోవడంతో ఆ దేశంతో అన్ని రకాల వాణిజ్య చర్చలు ముగిస్తున్నట్టు తాజాగా ప్రకటించారు. ఈ మేరకు తన సొంత సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్రూత్‌లో సంచలన ప్రకటన చేశారు. 'కెనడాతో అన్ని రకాల వాణిజ్య చర్చలను తక్షణమే నిలిపివేస్తున్నాం' అని ప్రకటించారు. కెనడలో డిజిటల్ సేవల పన్ను గతేడాది అమల్లోకి వచ్చిన విషయం తెలిసిందే. అయితే, కంపెనీలు మాత్రం ఈ ఏడాది జూన్ 30 నుంచి పన్ను చెల్లింపులు ప్రారంభించాలని నిర్ణయించుకున్నాయి. ఈ చట్టం ప్రకారం.. కెనడాలో ఆన్‌లైన్ ద్వారా గణనీయమైన ఆదాయం అర్జించే పెద్ద డిజిటల్ కంపెనీలు తమ ఆదాయంపై 3 శాతం పన్ను చెల్లించాల్సి ఉంటుంది. ఆన్‌లైన్ మార్కెట్‌ప్లేస్ సేవలు, ఆన్‌లైన్ ప్రకటనలు, సోషల్ మీడియా సేవలు, వినియోగదారుల డేటా అమ్మకాల ద్వారా వచ్చే ఆదాయం ఈ పన్ను పరిధిలోకి వస్తుంది. ఈ విధానం యూఎస్‌లో ప్రధాన కార్యాలయం కలిగిన పెద్ద పెద్ద టెక్ కంపెనీలు, ఇ-కామర్స్ ఎలాట్‌ఫామ్‌లపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుంది. దీంతో అధ్యక్షుడు దీనిపై ప్రధానంగా దృష్టి సాధించారు. జూన్ 30 నుంచి ఈ కొత్త పన్నుల విధానం అమల్లోకి రానున్న నేపథ్యంలో ట్రంప్ ఈ కఠిన నిర్ణయం తీసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది.



# జన్మతః పౌరసత్వం ఇక అందని ద్రాక్ష

## సుప్రీం తీర్పుతో...నెగ్గనున్న ట్రంప్ పంతం

వాషింగ్టన్, :

జన్మతః అమెరికా పౌరసత్వ హక్కు వివాదంలో అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ పంతం నెగ్గనుంది. ఈ విషయంలో అమెరికా అధ్యక్షుడికి ఉండే అధికారాలను దేశ సుప్రీంకోర్టు సమర్థించింది. ఈ విషయంలో ట్రంప్ అధికారాల నిలిపివేతకు దిగువ న్యాయస్థానాల జడ్జిల తీర్పును సు ప్రీంకోర్టు పరిమితం చేసింది. అమెరికాలో జన్మించే నవజాత శిశువులకు స్వతహసిద్ధంగా తక్షణం అమెరికా పౌరసత్వం కల్పించే విధానం ఇప్పటివరకూ అమలులో ఉంది. అయితే ఇది కుదరదని ట్రంప్ తమ రెండోసారి అధికార ఆరంభంలోనే ఆంక్షలకుదిగారు. దీనిపై మూడు రాష్ట్రాలు కోర్టుకువెళ్లాయి. అక్కడ ట్రంప్ అధికారాలకు బ్రేక్ పడిరది. అయితే ఇప్పుడు సుప్రీంకోర్టు 6:3 తీర్పుతో దిగువ కోర్టుల ఆంక్షలను పరిమితం చేసింది. అధికారిక నిర్ణయాల అమలు విషయాల పరిశీలన తరువాత ఈ జడ్జిల తీర్పును పరిమితం చేశారు ఇంజెక్షన్‌లను నిలిపివేయాలనే ట్రంప్ అధికార యంత్రాంగ అభ్యర్ధనను ఆమోదించింది. ఈ పరిణామంతో ఇకపై ఆయా రాష్ట్రాలలో కూడా జన్మతః పౌరసత్వ హక్కు సంపూర్తి అమలు సాధ్యం కాదు. పలు ఇతర అంశాల పరిధిలోనే నదజాత శిశువులకు సిటిజన్‌షిప్ బై బర్త్ స్థాయి కల్పిస్తారు.

# ఇది ముమ్మాటికీ టిఎంసి ప్రభుత్వ వైఫల్యం

## తన కూతరు ఘటన తరవాత పరిస్థితులు మారలేదు

## తాజా ఘటనపై ఆర్జీకర్' మృతురాలి తండ్రి తీవ్ర ఆవేదన

కోల్‌కతా :

గతంలో కోలకతాలోని ఆర్జీకర్ వైద్య కళాశాలలో ఓ విద్యార్థినిపై హత్యాచార ఘటన మరవకముందే పశ్చిమబెంగాల్‌లో న్యాయ కళాశాల ప్రాంగణంలోనే ఓ విద్యార్థిని (24)పై సామూహిక అత్యాచార ఘటన నెలకొనడంతో మహిళల భద్రతపై రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన నెలకొంది. ఈ దారుణాన్ని 'ఆర్జీకర్' మృతురాలి తండ్రి తీవ్రంగా ఖండిరచారు. ఈ కేసులో అరెస్టయిన వారంతా అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి చెందినవారే అని ఆరోపించారు. టీఎంసీ ప్రభుత్వ ఉదాసీనత వల్లే రాష్ట్రంలో అత్యాచారాలు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. గతంలో తన కుమార్తె హత్యాచారానికి గురైనప్పుడు వేలాది మంది ప్రజలు రోడ్లపైకి వచ్చి నిరసన తెలియజేసినా.. ఎంత పోరాడినా మహిళలపై జరుగుతున్న దారుణాలలో ఎలాంటి మార్పు రావడంలేదని ఆవేదన వ్యక్తంచేశారు. 'నా కుమార్తె లాంటి అభాగ్యులు ఇంకా ఎంతమంది ప్రభుత్వ నిర్లక్ష్యానికి బలి కావాలి. రాష్ట్రంలో ఇటువంటి దారుణాలు మళ్లీ మళ్లీ జరుగుతున్నాయి. నా కుమార్తె విషయంలో జరిగిన అన్యాయాన్ని వ్యతిరేకిస్తూ.. వేల మంది వీధుల్లోకి వచ్చారు. అయినా ఇటువంటి ఘటనలు జరుగుతూనే ఉన్నాయి. కాలేజీలోని వారే దారుణాలకు పాల్పడుతున్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కావద్దంటే న్యాయ విద్యార్థినిపై అత్యాచారానికి పాల్పడిన ముగ్గురు నిందితులకు కఠిన శిక్ష విధించాలి' అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. న్యాయ విద్యార్థినిపై అత్యాచార ఘటనపై టీఎంసీ ఎంపీ కళ్యాణ్ బెనర్జీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. విద్యార్థినిపై ఆమె స్నేహితులు అత్యాచారం చేస్తే ఎవరేం చేస్తారని ప్రశ్నించారు. పోలీసులు కళాశాలల్లో ఉంటారా అంటూ మీడియాపై విరుచుకుపడ్డారు. ఇటువంటి ఘటనల్లో మహిళలు ప్రభుత్వాలతో కాకుండా ఈ దారుణాలకు పాల్పడుతున్న మగాళ్లకు వ్యతిరేకంగా పోరాడాలని అన్నారు. ఆయన వ్యాఖ్యలను ప్రతిపక్ష భాజపా నేతలు తీవ్రంగా ఖండిస్తున్నారు. కోల్‌కతాలోని ఓ న్యాయ కళాశాల విద్యార్థిని(24)పై పూర్వ విద్యార్థి, ఇద్దరు సీనియర్లు విద్యాసంస్థ ప్రాంగణంలోనే అత్యాచారానికి ఒడిగట్టారు. విద్యార్థినిపై సామూహిక అత్యాచారం జరిగినట్టు వైద్య పరీక్షల్లో రూఢీ అయిందని సీనియర్ పోలీసు అధికారి ఒకరు తెలిపారు. గురువారం ఇద్దరు నిందితులను అరెస్టు చేయగా.. శుక్రవారం ప్రధాన నిందితుడు మోనోజిత్ మిశ్రా(31)కు అదుపులోకి తీసుకున్నారు. మోనోజిత్ మిశ్రాకు టీఎంసీ నేతలతో సన్నిహిత సంబంధాలున్నట్లు తెలుస్తోంది. తనను వదిలేయాలంటూ ఆమె ఎంతగా ప్రాధేయపడినా నిందితులు కనికరించలేదని.. తనపై చేసిన దారుణాన్ని రికార్డ్ చేసి ఆ వీడియోలను అందరికీ చూపిస్తామని బెదిరించారని బాధితురాలు వాపోయింది. తప్పించుకొనేందుకు ప్రయత్నిస్తే హాకీ స్టిక్‌తో దాడి చేశారని పోలీసులకు వెల్లడించింది.

# ఉద్దానం పేజ్ -2 మంచినీటి పథకానికి శంకుస్థాపన

- ప్రజలకు సేవ చేయడమే కటూమి లక్ష్యం
- కేంద్రమంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు




శ్రీకాకుళం, జూన్28(నినాదం న్యూస్): ప్రభుత్వాన్ని ఎదిరిస్తే ప్రభుత్వ పథకాలు కట్ చేయడం వంటి సంస్కృతి మా కూటమి ప్రభుత్వానికి లేదని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు అన్నారు. శ్రీకాకుళం జిల్లాలో పర్యటించిన ఆయన.. పాతపట్నంలో 265 కోట్ల రూపాయలతో చేపట్టనున్న ఉద్దానం పేజ్ -2 మంచినీటి పథకానికి శంకుస్థాపన చేశారు.. పాతపట్నం నియోజకవర్గంలోని బూరగాం గ్రామంలో 265 కోట్ల రూపాయలతో ఉద్దానం పేజ్ -2 మంచినీటి పథకం ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన ఆయన.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత ప్రభుత్వం లాగా ఇసుక మాఫియా, భూదందాలు, లిక్కర్ విరీద సొమ్ము చేసుకోవడం లేదన్నారు.. ప్రభుత్వాన్ని ఎదిరిస్తే ప్రభుత్వ పథకాలు కట్ చేయడం వంటి సంస్కృతి కూడా మా కూటమి ప్రభుత్వానిది కాదన్నారు.. కూటమి ప్రభుత్వంలో ప్రజలకు స్వాతంత్రం వచ్చేటట్లుగా స్వేచ్ఛగా ప్రభుత్వ పథకాలు పొందుతున్నారని పేర్కొన్నారు.. ప్రజలు ఎవరైనా సమస్యలు పరిష్కరించుకుంటే మమ్మల్ని అక్కడికక్కడే నిలదీస్తే మేం వారిపై ఎటువంటి అధికార జులుం ప్రదర్శించకుండా.. సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడిరచారు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు. మరోవైపు, శ్రీకాకుళం జిల్లాలో ఇండియా టర్న్స్ పింక్ సంస్థ, ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా అ÷రీఖీ ద్వారా మహిళలకు ఉచిత బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు.. ఈ కార్యక్రమం ద్వారా శ్రీకాకుళం జిల్లాలోని 10,000 మంది గ్రావిరీణ మహిళలకు ఉచితంగా బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ సదుపాయం కల్పించబడుతుంది. ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం మహిళలో అవగాహన పెంపొందించి క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించడం, తద్వారా జీవితాలను రక్షించడం అన్నారు.

ఈ కార్యక్రమంలో నాతో పాటు చైర్మన్ విపిన్ కుమార్, ఊఖీ సభ్యులు శ్రీనివాస్, ఇండియా టర్న్స్ పింక్ అధికారులు, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్, ఎమ్మెల్యేలు గొండు శంకర్ ,బగ్గు రమణ మూర్తి పాల్గొన్నారు. గ్రావిరీణ సమాజాలలోని మహిళలకు అవసరమైన ఆరోగ్య సంరక్షణ మరియు ముందస్తు రోగ నిర్ధారణ సేవలను అందించేందుకు మేం కృషి చేస్తున్నామని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు వెల్లడిరచారు.

విజయనగరం ఉగ్రకుట్ర లింకుల కేసు
ఎన్ఐఏకు బదిలీ చేస్తూ ఆదేశాలు

అమరావతి, జూన్28(నినాదం న్యూస్):విజయనగరం ఉగ్రకుట్ర లింకుల కేసు జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ)కు బదిలీ అయింది. సిరాజ్ ఉర్ రెహ్మాన్, సయ్యద్ సమీర్‌ల ఉగ్రకుట్ర కేసును కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు ఏపీ ప్రభుత్వం ఎన్ఐఏకు అప్పగించింది. ఇద్దరు నిందితులు హైదరాబాద్, విజయనగరంతో పాటు దేశంలోని పలు చోట్ల బాంబు పేలుళ్లకు కుట్ర ప్లాన్ చేశారు. సిరాజ్, సమీర్‌లు ప్రస్తుతం విశాఖ సెంట్రల్ జైల్లో ఉన్నారు. త్వరలోనే నిందితులు ఇద్దరినీ ఎన్ఐఏ అదుపులోకి తీసుకోనుంది. ఇద్దరినీ ఎన్ఐఏకు అప్పగించేందుకు విజయనగరం పోలీసులు సన్నాహాలు చేస్తున్నారు. విజయనగరంకు చెందిన సిరాజ్ ఉర్ రెహ్మాన్ హైదరాబాద్‌తో పాటు పలు రాష్ట్రాల్లో ఉగ్రవాద భావజాలం ఉన్న వారితో ఏర్పాటు చేసుకున్న సంబంధాలు, ఇతర కార్యకలాపాలపై ఎన్ఐఏ కొన్ని నెలలుగా కన్నేసి ఉంచింది. సికింద్రాబాద్ బోయగూడకు చెందిన సయ్యద్ సమీర్‌తో కలిసి సిరాజ్ భారీ పేలుళ్ల కుట్రకు పథకం రూపొందించి.. అమలు చేసే దశలో దొరికిపోయాడు. మే 16న సిరాజ్, సమీర్‌లను విజయనగరం టూటౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. కస్టడీకి ఇవ్వాలని కోరుతూ పోలీసులు కోర్టులో పిటిషన్ వేయగా.. అందుకు న్యాయస్థానం అంగీకరించింది. ఎన్ఐఏ, యాంటీ బాంబ్ స్క్వాడ్, మిగిలిన యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ విజయనగరంలో ఇద్దరినీ వారం రోజుల పాటు విచారించారు. గడువు ముగిసిన వెంటనే సిరాజ్, సమీర్‌లను కోర్టులో హాజరుపర్చగా.. మరోసారి రిమాండ్ విధించడంతో విశాఖ సెంట్రల్ జైలుకు తరలించారు. ఈ నేపథ్యంలో వీరిద్దరి నుంచి సేకరించిన ఆధారాలపై ఇంకా లోతైన దర్యాప్తు అవసరమని ఎన్ఐఏ భావించింది. కేసును ఎన్ఐఏకు అప్పజెప్పాలని కేంద్ర హోంమంత్రిత్వ శాఖ తాజాగా ఆదేశాలను జారీ చేసింది. ఈ ఇద్దరు ఇచ్చిన సమాచారంతో హైదరాబాద్, చెన్నై, ముంబై, ఢిల్లీలోని ఎన్ఐఏ అధికారులు 20 మందిని అదుపులోకి తీసుకున్నారు. సౌదీలో ఉన్న ఇమ్రాన్ సహాయంతో పేలుళ్లకు సిరాజ్ ప్లాన్ చేశాడు. ఇమ్రాన్ పంపిన డబ్బులతో సిరాజ్ పేలుడు పదార్థాలను కొనుగోలు చేశాడు.

## పివికి చంద్రబాబు, లోకేశ్ ఘన నివాళి



అమరావతి, జూన్28(నినాదం న్యూస్): మాజీ ప్రధాన మంత్రి పీవీ నరసింహారావు 104వ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ నివాళు లర్పించారు. సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. పీవీని స్మరించుకున్నారు. ఆయన తీసుకొచ్చిన ఆర్థిక సంస్కరణలను దేశ పరిస్థితిని మార్చేశాయని గుర్తు చేసుకున్నారు. బహుముఖ ప్రజ్ఞాశాలి మాజీ ప్రధాని అంటూ కొనియాడారు. 'భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు గారి 104వ జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్నాను. దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉండగా ప్రధాని బాధ్యతలు స్వీకరించి ఆర్థిక సంస్కరణల ద్వారా దేశగతిని మార్చిన పీవీ ఎప్పటికీ స్ఫూర్తిగానే నిలుస్తారు. ఆ మహనీయుడి స్మృతికి మరొక్క మారు నివాళి అర్పిస్తున్నాను' అంటూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు.

## ఫోన్ ట్యాపింగ్ దొంగల్లో భయం మొదలైంది..

- మహా న్యూస్ ఛానల్‌పై దాడిని ఖండించిన షర్మిల



అమరావతి, జూన్28(నినాదం న్యూస్): హైదరాబాద్‌లో మహా న్యూస్ ఛానల్ కార్యాలయంపై జరిగిన దాడిని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రంగా ఖండించారు. మీడియా సంస్థపై భౌతిక దాడులకు పాల్పడటం అత్యంత హేయమైన చర్య అని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ మేరకు ఆమె శనివారం సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. 'తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్‌పై వాస్తవాలను ప్రసారం చేస్తున్న మహా న్యూస్ ప్రధాన కార్యాలయంపై గూండాల దాడిని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది. ఛానల్‌లో పనిచేసే సిబ్బందిపై, ముఖ్యంగా మహిళా జర్నలిస్టుల మీద దాడి హేయమైన చర్య. ఇలాంటి దాడులు మీడియా స్వేచ్ఛకు భంగం కలిగించడంతో పాటు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తాయి. నా ఫోన్ ట్యాప్ చేశారు. ట్యాప్ చేసిన ఆడియోనే వైవీ సుబ్బారెడ్డి నాకు వినిపించారు. ఉన్నమాట అంటే ఉలుకెక్కువ అన్నట్లు.. ఫోన్ ట్యాపింగ్ విషయంలో మీ దొంగ చెవులను పసిగడుతుంటే దాడులకు దిగుతారా? వాస్తవాలు చెప్పే వాళ్లను చంపాలని చూస్తారా? అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఎవరి ఫోన్లనైనా ట్యాప్ చేయవచ్చా? అడిగినోళ్లకు సైతం ట్యాప్ చేసిన కాల్ రికార్డ్స్ పంపవచ్చా? దొంగతనంగా ఫోన్లు ట్యాప్ చేసి నీచానికి ఒడిగడతారా? తీగ లాగుతుంటే డొంక కదులుతుంది అన్నట్లు సిట్ విచారణలో నిజాలన్నీ బయట పడుతుంటే, ట్యాపింగ్ దొంగలకు భయం పట్టుకుంది' అని వైఎస్ షర్మిల తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

## ఓటర్ల జాబితా రూపొందించడంలో సహకరించండి

- అర్హులైన యువ ఓటర్ల నమోదు దిశగా ప్రోత్సహించండి
- డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం



విజయవాడ, జూన్28(నినాదం న్యూస్): దోషరహిత, తప్పులు లేని ఓటర్ల జాబితా రూపొందించడంలో రాజకీయ పక్షాలు అధికారులకు పూర్తి సహకారం అందించాలని అర్హులైన యువ ఓటర్లను నమోదు చేసుకునేలా ప్రోత్సహించాలని డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. కలెక్టరేట్‌లోని ఎవిఎస్ఎన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో శనివారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో డీఆర్‌వో లక్ష్మీనరసింహం సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈసీఐ ఆదేశాల మేరకు ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలకమైన ఎన్నికల వ్యవస్థను బలోపేతం చేసే లక్ష్యంతో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రతినెలా సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాజకీయ పక్షాలు బూత్ లెవెల్ అధికారులతో బూత్ లెవెల్ అసిస్టెంట్లు సమన్వయం చేసుకొని అర్హులైన యువతను ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు సహకరించాల్సిందిగా కోరారు. ప్రస్తుత ఓటర్ల జాబితాలో మరణించినా, శాశ్వతంగా వలస వెళ్లినా వారి పేర్లను బీఎల్‌వోకు తెలియజేయాలన్నారు. ఓటరు జాబితాలో మార్పులు, ఓటరు కార్డులో ఏవైనా తప్పులు ఉంటే వాటికి సంబంధించి ఫారం-8 నమోదు చేసి, సరిచేసేందుకు సహకరించాల్సిందిగా కోరారు. జిల్లాలో ఫారం 6, ఫారం 7, ఫారం 8 అర్జీలకు సంబంధించిన ప్రస్తుత వివరాలను తెలియజేసి సమాచారాన్ని రాజకీయ పక్షాలకు అందించారు. సమావేశంలో రాజకీయ పక్షాల ప్రతినిధుల సందేహాలను డీఆర్‌వో నివృత్తి చేశారు. మరణించిన ఓటర్ల తొలగింపు పై అన్ని స్థాయిలలోను విచారణ చేయాలని, ఒకే కుంటుంబానికి చెందిన ఓటర్లు ఒకే పోలింగ్ బూత్‌లో ఉండేలా, ఒకే డోర్ నెంబర్‌తో నమోదై ఉన్న నగరపాలక సంస్థ పరిధిలో అపార్టమెంట్ విషయంలోను ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని రాజకీయ పక్షాల ప్రతినిధులు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. సమావేశంలో ఎన్నికల సెల్ డిప్యూటీ తహశీల్దార్ ఎఎస్ఆర్ గోపాలరెడ్డి, వై రామయ్య (టిడిపి), తరుణ్ కాకాని (బీజేపీ), బి. పుష్పరాజ్ (బిఎస్‌పి) బొర్రా కిరణ్ (ఐఎన్‌సి), ఎస్. అనిల్‌చంద్ (ఐఎన్‌సి) పాల్గొన్నారు.

## జగన్ రీకాల్ బాబు అంటే ప్రజలు నవ్వుతున్నారు

- ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఎద్దేవా

విశాఖపట్టణం, జూన్28(నినాదం న్యూస్): జగన్ 175 నియోజకవర్గాల ఇంఛార్జ్‌ల సమావేశంలో అన్నీ అవాస్తవాలే అని మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు మండిపడ్డారు. వైసీపీ రీకాల్ బాబు అనే కార్యక్రమా నికి తెరలేపారని.. జగన్ రీకాల్ బాబు అంటే ప్రజలు నవ్వుతున్నా రంటూ ఎద్దేవా చేశారు. క్విట్ పాలిటిక్స్ జగన్... అనే నినాదాన్ని తాము ఇస్తున్నామన్నారు. అన్యాయానికి, అక్రమాలకు బ్రాండ్ అంబాసిడర్ జగన్ అంటూ దుయ్యబట్టారు. జగన్ రాజకీయాలలో ఉండటానికి అనర్హుడన్నారు. సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీలలో 80 శాతం అమలు చేశారని తెలిపారు. జగన్‌కు, వైసీపీ నాయకులకు దమ్ముంటే కూటమి హామీల అమలు , గతంలో వైసీపీ ఇచ్చిన హామీల అమలుపై చర్చకు తాము సిద్ధమని సవాల్ విసిరారు. నాసిరకం మద్యం సరఫరా చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జాబ్ క్యాలెండర్ పేరుతో యువతను మోసం చేశారన్నారని విమర్శించారు. జగన్ ఇచ్చిన ఏ హామీని వంద శాతం అమలు చేయలేదని అన్నారు. ఎన్నికల ముందు కూటమి ఇచ్చిన హామీలను నెరవేర్చుతున్నామని తెలిపారు. జగన్ కళ్ళు లేని వారిలా ఏదో కార్యక్రమాలు చేస్తూనే ఉన్నారంటూ మాజీ మంత్రి గంటా శ్రీనివాస రావు విమర్శలు గుప్పించారు.

## మంత్రాలయంలో మోసాలు..

- శీఘ్ర దర్శనం పేరుతో భక్తులకు వల!



మంత్రాలయం, జూన్28(నినాదం న్యూస్): పవిత్ర తుంగభద్ర నది తీరంలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం. శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనానికి విచ్చేసే భక్తులను టార్గెట్ చేస్తూ ఇటీవల కాలంలో మోసాలు పెరిగిపోయాయి. శీఘ్ర దర్శనం చేయిస్తామంటూ నమ్మబలికి వందల, వేల రూపాయలు దండుకుంటున్న మధ్య దళారీలు ఆగడాలు అధికమయ్యాయని వచ్చిన ఆరోపణలపై శ్రీ మఠం మేనేజర్ ఎస్.కె. శ్రీనివాసరావు స్పందించారు. భక్తుల నమ్మకాన్ని ఆసరాగా చేసుకుని, కొందరు అక్రమార్కులు తాము దేవస్థాన సిబ్బందిగానో, వారికి తెలిసిన వారిగానో చెప్పుకుంటూ ఈ మోసాలకు పాల్పడుతున్నారు. ముఖ్యంగా దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు, దర్శనం త్వరగా పూర్తి చేసుకోవాలనే తపనతో ఈ దళారుల వలలో పడుతున్నారు. శీఘ్ర దర్శనం, ప్రత్యేక పూజలు వంటివి ఏర్పాటు చేస్తామంటూ భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేసి, ఆ తర్వాత మొహం చాటేస్తున్నారని శ్రీనివాసరావు వెల్లడించారు. ఈ మోసాల కారణంగా భక్తులు ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా, పవిత్ర శ్రీ క్షేత్రంలో ఇలాంటి సంఘటన చోటు చేసుకోవడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శ్రీ మఠం నిబంధనల ప్రకారం, శీఘ్ర దర్శనం లేదా ఏదైనా ప్రత్యేక సేవల కోసం నిర్ణీత రుసుము చెల్లించి, అధికారిక కౌంటర్ల ద్వారా మాత్రమే టికెట్లు పొందాలి. మధ్యవర్తులను ఆశ్రయించడం ద్వారా మోసపోవడం ఖాయమని ఆలయ అధికారులు ఇప్పటికే పలుమార్లు హెచ్చరించారు. ఈ తరహా మోసాలను అరికట్టేందుకు శ్రీ మఠం అధికారులు, పోలీసులు పటిష్ట చర్యలు తీసుకోవాలని భక్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. అలాగే, భక్తులు కూడా అప్రమత్తంగా ఉండి, ఇలాంటి మోసాలకు బలవ్వకుండా చూసుకోవాలని మేనేజర్ శ్రీనివాసరావు సూచించారు.

## ఆ చిన్నారుల పరిస్థితి చూసి చలించిన మంత్రి లోకేష్..



అమరావతి, జూన్28(నినాదం న్యూస్): రాష్ట్రంలోని ఆ గ్రామంలో చిన్నారులు పాఠశాలకి వెళ్లాలంటే పెద్ద సాహసమే చేయాలి. ఏపీలోని సొలబంగి గ్రామంలోని చిన్నారులు బడికి వెళ్లాలంటే మూడు కిలోమీటర్లు నడక సాగించాలి. ఈ క్రమంలో పిల్లల భవిష్యత్తు కోసం పెద్దలు, చదువు మీద ఇష్టంతో చిన్నారులు, ప్రాణాలకు తెగించి రోజూ రాకపోకలు సాగిస్తున్నారు. చదువుకోవడానికి స్కూల్, పక్క ఊరికి వెళ్లడానికి రోడ్డు లేని కారణంగా ఆ గ్రామంలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ తరుణంలో సొలబంగి గ్రామస్థులు సమస్యల పై ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్పందించారు. స్కూల్ కోసం మూడు కిలోమీటర్ల పడవ ప్రయాణం, 2 కి.మీ పొలం గట్లపై నిండా పదేళ్లు కూడా లేని చిన్నారులు నడిచి వెళ్తున్నారన్న కథనాలు చూసి మంత్రి లోకేష్ చలించారు. ఆ చిన్నారుల పరిస్థితి పై మంత్రి లోకేష్ స్పందిస్తూ.. వెంటనే గ్రామంలో పర్యటించాలని అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలో రంగంలోకి దిగిన అధికారులు పలువురు హాస్టల్‌లో ఉండి చదువుకునేలా, మిగతా విద్యార్థులు గ్రామంలోనే చదువుకునేలా ఏర్పాట్లు చేశారు.

## తాడిపత్రిలో ఉద్రిక్తత..

- మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి ఇంటి వద్ద భారీగా పోలీసుల మోహరింపు



అనంతపురం, జూన్28(నినాదం న్యూస్): అనంతపురం జిల్లా తాడిపత్రిలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. మున్సిపల్ స్థలాన్ని ఆక్రమించారంటూ పెద్దారెడ్డి ఇంటికి మున్సిపల్ అధికారులు నోటీసులు అంటించారు. అంతేకాదు ఇంటి స్థలాన్ని కొలతలు వేసేందుకు ప్రయత్నం చేశారు. ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఇంటి వద్ద పోలీసులు భారీగా మోహరించారు. కాగా తాడిపత్రిలో మున్సిపల్ అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. గత ప్రభుత్వంలో ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి పెద్ద పెద్ద భవంతులు నిర్మించారని ఆరోపణలు ఉన్నాయి. మాజీ మంత్రి కేతిరెడ్డి పెద్దారెడ్డి సైతం మున్సిపల్ స్థలాన్ని ఆక్రమించారని అధికారులు గుర్తించారు. భగత్ సింగ్ నగర్‌లో 10 సెంట్ల స్థలంలో పెద్ద భవంతిని పెద్దారెడ్డి నిర్మాణం చేశారు. అయితే ఇందులో 2 సెంట్లు ఆక్రమించారని మున్సిపల్ అధికారులు ఇప్పటికే ఆయనకు నోటీసులు ఇచ్చారు. అయితే ఈ నోటీసులపై పెద్దారెడ్డి స్పందించలేదు. దీంతో మున్సిపల్ అధికారులు శనివారం ఉదయం పెద్దారెడ్డి ఇంటికి వెళ్లారు. ఇంటి స్థలాన్ని కొలతలు వేశారు. ఈ మేరకు రిపోర్టును మున్సిపల్ కమిషనర్‌కు అందజేయనున్నారు.

## కాంగ్రెస్ పాలనతోనే దేశం సుభిక్షం




- బిజెపికి తొత్తులుగా కూటమి పార్టీలు
- తోడైన వైకాపా : వైఎస్ షర్మిల విమర్శలు

కాకినాడ, జూన్28(నినాదం న్యూస్): దేశంలో ప్రజలు సుభిక్షంగా, సంతోషాలతో ఉండాలంటే కాంగ్రెస్ పార్టీ పాలన చాలా అవసరమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పేర్కొన్నారు. రాష్ట్రంలో అధికార కూటమిలోని పార్టీలైన టీడీపీ, జనసేనతో పాటు ప్రతిపక్ష వైసీపీ కూడా రాష్ట్రానికి విభజన హామీలను అమలు చేయకుండా అన్యాయం చేసిన బీజేపీకి తొత్తులుగానే వ్యవహరిస్తున్నాయని షర్మిల పేర్కొన్నారు. శనివారం కాకినాడలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు, నాయకులతో పార్టీ బలోపేతంపై సమావేశాన్ని నిర్వహించారు. మాజీ ప్రధాని దివంగత పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలను వేసి నివాళు లర్పించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం నిమిత్తం తాను రాష్ట్రవ్యాప్త పర్యటనలు చేస్తున్నానని అందులో భాగంగా కాకినాడకు వచ్చానన్నారు. నాడు చంద్రబాబు, నేడు కూటమి ద్వారా బీజేపీకి పూర్తి మద్దతు ఇచ్చి రాష్ట్రానికి రావాల్సిన అన్ని హామీలను గాలికి వదిలేసారన్నారు. అలాగే అంతకుముందు జగన్ మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తానని చెప్పి స్వార్థం కోసం బీజేపీకి తొత్తుగా వ్యవహరించి రాష్ట్రానికి అన్యాయం చేశారన్నారు. దివంగత సీఎం వైఎస్ ఏనాడు బీజేపీకి అనువుగా వ్యవహరించలేదని జగన్ అలా వ్యవహరించి వైయస్ పరువు తీసారన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 11 ఏళ్లుగా హోదా ఇచ్చినట్టుగా, హామీలు అమలు చేసిననట్లుగా, పోలవరం ప్రాజెక్టు నిర్మించినట్లుగా, అమరావతి పూర్తి చేసినట్లుగా బాబు, పవన్ ఊహించుకుంటున్నారేమోనని ఎద్దేవా అన్నారు. రాజధానికి నిధులు ఇవ్వకుండా అప్పులు ఇస్తున్నారని, విశాఖ స్టీల్ ఎ÷-లాంట్ ప్రైవేట్ పరం చేయనని ఇంతవరకు ప్రధాని మోడీ చెప్పలేదన్నారు. సూపర్ సిక్స్ పథకాలు పూర్తిగా అమలు చేయలేకపోతున్నారని రాష్ట్రంలో తల్లికి వందనం సంబంధించి 87 లక్షల మంది అర్హులు ఉంటే 60 లక్షల మందికి మాత్రమే ఇచ్చారన్నారు. నిరుద్యోగ భృతి ఇవ్వలేదని, మహిళా శక్తి పేరుతో 18వేలు ఇచ్చే పథకం కూడా ఇంకా ప్రారంభించలేదన్నారు. ఉచిత బస్సు హామీకి తక్కువ బ్జడెట్ అవుతుందని అయినా దాన్ని అమలు చేయలేదని ఈ పథకం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో చాలా బాగా అమలవుతుందని షర్మిల చెప్పారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తు 45 మీటర్లు కడితేనే అది పూర్తి స్థాయిలో వినియోగంలోకి వస్తుందని నిపుణులు చెబుతున్నా కేంద్ర మాత్రం 41 మీటర్లు కడితేనే నిధులు ఇస్తామని చెప్పిన అంశాన్ని ఆమె గుర్తు చేశారు. ఈ విషయంపై పార్లమెంటులో ఏ ఒక్క ఎంపీ కూడా మాట్లాడకపోవడం గమనార్హమన్నారు. గడిచిన ఐదేళ్లలో జగన్ విద్యుత్ చార్జీల భారం ప్రజలపై 32 వేల కోట్లు వేస్తే గడిచిన ఒక ఏడాదిలో కూటమి ప్రభుత్వం 17వేల కోట్ల రూపాయల భారాలను మోపిందన్నారు.

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రాష్ట్రానికి ఇంతటి అన్యాయం చేస్తున్న పాలక కూటమి పార్టీలు, ప్రతిపక్ష వైసీపీ ఇంకా వారికి విధానాలకు మద్దతిచ్చి తొత్తులుగా వ్యవహరించడం తగదని షర్మిల ధ్వజమెత్తారు. అనంతరం కార్యక్రమంలో కార్యకర్తల సమస్యలు వినతిపత్రాలను స్వీకరించారు. ఈ సమావేశంలో కేంద్ర మాజీ మంత్రి ఎంఎం పల్లంరాజు, జిల్లా అధ్యక్షుడు మాదేపల్లి సత్యానందం, నాయకులు కామన ప్రభాకర్ రావు, చెక్క నూకరాజు, నీరుకొండ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆ అర్హత జగన్‌కు లేదు..

- మంత్రి నిమ్మల షాకింగ్ కామెంట్స్



పాలకొల్లు, జూన్28(నినాదం న్యూస్): పాలకొల్లు నియోజకవర్గంలో శనివారం జల జీవన్ మిషన్ పథకం పనులకు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మాజీ సీఎం జగన్‌కు ప్రజాస్వామ్యం గురించి, పరిరక్షణ గురించి మాట్లాడే అర్హత లేదని పేర్కొన్నారు. వైఎస్ జగన్ ఐదేళ్ల పాలనలో అరాచకం ఎలా ఉంటుందో ప్రజలు ప్రత్యక్షంగా చూశారని మంత్రి తెలిపారు. ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టి, నిధులను పక్కదోవ మళ్ళించి ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేశారంటూ మంత్రి నిమ్మల ఆరోపించారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో అందినకాడికి అన్నిచోట్ల దోచేసి, రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిన చరిత్ర జగన్‌ది అని దుయ్యబట్టారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించండి అంటూ వైసీపీ నేతల బృందం గవర్నర్‌కి ఇచ్చిన ఫిర్యాదు పత్రం ఈ శతాబ్దపు విడ్డూరం అంటూ మంత్రి ఎద్దేవా చేశారు. పాఠశాలలు తెరిచిన మొదటి రోజునే కుటుంబంలో ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం అమలు చేశామని తెలిపారు. నాడు వైసీపీ ప్రభుత్వం లో 90 శాతం హామీలు నెరవేర్చలేని జగన్, ఆ పార్టీ నాయకులకు తల్లికి వందనం గురించి మాట్లాడే అర్హత లేదని మంత్రి నిమ్మల తేల్చి చెప్పారు. అన్నదాత సుఖీభవ కింద రైతులకు రూ.20 వేల రూపాయలను కూటమి ప్రభుత్వం అందజేయనుందని మంత్రి పేర్కొన్నారు.

## గ్రేటర్ విశాఖ ప్రజలకు తాత్కాలిక ఊరట

- కాంట్రాక్ట్ వాటర్‌వర్కర్స్ సమ్మె విరమణ

విశాఖపట్టణం, జూన్28(నినాదం న్యూస్): గ్రేటర్ విశాఖ ప్రజలకు తాత్కాలిక ఊరట లభించింది. గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) కాంట్రాక్ట్ వాటర్ వర్కర్స్ సమ్మెను తాత్కాలికంగా విరమించారు. మేయర్ పీలా శ్రీనివాసరావు సమక్షంలో జరిగిన చర్చలలో జీవీఎంసీ గడువు కావాలని కోరింది. వర్కర్స్ డిమాండ్లను బుధవారం లోపు నెరవేరుస్తామని హామీ ఇచ్చింది. జీవీఎంసీ మాట తప్పితే.. శుక్రవారం నుంచి తిరిగి నిరవధిక సమ్మెకు వెళతాం అని యూనియన్లు హెచ్చరించాయి. తాత్కాలిక సమ్మె విరమణతో కాంట్రాక్ట్ ఉద్యోగులు తిరిగి విధులకు హాజరుకానున్నారు. సిబ్బంది మొత్తం తమ తమ డ్యూటీలలో చేరేందుకు సిద్ధమయ్యారు. పంపింగ్, డిస్ట్రిబ్యూషన్‌కు సమయం పట్టే అవకాశం ఉంది. మంచినీటి సరఫరా పునరుద్ధరణకు నాలుగు నుంచి ఆరు గంటల సమయం పట్టనుంది. మేయర్ పీలా శ్రీనివాసరావు సమక్షంలో శుక్రవారం జరిగిన చర్చలు విఫలం అయ్యాయి. రెండోరోజు చర్చలు సఫలం అయ్యాయి.

విషయం తెలిసిన విశాఖ ప్రజలు ఆనందపడిపోతున్నారు. ఈరోజు సాయంత్రానికి నీరు అందనుంది. పంపింగ్ నుంచి డిస్ట్రిబ్యూషన్ వరకు కార్మికులు విధులు బహిష్కరించి.. తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మికుల నిరవధిక సమ్మె కారణంగా విశాఖలోని మూడు లక్షల ఇంటి కులాయిలు సహా పలు కీలక పరిశ్రమలకు మంచినీటి సరఫరా నిలిచిపోయింది. దాదాపు 30 గంటలుగా పంపింగ్ ప్రక్రియ స్థంభించిపోవడంతో పలు కాలనీల ప్రజలు మంచినీటి కోసం తీవ్ర అవస్థలు పడ్డారు. ప్రజల అవస్థలను దృష్టిలో పెట్టుకున్న జీవీఎంసీ.. కార్మికుల డిమాండ్లకు ఒప్పుకుంది. త్వరలోనే డిమాండ్లు నెరవేరుస్తామని హామీ ఇచ్చింది.

## అల్లూరి విజ్ఞాన కేంద్రంలో కమ్యూనిటీ కిచెన్

విశాఖపట్టణం, జూన్28(నినాదం న్యూస్): అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ కిచెన్ ను విజ్ఞాన కేంద్రం చైర్మన్ సిహెచ్.నరసింగరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కమ్యూనిటీ కిచెన్ అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో జరిగే విద్యా, వైజ్ఞానిక, సామాజిక, సాంస్కృతిక, మేధో, పరిశోధనా కార్యక్రమాలకు ఎంతో తోడ్పాటు నిస్తుందని అన్నారు. అలాగే ఈ కేంద్రం నిరంతరం బాలోత్సవాలు, బాలల్లో శాస్త్రీయ దృక్పథం కలిగించే అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని తెలిపారు. కంప్యూటర్ స్కిల్ డెవలప్మెంట్, టైలరింగ్ , ట్యూషన్ సెంటర్లు, పోటీ పరీక్షలకు శిక్షణ, మెడికల్ క్యాంపులు వంటి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నది. అనతి కాలంలోనే విశాఖ నగరంలో ఎంతో పేరు గడించిందని కొనియాడారు. తాజాగా విజ్ఞాన కేంద్రంలో కమ్యూనిటీ కిచెన్ ఏర్పాటు చేయడం ఎంతో మందికి ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ కిచెన్ కి కుక్కర్లు, వంట స్టవ్వులు, పాత్రలు ఇచ్చిన రామారావుని అభినందించారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన కేంద్రం సెక్రటరీ డా, బి గంగారావు, ట్రస్టీ ఎం జగ్గునాయుడు, ట్రస్ట్ నిర్వాకులు ఎం ఆర్ డి రాజు, విజ్ఞాన కేంద్రం కార్యక్రమాల నిర్వాహకులు జివిస్ రాజేశ్వరరావు, దండు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## చంద్రబాబు రీకాల్ కార్యక్రమం హాస్యాస్పదం

- జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి వాసంశెట్టి సుభాష్



కోనసీమ, జూన్28(నినాదం న్యూస్): రీకాలింగ్ చంద్రబాబు నాయుడు మేనిఫెస్టో పేరిట వైసీపీ కార్యక్రమం నిర్వహించడం అత్యంత హాస్యాస్పదమని మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. గత ఐదేళ్ల పాలనలో వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నో హామీలు అమలు చేయలేదని విమర్శించారు. సీపీఎస్ రద్దు, మద్యపాన నిషేధం, వికలాంగుల పింఛన్ల పెంపు, ప్రత్యేక హోదా, 30 లక్షల ఇళ్ళ నిర్మాణం వంటి హామీలు అమలు చేయలేదన్నారు. జగన్ (ఈనీసప।స అఓ జా ఏజీణజీని) ఐదేళ్లలో రాష్ట్ర ఆర్ధిక పరిస్థితిని సర్వ నాశనం చేశారని మండిపడ్డారు. కమిషన్‌ల కోసం అమర్‌రాజా, కియా వంటి కంపెనీలను రాష్ట్రం నుంచి వెళ్లగొట్టారు జగన్ అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజధాని లేని రాష్ట్రం చేశారన్నారు. నా ఎస్సీ, నా బీసీ, నా ఎస్టీలు అంటూ వారికి ఒక రుణం కూడా మంజూరు చేయలేదని విమర్శలు గుప్పించారు. ఎస్సీలకు సంబంధించి 26 పథకాలను రద్దు చేసింది జగన్ ప్రభుత్వం అంటూ విరుచుకుపడ్డారు. అనేక కార్పొరేషన్‌లు ఏర్పాటు చేసి రాజకీయ నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చారు గానీ ఒక్క పైసా కూడా కార్పొరేషన్‌లకు వేయలేదన్నారు. ప్రజలు జగన్‌ను విశ్వసించలేదని.. అందుకే 11 సీట్లకు పరిమితం చేశారని తెలిపారు. రాష్ట్ర ప్రజలు జగన్‌ను అంత దారుణంగా చీదరించుకున్నా బుద్ధిలేకుండా రీకాలింగ్ చంద్రబాబు నాయుడు మేనిఫెస్టో పేరిట వైసీపీ కార్యక్రమం చేపట్టడం దారుణమంటూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వైసీపీ వాళ్ళ పరిస్థితి నూతిలో కప్పల మాదిరిగా ఉందని మంత్రి వాసంశెట్టి సుభాష్ వ్యాఖ్యలు చేశారు.

## ఘనంగా మాజీ ప్రధాని పీవీ జయంతి వేడుకలు



**ఖమ్మం,జూన్ 28(నినాదం):** మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 104 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డిభవన్ లో ముందుగా మాజీ ప్రధాని, భారత రత్న బహు భాషాకోవిదుడు,భారతదేశ సంస్కరణల పితామహుడు స్వర్గీయ పివి 104వ జయంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ పివి నరసింహారావు ఒక న్యాయవాది,1957లో శాసన సభ్యుడిగా రాజకీయ జీవితం ఆరంభించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా, ముఖ్యమంత్రిగా, దేశానికి 9వ ప్రధాన మంత్రిగా 1991 నుండి 1996 వరకు పనిచేసినారని, వారు బహుభాషావేత్త అని, ప్రధాని పదవిని అధిష్టించిన మొదటి దక్షిణాధ్యుడని అంతేగాక మన తెలంగాణ కు చెందిన తెలుగు వారిగా ఖ్యాతి గడించారన్నారు. కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, సయ్యద్ గౌస్, ముక్కా శేఖర్ గౌడ్, జిల్లా ఆర్టిఐ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, రాష్ట్ర యువజన కార్యదర్శి జెర్రిపోతుల అంజని కుమార్,నగర ఓబీసీ సెల్ అధ్యక్షులు బాజాల లక్ష్మణ్,కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వరరావు,దుద్దుకూరి వెంకటేశ్వరరావు,లకావత్ సైదులు నాయక్, రాపర్తి శరత్,జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్, మాడుముంతల గంగరాజు యాదవ్, మాజీ కౌన్సిలర్ నూకారపు వెంకటేశ్వరరావు, యూసఫ్, జాకీర్ హుస్సేన్, కటకం రామకృష్ణ, బండి నాగేశ్వరరావు, లింగాల రవికుమార్, బోడా శ్రావణ్, బీరెడ్డి రమేష్, భూక్యా సురేష్ నాయక్, కె నారాయణ, దొడ్డ ప్రవీణ్, ఫరీద్ ఖాద్రీ తదితరులు పాల్గొన్నారు.

# మా గోడు పట్టించుకునేది ఎవరు!





**మహాదేవపూర్ జూన్ 28, ( నినాదం న్యూస్):** మా గోడు ఎవరికి చెప్పుకోవాలి... ఎవరికి చెప్పుకున్నా పట్టించుకో వడం లేదంటూ శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని బెగులూరు ఇసుక క్వారీ వద్ద లారీ డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేశారు. వర్షం బూచితో గత రెండు రోజులుగా లోడింగ్ చేయకుండా తమను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, వారం రోజులుగా లోడింగ్ కోసం వేచి చూస్తూ తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని కనీసం మా డీడీలను ఇతర క్వారీలకు ట్రాన్స్ఫర్ చేయమన్న టీజీఎండిసి సిబ్బంది పట్టించుకున్న పాపాన పోవడం లేదని తమ ఆవేదనను వెలగక్కారు.

ఎవరికి ఫోన్ చేసినా మాకు తెలియదు అనే సమాచారం తప్ప సరైన సమాధానం ఇచ్చే నాధుడే కరువయ్యాడని టీజీఎండిసి సిబ్బందిని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమను వేరే ఇసుక క్వారీలకు పంపించాలని వేడుకుంటున్నారు.

### క్వాంటిటీ పెట్టడం ఎందుకు?

వర్షాకాలం ఇసుక క్వారీలో ఇబ్బందులు ఎదురవుతాయని తెలిసి కూడా టీజీఎండిసి అధికారులు క్వాంటిటీ పెడుతూ డీడీలు బుక్ చేసుకొని వచ్చిన తర్వాత క్వారీలను

## వారం రోజులుగా ఇసుక క్వారీల వద్ద పడిగాపు

## వర్షం బూచితో లోడింగ్ బంద్..

### పట్టించుకోని టీజీఎండిసి

నడపకుండా తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆన్లైన్లో క్వాంటిటీ పెట్టకుండా నడిచే ఇసుక క్వారీల క్వాంటిటీ నే పెడితే బాగుండేదని టి జి ఎం డి సి అధికారుల నిర్లక్ష్యం వల్ల తాము డిడిలు బుక్ చేసుకుని వస్తే తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని తీరా ఇక్కడికి వచ్చిన తర్వాత పట్టించుకునే నాధుడే కరవయ్యాడని ఆరోపించారు.

### వర్షం బూచితో లోడింగ్ బంద్

చిన్న చినుకు పడితే చాలు రోడ్లన్నీ బురద మయమవుతున్నాయని వెంటనే లోడింగ్ బంద్ చేసి రోజుల తరబడి తమను రోడ్లపై ఉండేలా చేస్తున్నారని తమ బ్రతుకులకు తినడానికి తిండి తాగడానికి నీరు లేకుండా చేయటమేంటని టీజీఎండిసి అధికారులు ప్రవర్తిస్తున్న తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు.

### బారులు తీరిన లారీలు

గత రెండు మూడు రోజులుగా లోడింగ్ బంద్ కావడంతో మండలంలోని ఎల్ అండ్ టి రోడ్డుపై వందలాది లారీలు బారులు తీరాయి.

## మంత్రి వివేక్‌పై ఆరోపణలను

## ఖండించిన కాంగ్రెస్ నాయకులు



**చెన్నూరు జూన్ 28 (నినాదం న్యూస్):** చెన్నూర్ ఎమ్మెల్యే మంత్రి వివేక్ వెంకటస్వామి పై బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి రాజా రమేష్ ఆరోపణలను తీవ్రంగా ఖండించిన కాంగ్రెస్ శ్రేణులు గనులు, కార్మిక శాఖ మంత్రి వివేక్ గురించి బిఆర్ఎస్ నేతలు అనుచిత వ్యాఖ్యలు చేయడం, సరికాదని అవగాహన లేకుండా మాట్లాడడం మానుకోవాలని బిఆర్ఎస్ నేతలు ఆలోచించి మాట్లాడాలని లేదంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించిన చెన్నూర్ కాంగ్రెస్ నాయకులు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జూన్ 28(నినాదం న్యూస్) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్ పేట్ మండలంలోని అగర్ గూడ గ్రామానికి చెందిన తుమ్మిడ రాజశేఖర్ ఇటీవల ఆత్మహత్యకు పాల్పడ్డారు. శనివారం సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు మృతుని తల్లి తుమ్మిడ లక్ష్మీ కి పరామర్శించి లక్ష రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఆత్మహత్యలకు పాల్పడవద్దని, బంగారు భవిష్యత్తును నాశనం చేసుకొని తల్లిదండ్రులకు గర్భశోకాన్ని మిగల్చడం సరికాదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో భాజపా మండల అధ్యక్షులు కుకిడే రాజేశ్వర్ , ఘనపురం నగేష్, బోయిరే నాన్నయ్య, పల్లెం పురుషోత్తం, కుకిడే వెంకన్న, పాలె సంతోష్, పాగిడి అనంత రావు, కాంతా రావు, సిరిపురం భీమయ్య వగాడి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపీలు పరిమితికి మించి

# వైద్యం చేయరాదు

### ప్రభుత్వ వైద్యురాలు సంఘమిత్ర

**ఆళ్లపల్లి జూన్ 28 నినాదం న్యూస్**



గ్రామీణ వైద్యులు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని పరిమితికి మించి వైద్యం చేయరాదని స్థానిక వైద్యశాల డీడీఓ, వైద్యాధికారి సంఘమిత్ర హెచ్చరించారు. శనివారం మండల కేంద్రంలోని ఆళ్లపల్లి పీహెచ్సీలో వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రభలవుతున్నందున జిల్లా డీఎంహెచ్ఓ అధికారి భాస్కర్ నాయక్ ఆర్ఎంపీలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఆర్ఎంపీలు రోగస్తుల వివరాలు రిజిస్టర్ మెయింటెన్ చేయాలని గ్రామీణ వైద్యుల దగ్గరికి వచ్చిన వ్యాధిగ్రస్తులకు బీపీ మ్యానువల్‌తో చూడాలని డిజిటల్ పరికరాలు వాడకూడదని హెచ్చరించారు. క్లినిక్ వద్దకు వచ్చిన జ్వరాల రిపోర్టులు ఎప్పటికప్పుడు ఇవ్వాలన్నారు. రోగుల ఆరోగ్యం విషమించే వరకు వైద్యం చేయరాదన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ రమాదేవి, ఆర్ఎంపీలు తదితరులు పాల్గొన్నారు.

## దేశ ఆర్థిక సంస్కరణల

## రూపశిల్పి మాజీ ప్రధాని పివి



**ఖమ్మం,జూన్ 28(నినాదం):** భారతదేశ ఆర్థిక సంస్కరణల రూప శిల్పి మాజీ ప్రధాని పీవీ నరసింహారావు అని జిల్లా కాంగ్రెస్ నాయకుడు తుమ్మల యుగంధర్ అన్నారు. భారత రత్న పీవీ నరసింహారావు 104 జయంతి వేడుకలను ఆర్ అండ్‌బీ అతిథి గృహంపివి మార్గ్ (మామిళ్ళగుడెం)లో నిర్వహించారు. కార్యక్రమానికి తుమ్మల యుగంధర్ కాంగ్రెస్ పార్టీరాష్ట్ర నాయకులు ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు. వారు నడయాడిన నేల మీద మనం పుట్టటం మన అదృష్టం అని చెబుతూ వారు దేశాన్ని అన్నిరంగాల్లో పురోగమించటానికి కృషి చేసి మన తెలుగు జాతి గౌరవాన్ని నిలబెట్టారని కొని యాడారు. ఈ కార్యక్రమాన్ని 45వ డివిజన్ మాజీ కార్పొరేటర్ , ఖమ్మం సిటీ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి నిర్వహించారు.కోసూరు ప్రసాదు ఖమ్మం జిల్లా నాయకులతోపాటు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, పూనుకొళ్ళు నీరజ, మేయర్ హనుమంత రావు, మార్కెట్ కమిటీ ఛైర్మెన్. గౌరవ కార్పొరేటర్లు, వనం కృష్ణవేణి 45వ డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్ పరివి,, అనంత లక్ష్మి కాంగ్రెస్ పివి అభిమానులు జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనుబంధ సంఘాల నాయకులూ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కేంద్ర హెూంమంత్రి అమిత్‌షా రాక

### సందర్భంగా భారీ బందోబస్తు

### నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య



**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 28 (నినాదం న్యూస్):** కేంద్ర హెూంమంత్రి అమిత్ షా రాక సందర్భంగా భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తెలిపారు. కేంద్ర బలగాల సమన్వయంతో ఆక్టోపస్, గ్రేహౌండ్స్, స్నైపర్ టీమ్స్,లతో భారీ బందోబస్తు ఏర్పాటు పటిష్టమైన నిఘా వ్యవస్థ, బైనాక్యులర్‌తో అణుక్షణం పర్యవేక్షణ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర బలగాలతో సమన్వయం చేసుకుంటు రాష్ట్రంలోని ప్రత్యేక బలగాలయిన 2 ఆక్టోపస్ టీమ్‌లు, గ్రేహౌండ్స్ టీమ్లు, స్నైపర్ టీమ్స్‌లతో పాటు, నిజామాబాద్ జిల్లాలోని స్పెషల్ పార్టీలు టీమ్స్, బి.డి టీమ్స్, డాగ్ స్క్వాడ్స్ లతో బస్టాండ్స్, రైల్వే స్టేషన్స్ కల్వర్టులు రోడ్లు మొదలగు ప్రదేశాలలో చెక్ చేసి ఏరియా డామినేషన్ చేసినట్లు పేర్కొన్నారు.గతవారం రోజుల నుండి అన్ని హెూటల్స్, రెస్టారెంటులు, రిసార్ట్లను తనిఖీలు నిర్వహించి, ముఖ్యఅతిది పర్యటించే ప్రాంతంలోని అన్ని చోట్ల ఇండ్లను తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. అన్ని శాఖలతో సమన్వయం చేస్తు, 10 కి.మీ వరకు పూర్తిగా పోలీసులు తమ ఆధీనంలోనికి తీసుకున్నామని తెలిపారు. అన్నిరకాల వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. చుట్టు ప్రక్కల ప్రతీ ఇంట్లో ఎవ్వరిని కొత్తవారిని రానివ్వవద్దని సూచించినట్లు పేర్కొన్నారు. అనుమానస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనపడితే వెంటనే డయల్ 100 లేదా మీ స్ధానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈనేపధ్యంలో అదిలాబాద్, జగిత్యాల, సిరిసిల్ల, నిర్మల్, మెదక్ ,సిద్దిపేట్, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల నుండి పోలీస్ సిబ్బంది, టి.ఎస్.ఎస్.పి బెటాలియన్ పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహణ కోసం దాదాపు 1300 మందితో ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

## బాలికల జూనియర్ కళాశాల

## విద్యార్థులకు హాస్టల్ వసతి

**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 28 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో విద్యాభ్యాసం చేస్తున్న బాలికలు దూర ప్రాంతాల నుంచి వచ్చే వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్న దృష్ట్యా జిల్లా కలెక్టర్ కు పలుమార్లు కళాశాల ప్రిన్సిపల్ బుద్ధిరాజ్ విజ్ఞప్తి చేసిన మేరకు కళాశాల ఎస్సీ విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పిస్తున్నట్లు కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ బుద్ధిరాజ్ కలెక్టర్ కు, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కాగా నిజామాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో చేరగోరు ఎస్సీ బాలికలకు నిజామాబాద్ పట్టణంలోనీ నామ్ దేవ్ వాడ ప్రాంతంలో ఎస్సీ వసతి గృహంలో వసతి కల్పించినట్లు తెలియజేశారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మొదటి సంవత్సరం విద్యార్థులు కళాశాలలో హాస్టల్ వసతితో పాటు అడ్మిషన్ పొందవచ్చని, అడ్మిషన్ పొందగోరు విద్యార్థినులు కళాశాలలో సంప్రదించాలని ప్రిన్సిపల్ తెలియజేశారు.

# ప్రజాబలంతో జడ్పిటిసి బరిలో గురజాల గోపి ఎన్నికల్లో పోటీ



**మణుగూరు జూన్ 28 (నినాదం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో రాబోయే ఎన్నికల్లో జడ్పిటిసి అభ్యర్థిగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుంజాల గోపి పోటీ చేయనున్నట్లు తెలిపారు. శనివారం రేణుక చౌదరి కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంవర్గాలు వెల్లడించాయి. సేవే ఆయుధంగా ప్రజల ఆశీస్సులతో బరిలోకి దిగుతున్నట్లు తెలుస్తోంది. మణుగూరు మండలంలో రాజకీయాల్లో సరికొత్త మార్పు చోటు చేసుకోబోతుంది. పేదలు బడుగు బలహీన వర్గాలకు చెందిన నమ్మకాన్ని గురిజాల గోపి పునాదిగా చేసుకుని ఎన్నికల్లో బరిలో దిగుతున్నట్లు తెలుస్తుంది. ఆయన 30 సంవత్సరాల కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ సుదీర్ఘ అనుభవంతో ఉన్న ఇప్పటివరకు ఎటువంటి పదవిని ఆశించలేదు. ఇప్పుడు ఆయన పాల్గొన్న సేవా కార్యక్రమాల్లో నిరుపేదలే ముందుకు వచ్చి పోటీలో నిలబడమని ఒత్తిడి సైతంతో ఆయన పోటీకి సుము ఖంగా ఉన్నట్లు తెలుస్తుంది. గుంజాల గోపి పదవులు పై ఇప్పటి వరకు వ్యామోహం లేని వ్యక్తి ఎవ రంటే ఈనే అని చెప్పడం తప్పదు. ఆయన రాజకీయాల కంటే ఎక్కువగా బడుగు బలహీన వర్గాలు నిరుపేదలు సేవ చేసేందుకు సుముఖంగా ఉంటారని తెలుస్తుంది. ఇప్పటివరకు అనేక గ్రామాల్లో ఆయన గుడులు గోపురాలు నిర్మించి భక్తుల ఆధ్యాత్మిక విశ్వాసానికి అజయ్ గౌరవం ఇచ్చినవాడు. పేదలకు ఆర్థిక సహాయం చేసి ప్రతి విషయంలో నేనున్నానంటూ పెద్ద మనసుతో విశాల హృదయంతో ఆదరించేవాడు. ఎన్నో నిరుపేదల కుటుంబాలకు ఆర్థిక సాయం చేసి వాళ్ళ కుటుంబాల్లో చిరునవ్వుని చిందించిన వ్యక్తి గురజాల గోపి. అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు శస్త్రచికిత్సలు చేయించిన దాఖలాలు ఉన్నాయి. ఎవరికి ఆపద వచ్చి ఆయన ఇంటి తలు పులు తట్టిన ఏ సమస్య ఉన్నా అతని దగ్గరికి వెళ్ళినా నేనున్నా నంటూ అక్కున చేర్చుకుని ఆ సమస్యను ఆ రోజే పరిష్కరిస్తాడు. బాధితుల కళ్లనీళ్లు తుడిచే ప్రతి క్షణం అతని కొక విజయ దుంది బి బాహుబలిడుగా నిలిచిపోయాడు. ఇటీవల మండలంలో కొందరు ఇష్టాను సారంగా గురిజాల గోపిపై తప్పుడు కథనాలు రాస్తూ ఆయన ప్రతిష్టను దెబ్బతీయాలని కుట్ర జరుగుతుంది. దీని వెనకాల అసలు నిజం ఒకటే ఉంది.గోపి బీసీ వర్గానికి చెందిన ఓ నాయకుడు ప్రజల మద్దతుతో ఎదుగుతుండ డాన్ని కొన్ని వర్గాలు జీర్ణించుకోలేక అనేక తప్పుడు ఆరోపణలు తప్పుడు కథ నాలు సృష్టిస్తున్నారు. ఈకుట్రాలన్నీ గోపికి అడ్డుగోడలే గాని ఆయ న నిరోధించే శక్తి కుట్రధారకు లేదనిస్పష్టమైన భావనప్రజల్లో వెలు వరిస్తుంది. ఆయన ప్రజా సేవలో నిమగ్నమై ఉన్నాడే తప్ప అసత్య ఆరోపణలకు భయపడే వ్యక్తి కాదని యావత్ ప్రజానీకానికి తెలుసు. ఆయనకు కేంద్రం మాజీ మంత్రి మద్దతు ఆ మంత్రి అండదండలు పుష్కలంగా ఆయనకు ఉన్నాయి. ఇది రాజకీయ బలం కాదు ఇది కేవలం నిజమైన సేవకు ఇచ్చిన గౌరవం అవుతుంది. ప్రజా అభిమానాన్ని నమ్ముకుని ఎన్నికల బరిలో దిగుతున్నాడు.

## జర్నలిస్టులకు రూ.20 వేల సాయం అందజేసిన టీయూడబ్ల్యూజె(టీజేఎఫ్)



**ఖమ్మం, జూన్ 28 (నినాదం):** ఖమ్మం జిల్లా కేంద్రంలో జర్నలిస్టులుగా పనిచేస్తున్న ఇరువురు జర్నలిస్టు లకు టీయూడబ్ల్యూజె (టీజేఎఫ్) జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి ,యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నెబొయిన సాంబశివరావుల ఆధ్వర్యంలో ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున ఆర్థిక సహాయం చేసి ఔదార్యం చాటుకుంది. నమస్తే తెలంగాణ పత్రిక స్టాఫ్ ఫోటోగ్రాఫర్ బండారి మహేష్ తల్లి బండారి రమణ శుక్రవారం బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో అకాల మరణం చెందారు. శనివారం రేవతి సెంటర్‌లో ఉన్న మహేష్ స్వగృహానికి వెళ్లిన టీయూ డబ్ల్యూజె (టీజేఎఫ్) జర్నలిస్టు బృందం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.జిల్లా కమిటీ మహేష్ కుటుంబాన్ని పరామర్శించి, సానుభూతి తెలిపారు.ధైర్యంగా ఉండాలని ఓదార్చారు.కుటుంబ ఖర్చుల నిమిత్తం తక్షణ సహాయంగా ఆకుతోట ఆదినారాయణ రూ.10 వేలు ఆర్థిక సహాయం ను అందజేశారు.

### అధైర్యం పడొద్దు అండగా ఉంటాం...

ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్ లో కామెర్ల వ్యాధితో చికిత్స పొందుతున్న సాక్షి టివి ఛానల్ స్టాఫ్ వీడియో జర్నలిస్టుగా పనిచేస్తున్న సతీష్ ను శనివారం హాస్పిటల్ కు వెళ్లి టీయూ డబ్ల్యూజె (టీజేఎఫ్) బృందం పరామర్శించింది. జర్నలిస్టు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.కుతోట ఆదినారాయణ, చిర్రా రవిలు అధైర్యం చెందొద్దని యూనియన్ అండగా ఉంటోందని భరోసా ఇచ్చారు. ఎలాంటి అవసరం ఉన్న తమ దృష్టికి తీసుకు రావాలని నాయకులు కోరారు.మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లతోమాట్లాడతామని హామీ ఇచ్చారు. సతీష్ కు యూనియన్ తరుపున తక్షణ సహాయంగా రూ.10వేలుఆర్థిక సహాయం అందజేసి మానవత్వంచాటుకుంది. ప్రముఖ టీవీ యాంకర్ స్వేచ్ఛమృతికి జర్నలిస్టుల బృందం ఖమ్మం ప్రెస్ క్లబ్లో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి 2నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. కార్యక్రమంలో సాక్షి టివి బ్యూరో చీఫ్ మహేందర్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్,ప్రెస్ క్లబ్ అధ్యక్ష,కార్యదర్శులు గుద్దేటి రమేష్ బాబు, కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, మహిళ జర్నలిస్ట్ వంగూరి ఈశ్వరి, సరస్వతి భట్ల శ్రీధర్ శర్మ, ఎలక్ట్రానిక్ మీడియా టౌన్ నగర అధ్యక్ష, కార్యదర్శులు యలమందుల జగదీష్, అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు టీఎస్ చక్రవర్తి, జిల్లా నాయకులు ఉట్ల వెంకట సాయికృష్ణ, గంటెలా కుమార్, మీడియా ఇంచార్జ్ తిరుపతిరావు, సాయి,వీడియో జర్నలిస్టులు వడ్డే పృధ్వి, గణేష్, బుర్రా రాజు, సునీల్, హరి, ముత్యాల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### వ్యవసాయ రంగానికి ఇందూర్

## కేంద్ర బిందువు కాబోతుంది

### అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ



**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 28 (నినాదం న్యూస్) :** వ్యవసాయ రంగానికి ఇందూర్ కేంద్రబిందువు కాబోతుందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. పసుపు బోర్డు కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనా రాయణ మాట్లాడారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందూర్ పసుపు రైతుల దశబ్దల చిరకాల కోరిక పసుపుబోర్డును పట్టువదలని విక్రమార్కుడిల ఎంపీ ధర్మపురి అరవింద్ సాధించారన్నారు. ఎంపీగా గెలిపిస్తే పసుపు బోర్డు తెస్తా అని బాండ్ రాసిస్తే ప్రతిపక్షాలు అవహేళన చేసాయని కానీ ధర్మపురి అరవింద్ పసుపు బోర్డు సాధించడమే కాకుండా ఈ జిల్లా రైతు బిడ్డను చైర్మన్ చేసిన ఘనత మన ఎంపీకి దక్కుతుంది అన్నారు. పసుపు బోర్డు కేంద్రం ప్రకటించడం ఈ జిల్లా రైతు బిడ్డను చైర్మన్ చేయడం ఓర్వలేని ప్రతిపక్షాలు విషం చిమ్ముతూనే ఉన్నాయని అన్నారు. ఇందూర్ కేంద్రంగా ఏర్పాటు చేసే పసుపు బోర్డు కార్యాలయం కారణంగా ఇందూర్ వ్యవసాయ రంగానికి కేంద్ర బిందువుగా మారుతుందని అన్నారు. పసుపు బోర్డు ప్రకటించాక కార్యాలయం లేదని ప్రతిపక్షాలు అవహేళన చేసాయని, ప్రతిపక్షాల కళ్ళు చేదిరిపోయేల కేంద్ర హెూంశాఖ మంత్రివర్యులు, రాజకీయ చాణిక్యులు పసుపుబోర్డ్ ఇందూర్ కి రావడంలో కీలక పాత్ర పోషించిన అమిత్ షా చేతుల మీదుగా ఈ నెల 29 ఆదివారం మన ఇందూర్ జిల్లా కేంద్రంలో పసుపు బోర్డు కార్యాలయం ప్రారంభోత్సవం చేయడటం జరుగుతుందన్నారు. అనంతరం మధ్యాహ్నం 1 గంటలకు పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో రైతు మహా సమ్మేళన కార్యక్రమం భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందూర్ జిల్లా ప్రజలందరు ముఖ్యంగా రైతు సంక్షేమన్ని కోరుకునే ప్రతి ఒక్కరు సభలో పెద్దఎత్తున పాల్గొన్ని విజయవంతం చేయాలని కోరారు.

## వజ్జ రోజాను అభినందించిన ఐటీడీఏ పీవో రాహుల్



**దమ్మపేట, జూన్ 28(నినాదం న్యూస్):** గిరిజన సంక్షేమ శాఖ అంకంపాలెం బాలికల ఆశ్రమ పాఠశాలలో పదవ తరగతి వరకు చదువుకున్న వజ్జ రోజాను శనివారం ఐటిడిఏ పిఓ బి.రాహుల్ తన ఛాంబర్ లో పదవ తరగతి ఫలితాల్లో పాఠశాలల్లో రెండవ ర్యాంకు సాధించి పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాత తెచ్చినందుకు గాను ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాల అంకంపాలెంలో గత సంవత్సరం10వ తరగతి పూర్తి చేసిన వజ్జ రోజా పదవ తరగతి ఫలితాలలో 9 వ గ్రేడ్ లో ఉత్తీర్ణురాలై, పాఠశాల స్థాయిలో రెండవ ర్యాంకు సాధించి తోటి విద్యార్థిని లకు ఆదర్శంగా నిలిచిందని, ప్రభుత్వ కార్పోరేట్ కళాశాల ఖమ్మంలో ఇంటర్మీ డియట్ మొదటి సంవత్సరం చదివి బైపీసీలో 440 మార్కులకు గాను 424 సాధించడం జరిగిందని, ఆమె కోరిక డాక్టర్ కోర్స్ చదివి డాక్టర్ అయిన తర్వాత మారుమూల గిరిజన గ్రామాలలో పేద గిరిజన కుటుంబాలకు ఉచితంగా వైద్య సేవలు చేయాలనే లక్ష్యంతో ఇప్పటి నుండే నీట్ శిక్షణ తీసుకుంటుందని అందుకు ఐటీడీఏ రిలీఫ్ ఫండ్ నుండి ఆర్థిక సహాయం అందించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఎస్ ఓ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## 9న జరిగే సార్వత్రిక సమ్మెను


# జయప్రదం చేయండి

### సిఐటియూ వైరా పట్టణ కన్వీనర్ అనుమోలు రామారావు.



**వైరా,జూన్ 28 (నినాదం న్యూస్)** జులై 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియూ వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బాటిలింగ్ హమాలీ కార్మికులు బాటిలింగ్ డీఎం నారాయణ రావుకు, వ్యవసాయ మార్కెట్ కమిటీ హమాలీలు ఎస్.డబ్ల్యూ.సి మేనేజర్ సంధ్యకు సమ్మె నోటీసులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ వైరా పట్టణ కన్వీనర్ అనుమోలు రామారావు మాట్లాడుతూ శతాబ్ద కాలంగా కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం వాడిని రద్దు చేసే నాలుగు లేబర్ కోడ్ లుగా విభజించి వాటిని అమలు చేయడం కోసం తీవ్ర ప్రయత్నం చేస్తుందని, అలాగే 8 గంటల పని దినాన్ని 12 గంటలుగా మార్చుటకు ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. వెంటనే లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కార్మికులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, అసంఘటిత, కాంట్రాక్టు, స్కీం వర్కర్లు అందరికీ పెన్షన్, పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు, ఉద్యోగ భద్రత కల్పించాలని, హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హమాలీ కార్మికులు మల్లు పట్టయ్య, రవి, సైదులు, కృష్ణ, అప్పారావు, కిరణ్, నాగేశ్వరరావు, మధుకర్, బండ్ల వెంకటేశ్వర్లు, నాగేశ్వరావు, లక్ష్మయ్య, కృష్ణమూర్తి, రామకృష్ణ, ఆదాము, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పామాయిల్ తోటలో మృతదేహం లభ్యం



**దమ్మపేట, జూన్ 28(నినాదం న్యూస్):** మండల పరిధిలోని మందలపల్లి గ్రామ శివారులో ఓ పామాయిల్ తోటలో గుర్తు తెలియని సుమారు 35 సంవత్సరాల వయస్సు గల యువకుడి మృతదేహం ప్రత్యక్షమైంది. మృతుడి మొఖంపై రక్తపు మరకలతో గాయాలు ఉండగా సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి కేసు దర్యాప్తు చేపట్టారు.

## జిల్లాస్థాయి స్పోర్ట్స్‌లో చిన్నారి ప్రతిభ



**ఆళ్లపల్లి జూన్ 28 నినాదం న్యూస్ :** మండల పరిధిలోని కర్నేగూడెం గ్రామానికి చెందిన కొమరం సత్యం సమ్మక్క దంపతుల కుమార్తె స్నేహిక అదే గ్రామంలో ఎంపీపీఎస్ పాఠశాలలో నాలుగో తరగతి చదువుతూ కొత్తగూడెంలో జరిగిన తెలంగాణ క్రీడ విభాగంలో జిల్లా స్థాయిలో అత్యంత ప్రతిభ మొదటి స్థానంలో కనబరిచి రాష్ట్రస్థాయిలో జరిగే క్రీడల్లో పాల్గొని అవకాశాన్ని సాధించింది. రాష్ట్రస్థాయిలో జరిగే ఈ క్రీడా పోటీల్లో విజయం సాధిస్తే తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాలలో ప్రవేశం లభిస్తుంది. ఈ పాఠశాలలో అనేక క్రీడా విభాగాలలో పాటు విద్య అలాగే నేషనల్ లెవెల్ లో సత్తా చాటే విధంగా శిక్షణను అందించడం జరుగుతుంది ఆళ్లపల్లి మండలం నుంచి అత్యంత చిన్న వయసులో స్పోర్ట్స్ లో రాణిస్తున్న చిన్నారి స్నేహికను జిల్లా క్రీడల అధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బానోత్ సురేష్ పలువురు అభినందిస్తున్నారు.

## బీసీ సంఘం ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థులకు శుభవార్త : సంఘం నేతలు



**మణుగూరు జూన్ 28 (నినాదం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో బీసీ సంఘం ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థులకు శుభవార్త అందించింది. శనివారం బీసీ సంఘం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఆర్థికంగా చదువుకోలేని పరిస్థితిలో ఉన్న విద్యార్థిని విద్యార్థులకు బీసీ సంఘం సదావకాశం కల్పిస్తున్నట్లు వాళ్ళ పేర్కొన్నారు. మండలంలో బీసీ సంక్షేమ కార్యాలయంలో వాళ్లు వివరాలు వెల్లడిస్తూ బడుగు బలహీన వర్గాల నిరుపేద విద్యార్థుల కోసం తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రముఖ విద్యా సంస్థలు రతన్ టాటా యూనివర్సిటీ, హైదరాబాదులో టీఐఎస్ఎస్ టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ సోషల్. ఈ కోర్సు చేయుటకు ఇంగ్లీషు మరియు తెలుగు మీడియం ఇంటర్మీడియట్ అన్ని గ్రూపులు కోర్సులు ఉత్తీర్ణత సాధించిన పేద విద్యార్థిని విద్యార్థులకు ఈ సంస్థలో సదవకాశం కల్పిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. మరియు సెకండ్ ఇయర్ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ఐటిఐ ట్రేడ్ డిప్లమా మూడు సంవత్సరాల డిగ్రీ బ్యాచిలర్ ఆఫ్ మ్యానుఫ్యాక్చరింగ్ అండ్ ఎలక్ట్రానిక్ బీసీ సంఘం ఆధ్వర్యంలో మణుగూరు మండల కమిటీ ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ వారికి ఈ సదవకాశం కల్పిస్తుందని వారు పేర్కొన్నారు. ఈ కోర్సులో జాయిన్ అయిన విద్యార్థులకు మూడు సంవత్సరాలు ఉచిత కోర్సులు చెప్పబడును మరియు ఫారిన్ స్టడీ లాగా ప్రతినెల విద్యార్థులకు స్టైఫ్యాండ్ 13,500 ఇవ్వనున్నది. మరియు హెల్త్ ఇన్సూరెన్స్ యాక్సిడెంట్ పాలసీ టాటా కంపెనీ చేయిస్తుందని వారు పేర్కొన్నారు. డిగ్రీ అనంతరం ఎంబీఏ ఎం ఎస్ కి అర్హులవుతారు ఈ కోర్సులు చేయుటకు ఈ సంస్థ పూర్తి బాధితులు తీసుకుంటుందని ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఇదే విషయాన్ని ఎండి గౌస్ పాషా డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం నేషనల్ అవార్డు గ్రహీత మరియు టిఐఎస్ఎస్ హెచ్ఆర్ ప్రసంగీకులు తెలియపరిచారు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం సహాయ కార్యదర్శి మరియు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జి బుర్ర సోమేశ్వర్ గౌడ్, మణుగూరు మండల బీసీ సంఘం అధ్యక్షులు వీరంకి వెంకట్రావు, బీసీ సంఘం కార్యదర్శి పెనుగొండ సాంబశివరావు, కోశాధికారి పోదిలి వీరబాబు, బీసీ నియోజకవర్గ నాయకులు పెనుగొండ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే సోదరుడు సుధాకర్ రెడ్డి మృతి



.నర్సంపేట, జూన్ 28(నినాదం): నల్లబెల్లి మండలం ముడుచెక్కలపల్లి గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకులు,మాజీ శాసనసభ్యులు కంభంపాటి లక్ష్మారెడ్డి సోదరుడు కంభంపాటి సుధాకర్ రెడ్డి శనివారం ఆనారోగ్యంతో మృతిచెందడం జరిగింది. కీశే. సుధాకర్ రెడ్డి భౌతికకాయాన్ని సందర్శించి నివాళి అర్పించిన,కుటుంబ సభ్యులను మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి పరామర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ గందే శ్రీనివాస్ గుప్త,ఎంపిటిసి,మాజీ సర్పంచ్, మండల యూత్ నాయకులు,పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.

## పారిశ్రామికవేత్త మోహన్ రావు సంతాపసభ



.నర్సంపేట, జూన్ 28(నినాదం): చెన్నారావుపేట మండలం లింగగిరి గ్రామంలో పారిశ్రామికవేత్త దొడ్డ మోహన్ రావు సంతాపసభ శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రసంగించారు.నర్సంపేట ప్రాంత ప్రజలు గర్వపడేలా గొప్ప దాతగా, పారిశ్రామికవేత్తగా ఎదిగిన దొడ్డ మోహన్ రావు జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకమన్నారు.తను పుట్టి పెరిగిన గ్రామ,ప్రాంత ప్రజల ఆకాంక్షమేరకు ఎన్నో సేవా,అభివృద్ధి కార్యక్రమాలలో దాతగా పాల్గొన్నారన్నారు.ఆధ్యాత్మిక, భక్తి భావాన్ని కలిగించే గొప్ప ఆలయాలను శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయం,శ్రీ రామ లింగేశ్వర ఆలయలను నిర్మించి శాశ్వతంగా ఈ ప్రాంత ప్రజల మదిలో స్థిరస్థాయిగా నిలిచిపోతారన్నారు.నియోజకవర్గ ప్రజల వైద్య సేవలకోసం నిర్మించిన మెడికల్ కళాశాలకు 20 ఎకరాల స్థలాన్ని దాతగా అందించినందుకు వారికి కృతజ్ఞతలు తెలియ జేస్తున్నానన్నారు.శాసనసభ్యుడిగా నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలలో దాతగా పాల్గొన్నారని పేర్కొన్నారు.ఈ గ్రామంలోని చెరువులను మిషన్ కాకతీయ కార్యక్రమంలో భాగంగా దత్తత తీసుకొని అభివృద్ధి చేశారన్నారు.ఎందరో పేద విద్యార్థుల చదువులకోసం ఆర్థిక సహాయం అందించారని,కరోనాతో చనిపోయిన పేద కుటుంబ లను ఆదుకున్నారని పెద్ది వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఇంచార్జి, మాజీ మున్సిపల్ చైర్మ పర్సన్ ,మాజీ జడ్పీటీసీ,కౌన్సిలర్ మాజీ ఎంపిటిసిలు,మాజీ సర్పంచ్ లు, సొసైటీ డైరెక్టర్ లు,వివిధ గ్రామాల ప్రజలు,అన్ని సంఘాల మరియు రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ కమిటీ ఎన్నిక



మల్హర్ జూన్ 28(నినాదం న్యూస్): మల్హర్ మండల కేంద్రంలో మల్లారం గ్రామములో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది, ఈ సమావేశంలో మల్లారం గ్రామ కమిటీ కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, ఈ ఎన్నిక పరిశీలకులుగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సి విభాగం జిల్లా చైర్మన్ శ్రీ దండు రమేష్ ఆధ్వర్యంలో ఈ ఎన్నిక జరిగింది, మల్లారం గ్రామశాఖ అధ్యక్షులుగా భూక్య రాజునాయక్, ఉపాధ్యక్షులుగా దేనవేన సత్యనారాయణ, ప్రధానకార్యదర్శిగా పొల్సాని రవీందర్ రావు, సంయుక్త కార్యదర్శిగా బిల్లకంటి స్వామి రావు,కోశాధికారిగా నక్క బొంద్యాలు,ప్రచార కార్యదర్శిగా మాదరపు రాజు,అధికార ప్రతినిధిగా తోట సమ్మయ్య, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గా లింగన్నపేట శేఖర్, లను ఎన్నుకోవడం జరిగింది..ఈ కమిటీ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలో కష్టపడి కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలని నూతనంగా ఎన్నికైన కమిటీకి దిశ నిర్దేశం చేసి వారికి శుభాకాంక్షలు తెలిపిన దండు రమేష్, కార్యక్రమంలో మాజీ గ్రామశాఖ అధ్యక్షులు నేరేడుగొమ్మ రాజేశ్వర్ రావు, మాజీ ఎంపిటిసి అవిర్నేని ప్రకాష్ రావు, సీనియర్ నాయకులు అవిర్నేని రూపేష్ రావు,లింగన్నపేట మురళి, మాజీ గ్రామశాఖ అధ్యక్షులు రెవెళ్లి లింగయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లింగన్నపేట రమేష్, సింగిల్ విండో కో ఆప్షన్ సభ్యులు మేకల రాజయ్య, మాజీ వార్డు సభ్యులు లింగన్నపేట శ్రీధర్, నాయకులు ముక్కెనవేన ఐలయ్య,ముంజం శంకర్,గుగులోత్ బలరాం నాయక్, పెరుక సురేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలుపాల్గొన్నారు.

# జల్సాలకు అలవాటు పడి.. దొంగలుగా మారి..

- జల్సా లకు అలవాటు పడి దొంగలుగా మారి...
- 2.784 కిలోల గంజాయి పట్టివేత
- నలుగురిపై కేసు నమోదు పరారీలో మరొకరు
- వివరాలు వెల్లడించిన డీఎస్పీ శ్రీధర్ రెడ్డి



కోదాడ, జూన్ 28(నినాదం న్యూస్): ఐదుగురు స్నేహితులు జల్సాలకు అలవాటు పడి గంజాయికి బానిసై డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో గంజాయి అమ్ముతున్నారనే సమాచారం మేరకు కోదాడ రూరల్ పోలీసులు పట్టుకున్నారు. రూరల్ సీఐ కార్యాలయంలో డిఎస్పి శ్రీధర్ రెడ్డి శనివారం వివరాలు వెల్లడించారు. చింతలపాలెం మండలానికి చెందిన మూడవత్ అశోక్, కొత్తపల్లి నాగరాజు, నంబూరి రత్నాకర్ రెడ్డి, వేముల నాగరాజు, కేతవరపు సాయి, ఐదుగురు వ్యక్తులు అక్రమంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం అల్లూరి సీతారామరాజు జిల్లా సీలేరు గ్రామానికి వెళ్లి అక్కడి గుర్తుతెలియని వ్యక్తుల నుండి ఐదు కేజీల గంజాయిని తీసుకొచ్చారని, ఆ గంజాయి దొండపాడు గ్రామంలోని బొడ్డు బసవయ్య కాలనీలో ఉన్న మధిర లక్ష్మీరెడ్డి నివాసంలో దాచి పెట్టారని తెలిపారు. కేతవరపు సాయి తన దగ్గర ఉన్న రెండు కేజీల గంజాయితో తన బైక్ పై పారిపోయాడని, మిగిలిన నలుగురిని పట్టుకున్నామని తెలిపారు. వారి వద్ద నుండి ఒక స్కూటీ నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. నేరస్తులను కోర్టులో హాజరు పరచడం జరిగిందని అన్నారు.కోదాడ రూరల్ సిఐ రజిత రెడ్డి, చింతలపాలెం ఎస్సై సందీప్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ లింగరాజు, కానిస్టేబుల్ భాస్కర్, అమృతయ్య, కవి రాజు, శ్రీకాంత్ లను డిఎస్పీ అభినందించారు.

## ప్రతిభకు పురస్కారం




.నూతనకల్ జూన్ 28(నినాదం న్యూస్): సెమ్స్ ఒలంపియాడ్ హైదరాబాద్ వారిచే నిర్వహించిన ఒలంపియాడ్ పరీక్షలలో రాష్ట్ర స్థాయి ప్రథమ,తృతీయ,చతుర్థ ర్యాంకులు సాధించిన మండల కేంద్రానికి చెందిన నాగార్జున ఉన్నత పాఠశాల విద్యార్థులకు శనివారం హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సెమ్స్ కన్వీనర్ ఆరుకాల రామచంద్రా రెడ్డి చేతుల మీదుగా అవార్డులను ప్రధానం చేసి మెమోంటోలను,నగదు బహుమతిని అందజేసి శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా కన్వీనర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో గల విద్యార్థులు ప్రతిభను చూపి రాష్ట్రస్థాయిలో రాణించడం పట్ల హర్షం వ్యక్తం చేసారు.అవార్డులు పొందిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు నోముల మహేష్ తేజస్వి, సంకినేని శ్రీనివాసరావు సరిత,పులిగిల్ల అశోక్ అనిత, పిల్లలమర్రి రవి లక్ష్మి ,ఉపాధ్యాయులు గుర్రం యాదగిరి గౌడ్,మతిన్ తదితరులు పాల్గొన్నారు.

## సుదర్శన్ సేవలు అభినందనీయం



.మంగపేట, జూన్ 28 ( నినాదం న్యూస్ ) : మంగపేట మండల పరిషత్ కార్యాలయంలో కార్యాలయ సూపరెండెంటివ్ ( కార్యాలయ పర్యవే క్షకులు ) గా విధులు నిర్వహించిన సమయంలో ఆలేటి సుదర్శన్ సేవలు అభినందనీయమని మంగపేట ఎంపీడీఓ భద్రు నాయక్, ఎస్సీ కార్పోరేషన్ జిల్లా ఈడీ ( గతంలో మంగపేట మండల ప్రత్యేక అధికారి ) తుల రవిలు అన్నారు. మంగపేట మండల పరిషత్ కార్యాలయంలో కార్యాలయ సూపరింండెంటివ్ ( కార్యాలయ పర్యవేక్షకులు) గా విధులు నిర్వహిస్తున్న ఆలేటి సుదర్శన్ జూన్ 30న పదవీ విరమణ పొందనుండడంతో శనివారం మంగపేట మండల పరిషత్ కార్యాలయ సమావేశపు హాలులో మంగపేట ఎంపీడీఓ భద్రు నాయక్ ఆధ్వర్యంలో ఆలేటి సుదర్శన్ కు సన్మాన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా భద్రు నాయక్, తుల రవిలు మాట్లాడుతూ ఆలేటి సుదర్శన్ తన విధులను అంకిత భావంతో నిర్వహించి ప్రతీ ఒక్కరికీ ఆదర్శం గా నిలిచారన్నారు. విధి నిర్వాహణలో ఆలేటి సుదర్శన్ తనకంటూ ఒక మార్క్ సంపాదించుకున్నాడని కొనియాడారు. ఆలేటి సుదర్శన్ మాట్లాడుతూ ఉన్నతాధికారుల సూచనలు, సలహాలు, సహచర ఉద్యోగుల, సిబ్బంది, మండలంలోని రాజకీయ నాయకులు, మీడియా మిత్రులు, తన కుటుంబ సభ్యుల సహకారం తాను సమర్థవంతంగా విధులు నిర్వహించడానికి దోహదపడ్డాయన్నారు.

## డ్రగ్స్,గంజాయి నిర్మూలనలో విద్యార్థులు, యువత ముందుండాలి



నర్సంపేట, జూన్ 28(నినాదం): డ్రగ్స్, గంజాయి నిర్మూలనలో విద్యార్థులు, యువత ముందుండాలని ఏసీపీ రవీందర్ రెడ్డి అన్నారు.ఏ.ఎస్.ఆర్.సేవా స్వచ్ఛంద సంస్థ బాధ్యుడు ఎర్రబోయిన రాజశేఖర్ ఆధ్వర్యంలోశనివారం ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏసిపి రవీందర్ రెడ్డి ప్రసంగించారు. యువత, విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా సక్రమమైన మార్గంలో నడువాలన్నారు. చదువుల్లో రాణిస్తూ ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడే ఆలోచన చేయాలన్నారు. ఎక్కడైనా గంజాయి డ్రగ్స్ వాడుతున్నట్లు తెలిస్తే తక్షణమే 1908 కు కాల్ చేయాలన్నారు. లేదా పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలన్నారు.అనంతరం డ్రగ్స్ నిర్మూలన పై ప్రతిజ్ఞ చేయించారు. డ్రగ్స్,నిర్మూలన పట్ల నిర్వహించిన పోటీల్లోగెలుపొందిన విద్యార్థులకు ఏ.సి.పి. రవీందర్ రెడ్డి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ. సారయ్య, స్వయంకృషి స్వచ్ఛంద సంస్థ బాధ్యులు బెజ్జంకి ప్రభాకర్, సంస్థ సభ్యులు రాము సేవక్,ఇన్చార్జ్ హెడ్మాస్టర్ ఎల్ రమేష్, బుచ్చి రాములు,ఉమామహేశ్వర్,బిక్షపతి, రమేష్ .పి.రమేష్,ఆబిధ, శైలజ,సుకన్య,గోపాల్ రావు,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## కంటితుడుపుగా మంత్రి ఉత్తమ్ జూరాల పర్యటన

- మండిపడ్డ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



.వనపర్తి ప్రతినిధి, జూన్ 28 (నినాదం న్యూస్) రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కంటితుడుపు చర్యగా జూరాల పర్యటన చేశారని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మండిపడ్డారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యటనపై ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. జూరాలలో ఐరన్ రోప్ లు తెగడం సాధారణం అయితే అసలు జూరాల పర్యటనకు ఎందుకు వచ్చారని ఆయన ప్రశ్నించారు. ఆ సమస్యతో ప్రాజెక్టుకు ఎలాంటి ఇబ్బందులు లేకుంటే ఆఘమేఘాల మీద మంత్రి పర్యటన ఎందుకని, మరి వచ్చిన మంత్రి స్పిల్ వే, క్రస్ట్ గేట్లు, ఐరన్ రోప్ లు తెగిన వాటిపై ఎందుకు పరిశీలన చేయలేదని అన్నారు. తెలంగాణ ప్రాజెక్టుల మీద కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు.. కేవలం మొక్కుబడిగా విధులు నిర్వహిస్తున్నారని,కాంగ్రెస్ పాలనలో ధ్వంసమైన తెలంగాణ వ్యవసాయ రంగాన్ని బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ నిలబెట్టారని ఆయన గుర్తు చేశారు.కేవలం ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో తిరిగి సమూలంగా నాశనం చేస్తున్నారని, కాంగ్రెస్ కుట్రలకు ప్రజలు సమాధానం చెప్పడం ఖాయమని పేర్కొన్నారు.

# గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ధ్యేయం

### రూ.20 లక్షలతో పంచాయతీ, 12 లక్షలతో అంగన్వాడి భవనం ఏర్పాటు



.కోదాడ,జూన్ 28(నినాదం న్యూస్): గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. శనివారం అనంతగిరి మండల పరిధిలోని వాయిల సింగారం గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల కింద గ్రామ పంచాయతీకి 20 లక్షలు, అంగన్వాడి కేంద్రంనికి 12 లక్షలతో నూతన బిల్డింగ్ నిర్మాణం చేపట్టారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పాల్గొని నూతన భవనాలను ప్రారంభించి మాట్లాడారు...ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత వాయిల సింగారం గ్రామానికి సిసి రోడ్లు, డ్రైనేజీలు, గ్రామ అభివృద్ధి కొరకు 55 లక్షల వరకు నిధులు తెచ్చానని అన్నారు. హై స్కూల్, ప్రైమరీ స్కూల్, అంగన్వాడి కేంద్రాల్లో ఉన్న ఉపాధ్యాయులను అడిగి వారి సమస్యలను తెలుసుకున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలపై ఆసక్తి చూపిస్తున్నారు. కావున విద్యార్థులకు అవసరమైన ఆట వస్తువులను బహూకరిస్తానని తెలిపారు. ఎస్సి కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు 25 లక్షల తోటి నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు.

**.ప్రభుత్వ కార్యాలయాలకు స్థలం పరిశీలన...**

గతంలో మంత్రులు శంకుస్థాపన చేసిన స్థలలను ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి శనివారం ఆర్డీఓ,ఎమ్మార్వో ఆధ్వర్యంలో పరిశీలించారు. అధికారులను తత్వరితగా బిల్డింగ్ నిర్మాణ పనులు ముమ్మరంగా చేపట్టి పూర్తిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సూర్యనారాయణ,జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు,ఎడమకాలువ మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి,మాజీ ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి,పంచాయతీరాజ్ ఏఈఈ శ్రీరామ్,సీనియర్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి,కొండపల్లి వాసు,దేగ కొండయ్య,పిఎసిఎస్ చైర్మన్ బుర్ర వెంకటేశ్వర్లు,వెంపటి వెంకటేశ్వరరావు,గుర్రం వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న అంజన్ గౌడ్



కోదాడ,జూన్ 28 (నినాదం న్యూస్): టీయూడబ్ల్యూజే 143యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ ఇటీవల తన పదవులకు రాజీనామా చేసిన విషయం విధితమే.అంజన్ గౌడ్ శనివారం కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు.అంజన్ గౌడ్ తో పాటు పుట్టా వెంకటేష్, సురేష్ నాయక్, గుండు మధు లను కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.జర్నలిస్టుల యూనియన్ నాయకుడిగా గత కొన్ని సంవత్సరాలుగా జిల్లా వ్యాప్తంగా నియోజకవర్గ వ్యాప్తంగా అంజన్ గౌడ్ విశేషమైన సేవలను అందించారని ఎమ్మెల్యే గుర్తు చేశారు.అంజి పార్టీలో చేరడం పార్టీ బలోపేతానికి ద్రోహదపడుతుంద`న్నారు. కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలను ప్రభావితం చేయగలిగే వ్యక్తి అంజన్ గౌడ్ అని కొనియాడారు. గత కొన్ని ఏండ్లుగా అంజన్ గౌడ్ ను చూస్తున్నానని జర్నలిస్టు యూనియన్ నాయకుడిగా జర్నలిస్టులను ఏకతాటిపై నడిపి వారి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేశారని తెలిపారు. పార్టీకి వారి అవసరం తప్పనిసరని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం అంజన్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎంఎల్ఏ ఎన్.పద్మావతి రెడ్డి చేస్తున్న అభివృద్ధి ఎనలేనిదని కొనియాడారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు నిర్విరామంగా కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ కార్పొరేషన్ వైస్ చైర్మన్ ఎం.ఏ. జబ్బార్,గౌడ సంఘం రాష్ట్ర నాయకులు కేఎల్ఎన్ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, దేగ కొండయ్య, కాటంరెడ్డి ప్రసాద్ రెడ్డి, సాధినేని అప్పారావు,పంది తిరపయ్య, సిరికొండ శ్రీనివాస్, తంగెళ్ళపల్లి లక్ష్మణ్, కాసర్ల సత్యారాజ్, మాతంగి సురేష్ పాల్గొన్నారు.

# చిన్న కాళేశ్వరం పనుల్లో వేగం పెంచాలే

**- కలెక్టర్ రాహుల్ శర్మ**



.జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో చిన్న కాళేశ్వరం పనులు ప్రగతిపై ఇరిగేషన్ , ఫారెస్ట్, రెవెన్యూ శాఖల అధికారులతో పాటు మెగా కంపెనీ ప్రతినిధులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మాణం చేపట్టిన చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ పనులలో వేగం పెంచాలని తెలిపారు. ఆధునీకరణలో ఉన్న చెరువుల, కాలువల పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. పంపు హౌస్ పనులను సైతం వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. భూ సేకరణ సమస్యలు ఉన్న గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి గ్రామస్థులతో తీర్మానం చేయించాలని, భూసేకరణ పూర్తి అయిన గ్రామాలలో పనులను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. సోమవారం నుండి ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు గ్రామాలలో క్షేత్ర స్థాయిలో పర్యటించి పనులలో పురోగతిని పరిశీలించి నివేదిక అందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డిఎఫ్ఓ నవీన్ రెడ్డి, ఇరిగేషన్ ఈ.ఈ సూర్య ప్రకాష్, మెగా కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకు సమర్థవంతంగా పనిచేయాలి



.జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం): పోలీసు అధికారులు, సిబ్బంది నేరాల నియంత్రణకు సమర్థవంతంగా పనిచేయాలనీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసు అధికారులతో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు స్టేషన్లలో నేరాల నమోదు, పెండింగ్ కేసులు, ఎన్‌బీడబ్ల్యూ వారెంట్లు, ఎస్సీ ఎస్టీ కేసులు, మహిళలకు వ్యతిరేకంగా జరిగే నేరాలు, పోక్సో కేసులు, కోర్టు మానిటరింగ్, శిక్షల అమలుపై చర్చించి, పోలీసు అధికారులకు మార్గనిర్దేశం చేశారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పోలీసు విధులను విజిబుల్ పోలిసింగ్ తో పాటు ప్రభావవంతంగా నిర్వర్తించాలని అన్నారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నందున పోలీసు అధికారులు, సిబ్బంది పకడ్బందిగా పని చేయాలని, గ్రామాలలో జరిగే శాంతి భద్రతల అంశాలను ముందస్తు సంచారం సేకరించి సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీసుల పనితీరును సమీక్షించేందుకు ఏర్పాటు చేసిన ఫంక్షన్ వర్టికల్ లలో ఎవ్వరికి కేటాయించినా విధులను వారు అప్డేట్ చేస్తూ మెరుగుపరచుకోవాలని సూచించారు. సైబర్ మోసాలపై, మహిళా భద్రతపై అవగాహన కల్పించాలనీ, సీసీ కెమెరాలు ఏర్పాటు కోసం ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు.
పోలీసు అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, సత్వరంగా సేవలు అందించాలని పేర్కొన్నారు. అలాగే అక్రమ రవాణా జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని, నిత్యం వాహన తనిఖీలు చేయాలని ఎస్పీ పేర్కొన్నారు. అలాగే జిల్లాలో రౌడి షిటర్స్ పై నిఘా ఏర్పాటు చేయాలని, ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన పోలీసులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ నరేష్ కుమార్, భూపాలపల్లి, కాటారం, వర్టికల్ డిఎస్పీలు సంపత్ రావు, సూర్య నారాయణ, నారాయణ నాయక్, జిల్లా పరిధిలోని సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# అనాథ పిల్లలను ఆదుకుందాం



.నూతనకల్ జూన్ 28నినాదం న్యూస్ : అనాథ పిల్లలను ఆదుకోవడం కర్తవ్యంగా భావించాలని ఇటీవల మండల పరిధిలో చిల్పకుంట్ల గ్రామంలో తల్లిదండ్రులు కోల్పోయిన పిల్లలకు అదే గ్రామానికి చెందిన బత్తుల ఈదయ్య,సరోజ దంపతులు 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. పలువురు గ్రామ ప్రజలు మాట్లాడుతూ తల్లిదండ్రులు లేని అనాథ పిల్లల అవసరాలను సమస్యలను తెలుసుకొని వారికి సహాయం చేయాలని వారికి గుర్తించి సరైన తోడ్పాటు అందించడం ద్వారా భవిష్యత్తులో వారు ఉన్నత స్థానాలకు వెళ్లేందుకు గొప్ప అవకాశం ఉన్నాయని అన్నారు.

# సర్కారు బడుల్లో విద్యార్థుల నమోదును పెంచాలి



జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం న్యూస్): .ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం పెంచేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్ అన్నారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ కార్యాలయంలో మండల విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులతో జిల్లా విద్యాశాఖ అధికారి యం. రాజేందర్ అధ్యక్షతన రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా బడిబాట కార్యక్రమంలో నమోదైన విద్యార్థుల సంఖ్య, కావలసిన అదనపు తరగతి గదుల వివరాలు, విద్యార్థులకు అందించిన ఉచిత పాఠ్యపుస్తకాలు, రాత పుస్తకాలు, వర్క్ పుస్తకాలు యూనిఫామ్స్, ఎఫ్ ఆర్ ఎస్ అటెండెన్స్ యాప్, పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులందరూ పైతరగతులలో చేరినారా, లేదా, ఇతర అంశాలపై రివ్యూ సమావేశంలో ఆయన అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై చర్చించారు. ఎఫ్ ఆర్ ఎస్ అటెండెన్స్ యాప్ అత్యధికంగా నమోదు చేసిన సూరారం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులను అభినందించారు. అదేవిధంగా మిగతా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అందరూ ఎక్కువ శాతం ఎఫ్ ఆర్ ఎస్ యాప్ నందు విద్యార్థుల హాజరు నమోదు అగునట్లుగా చూడాలని సూచించారు. ప్రతిరోజు విధిగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారులు వారి పరిధిలోని పాఠశాలలో ప్రార్థన సమయానికి హాజరై పర్యవేక్షించాలని ఆదేశించారు.మండల విద్యాశాఖ అధికారులు, హెచ్ఎంలు పాల్గొన్నారు.

## నూతన బోర్‌వెల్స్, సీసీ రోడ్డు ప్రారంభించిన కోలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్, జూన్ 28 (నినాదం న్యూస్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 21వ డివిజన్ సాయి నగర్ స్మశాన వాటికలో నీరు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్మశాన వాటికకు వెళ్లే రహదారి ప్రజల అవసరాలకు అనుగుణంగా లేకపోవడంతో విషయమును గత నెలలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించి విన్నవించారు. వెంటనే స్పందించిన కొలను హనుమంత రెడ్డి సదరు అధికారులతో మాట్లాడి మునిసిపల్ అభివృద్ధి నిధుల ద్వారా నూతన బోర్‌వెల్, సీసీ రోడ్డు మంజూరు చేయించారు. శనివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలను రాజశేఖర్ రెడ్డి తో కలిసి కొలను హనుమంత రెడ్డి నూతన బోర్‌వెల్, సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కోలన్ జీవన్ రెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఓబీసీ సెల్ కన్వీనర్ షేక్ బిక్షన్ షా, మల్లికార్జున్, ప్రవీణ్, నిర్మల, యాదమ్మ, చంద్రకళ, లక్ష్మి, అంజాద్, రఫత్, మురళి, మీడ శ్రీను, అలీల్, రహీమ్, వాజిద్, రవి, శేఖర్, సంజీవ రెడ్డి, ఉప్పలయ్య, కార్తీక్, సంతోష్, శ్రవణ్, వీరబాబు, నారాయణ రెడ్డి, మధు, వెంకన్న, విజయ్, పాల్గొన్నారు.

## రోడ్ల అభివృద్ధికి కృషి చేస్తా..

- కార్పొరేటర్ స్వర్ణరాజ్



కాప్రా, జూన్ 28 ( నినాదం న్యూస్): అస్తవ్యస్తంగా ఉన్న కాప్రా హై టెన్షన్ ,ఎల్లారెడ్డి గూడ ప్రధాన రోడ్లను అభివృద్ధి చేయాలని కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణికి స్థానిక కాలనీవాసులు శనివారం వినతి పత్రం అందజేశారు. సందర్భంగా కార్పొరేటర్ స్వర్ణరాజ్ మాట్లాడుతూ ఈ రోడ్లను సి ఆర్ ఎం పీ నిధులతో రోడ్ల నిర్మాణ పనులు చేపడుతానని ఆయా కాలనీవాసులకు హామీ ఇచ్చారు. విషయం అధికారుల దృష్టికి తెచ్చి ప్రణాళికల రూపొందించాలని సూచించినట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతము అద్వాన్నంగా ఉన్న రోడ్లను మరమ్మత్తులు చేయడం చేపడుతామని తెలిపారు. కాప్రా డివిజన్ పరిధిలోని పలు కాలనీలకు చెందిన అసోసియేషన్ ప్రతినిధులు స్థానికులు పాల్గొన్నారు.

## తులసిదళల తిరునామలంకరణలో వెంకటేశ్వర స్వామి



అల్వాల్, జూన్ 28 (నినాదం న్యూస్): నంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరునికి శనివారం తులసీ దళాలపై తిరునామాలంకరణ. ఆనంద్ బాగ్ చౌవరస్తాలోని దేవాదాయ ధర్మాదాయశాఖ ఆధ్వర్యంలోని అలంకారాలకు నిలయం ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర ఆలయంలో శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరునికి తులసి దళాలతో పాటు తిరొక్క పూలతో అనన్యమైన అలంకరణ. ముఖ్యంగా స్వామి వారి చుట్టూ ఉన్న తులసి దళాలపై స్వామివారి ముందు అలంకరించిన తిరునామాలంకారణ, భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. శ్రీవారికి అలంకరణ అంటే మక్కు ఎక్కువ అని అందరికీ తెలుసు, కానీ ఇంత అద్భుతాలంకరణలు చేయించుకుంటున్న శ్రీవారిని కనులారా వీక్షించాలంటే ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర ఆలయంలోనే శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరుని దర్శించుకోవాలని భక్తులు అన్నారు. ఇంతటి అద్భుత అలంకారాలలో స్వామివారి దర్శన భాగ్యం కల్పిస్తున్న ఆలయ ప్రధాన అర్చకులు, అలంకార బ్రహ్మ, ముడుంబై వెంకట రమణా చార్యులకి భక్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## అలంకారాలకు నిలయంగా ఆనంద్ బాగ్ వెంకటేశ్వర స్వామి

అల్వాల్, జూన్ 28( నినాదం న్యూస్): అలంకారాలకు నిలయంగా పేరుగాంచిన దేవాదాయ ధర్మాదాయశాఖ ఆధ్వర్యంలోని ఆనంద్ బాగ్ చౌరస్తా లోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర ఆలయంలో శనివారం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఈ అలంకరణలో శ్రీవారిని దర్శించుకున్న భక్తులు స్వామి నీ రూపం మధురం, నీ నామం మధురం, మాకు నీ దర్శనం అందించావని భక్తి పారవశంతో పరవశించి పోయామని భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వేంకట రమణ చార్యులు మాట్లాడుతూ వైకుంఠ నివాసుడికి అలంకారమంటే ప్రియం, ఆ స్వామికి మన ఆలయంలో నిత్యాలంకరణ చేయడం నా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.

# ప్రతి రైతు సుభిక్షంగా ఉండాలి

- వ్యవసాయ రంగానికి అత్యధిక నిధులు కేటాయించిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- ఫామాయిల్ సాగుతో అధిక లాభాలు
- ఎమ్మెల్యే కాలే యాదయ్య





చేవెళ్ల, జూన్ 28(నినాదం న్యూస్): ప్రతి ఒక్క రైతు సుభిక్షంగా ఉండటమే ప్రభుత్వ లక్ష్యం అని, అత్యధికంగా వ్యవసాయ రంగానికి నిధులు కేటాయించిన ఏకైక ప్రభుత్వం, కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య పేర్కొన్నారు. శనివారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలో దేవుని ఎర్రవల్లి గ్రామ సమీపంలో రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యుడు చింపుల సత్యనారాయణ రెడ్డి ఫామ్ ఆయిల్ మెగా ప్లాంటేషన్ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య, గిడ్డంగుల శాఖ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొని ఫామ్ ఆయిల్ మొక్కలు నాటారు. కార్యక్రమానికి విచ్చేసిన మంత్రిని స్థానిక ఎమ్మెల్యే, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యుడు చింపుల సత్యనారాయణ శాలువాతో సన్మానించారు.అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ...నీటి వసతులున్న వ్యవసాయ క్షేత్రాల్లో ఆయిల్ పామ్ తోటలు సాగు చేస్తే రైతులు ఎక్కువ లాభాలు పొందవచ్చని తెలిపారు.ఆయిల్ పామ్ సాగుచేయాలనుకునే రైతులకు మొక్కలకు 90శాతం రాయితీ, డ్రిప్ ఏర్పాటుకు 80 శాతం నుంచి వంద శాతం రాయితీ వస్తుందన్నారు. ఈ పంటలో అంతరపంటలు సాగుచేసుకోవచ్చన్నారు. ఇది అదనపు ఆదాయం అన్నారు. శనివారం రోజున రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా 550 ఎకరాలలో ఫామ్ ఆయిల్ మొక్కలు నాటుతున్నారని తెలిపారు. రైతులు ఆర్థికంగా ఎదిగే పంటలు పండించాలని సూచించారు. మనం తినే పంటలను కూరగాయలు పాలు ఇతర ఆహారాలు బయట నుంచి దిగుమతి చేసుకుంటున్నామని మనమే బయటకు ఎగుమతి చేసే స్థాయికి ఎదగాలన్నారు. రైతు సంతృప్తిగా ఉంటే ఆ రాజ్యం సంతృప్తిగా ఉంటుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 9 రోజులలో రైతుల అకౌంట్లో 9000 కోట్లు వేసి ఈ ప్రభుత్వం రైతు ప్రభుత్వం నిరూపించారని గుర్తు చేశారు. ప్రతి జిల్లాలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడమే లక్ష్యమన్నారు. రైతులు వైవిధ్యమైనటువంటి ఆయిల్ ఫామ్ పంటను ఎక్కువ సంఖ్యలో వేయాలని కోరారు. ఈ పంట కోసం రైతులకు ప్రభుత్వం నుంచి చేయూత అందిస్తుందని తెలిపారు.

గుడిమల్కాపూర్ మార్కెట్‌ను అజిత్‌నగర్‌కు తరలించాలి..

ఆయిల్ ఫామ్ మెగా ప్లాంటేషన్ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే యాదయ్య రైతులు కూరగాయలు పండ్లు పూలు తీసుకొని గుడిమల్కాపూర్ మార్కెట్లోకి వెళ్లి విక్రయిస్తున్నారని కానీ అక్కడ దళారుల దోపిడీ ఎక్కువ అవుతుందని తెలిపారు. కావున చేవెళ్ల తాండూర్ పరిగి పశ్చిమ రంగారెడ్డి జిల్లా రైతుల సౌకర్యం గుడిమల్కాపూర్ మార్కెట్ ను మొయినాబాద్ మండల్ లోని అజిత్ నగర్ కు తరలించాలని మంత్రిని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించారు.

పామ్ ఆయిల్ సాగుకు మంత్రి తుమ్మల ఆదర్శం..

పామ్ ఆయిల్ మెగా ప్లాంటేషన్ లో భాగంగా రైతు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యుడు చింపుల సత్యనారాయణ పామ్ ఆయిల్ సాగుకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదర్శంగా తీసుకొని తన 25 ఎకరాలలో పామ్ ఆయిల్ మొక్కలు నాటాలని నిర్ణయించుకున్నానని తెలిపారు. పామ్ ఆయిల్ మొక్కలు నాటి నీరు పెట్టి పైపాటు ఎరువులు వేస్తే సరిపోతుందన్నారు. నీటి ఎద్దడి, తెగుళ్లను కూడా తట్టుకుంటుందన్నారు. రైతులు పంటలు పండించడం ద్వారా అడవి పందులు చీడపురుగులతో నాశనం అవుతాయి కానీ ఫామ్ ఆయిల్ సాగుతో ఎలాంటి నష్టం వాటిల్లదని తెలిపారు. కావున రైతులు అధిక లాభాలు వచ్చే ఆర్థికపర పంటలు పండించాలని, ఫామ్ ఆయిల్ సాగును చేయాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జనార్దన్ రెడ్డి, పిసిసి ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం, చేవెళ్ల పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, ముడిమ్యాల పిఏసిఎస్ చైర్మన్ గోనే ప్రతాప్ రెడ్డి, మర్పల్లి కృష్ణారెడ్డి, చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ రాములు, షాబాద్ దర్శన్, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పిసరి సురేందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కాలే శ్రీకాంత్, మాజీ ఎంపీటీసీ లు గుండాల రాములు, బక్కరెడ్డి రవీందర్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు పడాల రాములు, మాజీ సర్పంచులు ధవలార్ గోపాల్ రెడ్డి, మధుసూదన్ గుప్తా,వెంకటేశం గుప్తా, జహంగీర్, మోహన్ రెడ్డి, లావణ్య శంకర్, రామచంద్రయ్య గౌడ్, కేసారం రమేష్, పడాల ప్రభాకర్, తిప్పని రామ్ రెడ్డి, లక్ష్మణ్ గౌడ్, కేసారం శ్రీనివాస్, రాజశేఖర్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్, చేవెళ్ల మార్కెట్ కమిటీ డైరెక్టర్లు జనార్దన్, నరేందర్, సత్తయ్య, మల్లేష్, నరేందర్ గౌడ్, రవీందర్, రమేష్ రెడ్డి, ముడిమ్యాల పిఏసిఎస్ వైస్ చైర్మన్ మల్లేష్, పిఏసిఎస్ డైరెక్టర్ పైళ్ల మధుసూదన్ రెడ్డి, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కార్తీక్ రెడ్డి, లియాకత్, వివిధ శాఖల అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలి

- ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



కుత్బుల్లాపూర్, జూన్ 28 (నినాదం న్యూస్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బి.సి కోర్ కమిటీ అధ్యక్షులు లింగాల గంగాధర్ అధ్వరంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను, తెలంగాణ బిసి పోలిటికల్ జె.ఏ.సి కోఆర్డినేషన్ కమిటి చైర్మన్ సుదగాని హరిశంకర్ గౌడ్‌లను మర్యాదపూర్వకంగా కలిశారు. తీన్మార్ మల్లన్న బిసీల కోసం చేపడుతున్న ఉద్యమానికి తమ సంపూర్ణ మద్ధతును తెలిపారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ నిజాంపేట మున్సిపల్ కార్పోరేషన్ లో బిసి ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తూ ముందుకు వెళ్తున్న గంగాధర్‌ను వారి టిం సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ జె.ఏ.సి సమన్వయకర్తలు వట్టె జానయ్య యాదవ్, బందారపు నర్సయ్య గౌడ్, ఎలబోయన ఓదేలు యాదవ్, బిసి సంఘం నాయకులు, సింగారం రవీందర్, బయ్య వెంకటేశ్వర్లు యాదవ్, బోడ్డుపల్లి చంద్రశేఖర్, నిజాంపేట బిసి సంఘం నాయకులు కుంచెపు రమ, తడకంటి సాయి రాజ్, ఇంద్రకంటి శ్రీనివాస్‌గౌడ్, ఈ కుర్మయ్య, ఎంబరి రాజయ్య యాదవ్, కుంచాల పుల్లయ్య, గుండు దుర్గాప్రసాద్, జి కిషన్, గంజి బాలాజీ, గార్లె రాధిక, పోన్నపల్లి సతీష్, జనాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జొప్లా ఇండస్ట్రీస్‌ను సందర్శించిన కూన శ్రీశైలం గౌడ్

- కంపెనీ ఎండితో మాట్లాడి కార్మికుల సమస్యలు పరిష్కారం



కుత్బుల్లాపూర్, జూన్ 28 (నినాదం న్యూస్): హైదరాబాద్ మల్లాపూర్ జొప్లా ఎంప్లాయిస్ యూనియన్ సభ్యుల విన్నపం మేరకు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,కార్మిక యూనియన్ అధ్యక్షులు కూన శ్రీశైలం గౌడ్ జొప్లా ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీని సందర్శించి ఎంప్లాయిస్ యూనియన్ సమస్యలపై కంపెనీ ఎండీతో చర్చించారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ కార్మికులతో కలిసి ఐ ఎన్ టి యు సి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ జొప్లా ఎంప్లాయిస్ యూనియన్ అగ్రిమెంట్, ఎంప్లాయిస్ ఇంక్రిమెంట్ పై కంపెనీ ఎండీ శ్రీనివాస్ తో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. ఈ సందర్భంగా కూనా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ కార్మికుల, కర్షకుల సమస్యలపై నిరంతరం పోరాడుతు కార్మికుల అభివృద్ధికి దోహదపడతానన్నారు.కార్మికుల యూనియన్ ప్రెసిడెంట్ కూన శ్రీశైలం గౌడ్ ఎల్లప్పుడు మాకు అండగా ఉంటారని జోప్లా ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జోప్లా ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రెటరీ చంద్రమౌళి గౌడ్, వైస్ ప్రెసిడెంట్ వివన్ మూర్తి, కె. ప్రవీణ్, ట్రెజరర్ బాలకృష్ణ, జాయింట్ సెక్రెటరీ బాబు కుమార్, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఆలయాలను అభివృద్ధి చేయాలని వినతి



నాచారం, జూన్ 28 (నినాదం న్యూస్) : చర్లపల్లి డివిజన్‌లో దేవాలయాల అభివృద్ధికి సంబంధించిన అంశాలపై జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖని మర్యాదపూర్వకంగా కలిసి విన్నవించారు. మంత్రి సానుకూలంగా స్పందిస్తూ అభివృద్ధి పనులను అతి త్వరలో మంజూరు చేయిస్తాం అని హామీ ఇవడం జరిగింది. కుషాయిగూడలో వెంకటేశ్వర స్వామి ఆలయం ఎదురుగా ఉన్న అర ఎకరం స్థలంలో కళ్యాణ మండపం షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించాలి ఆలయం పరిసరాల అభివృద్ధి చేపట్టాలి. పెద్ద చర్లపల్లిలో రామాలయం కోసం షెడ్ నిర్మాణం పరిసరాల అభివృద్ధి, చిన్న చర్లపల్లి మహంకాళి అమ్మవారి ఆలయం పరిసరాల అభివృద్ధికి అవసరమైన నిధులను కేటాయించాలి. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలోని ఆలయాల అభివృద్ధి అత్యుత్తమంగా జరుగుతోందని, ప్రజల భక్తి, విశ్వాసానికి తగ్గట్టుగా మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యమని పేర్కొన్నారు.

## బాచుపల్లిలో నిర్వహించిన ఎమర్జెన్సీ చీకటి అధ్యాయానికి 50 యేండ్లు అవగాహన సదస్సు




కుత్బుల్లాపూర్, జూన్ 28 (నినాదం న్యూస్) : కాంగ్రెస్ పాలనలో రాజ్యాంగాన్ని అవమానిస్తూ ఎమర్జెన్సీ విధించి ప్రజాస్వామ్యంలో ఒక చీకటి అధ్యాయానికి 50 సంవత్సరాలు నిండాయి. దేశంలో ఎమర్జెన్సీని విధించి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ చీకటి రోజులను గుర్తు చేస్తూ ఆనాటి ఎమర్జెన్సీ సందర్భంగా జరిగిన మారణ హెూమముపై అవగాహన కల్పించారు. ఎమర్జెన్సీ సమయంలో జరిగిన నష్టాన్ని దేశానికి, ప్రతి పక్షపార్టీ నాయకులకు, సామాన్య ప్రజానీకానికి వివరించారు. ఈ కార్యక్రమం జిల్లా అధ్యక్షులు డా ఎస్ మల్లారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేష్వర్ రెడ్డి, గోషామహల్ మాజీ ఎమ్మెల్యే ప్రేమ్ సింగ్ రాతోడ్, రాష్ట్ర కార్యదర్శి కొల్లి మాదవి, మహిళ అధ్యక్షురాలు డాక్టర్ శిల్పా రెడ్డి లు పాల్గొని ఎమర్జెన్సీ సందర్భంగా ప్రజలు ఎదుర్కొన్న సమస్యలను కష్టనష్టాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు జిల్లా సీనియర్ నాయకులు 41 డివిజన్ల అధ్యక్షులు కన్వీనర్లు కో కన్వీనర్లు, పార్టీ వివిధ అనుబంధ కమిటీల బాధ్యులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అన్నప్రసాద వితరణ



అల్వాల్, జూన్ 28 (నినాదం న్యూస్): బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శుభ శనివారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. తదనంతరం భక్తుల సహకారంతో అన్న ప్రసాద వితరణ గావించారు ప్రతి శనివారం భక్తులు స్వామివారి పూజలో పాల్గొనాలని నిర్వాహకులు తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కాలనీ సమస్యలపై ఎమ్మెల్యేకు వినతిపత్రం



అల్వాల్, జూన్ 28 (నినాదం న్యూస్): ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ సత్య రాఘవేంద్ర నగర్, లంబాడి బస్తి వాసులు మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి గారినీ క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి సత్య రాఘవేంద్ర నగర్ లంబాడిబస్తీ లో వంగిపోయిన విద్యుత్ స్తంభాలను ఆధునికరించాలని, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని బోర్వెల్ వేయించాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, సత్య రాఘవేంద్ర నగర్ కు ముఖద్వారం నిర్మించాలని. వినతిపత్రం అందజేశారు.అందుకుగాను ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి సానుకూలంగా స్పందించి వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్, కమల, భాస్కర్, మాన్య, శ్రీకాంత్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ప్రాణాలంటే లెక్కలేదా?

- లక్షల మంది ప్రజలు అనారోగ్య సమస్యలతో సతమతం
- డంపింగ్ చుట్టూ ప్రాంతాల్లో గాలి, నీరు, భూగర్భం కలుషితం
- డంపింగ్‌యార్డ్ దమ్మాయిగూడ జాయింగ్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన






జవహర్‌నగర్, జూన్ 28 (నినాదం న్యూస్): డంపింగ్ యార్డ్ చుట్టుప్రక్కల నివసించే 18లక్షల మంది ప్రజల ప్రాణాలంటే రాంకీ యాజమాన్యానికి లెక్కలేదా అంటూ డంపింగ్ యార్డ్ దమ్మాయిగూడ జేఏసీ కమిటీ నాయకులు రాంకీ యాజమాన్యాన్ని ప్రశ్నించారు. దుర్వాసతో ప్రజలు సైనస్ చర్మ సమస్యలతో తీవ్ర అనారోగ్యానికి గురౌతున్నా ప్రజల క్షేమం ప్రభుత్వానికి పట్టాదా రాంకీ ఆగడాలు నశించాలి అంటూ డంపింగ్ యార్డ్ దమ్మాయిగూడ జేఏసీ కమిటీ ఆధ్వర్యంలో శనివారం డంపింగ్ యార్డ్ సమీపంలో చెత్తలారీలను నిలిపివేసి భారీ ఎత్తున నిరసన తెలిపారు. ఈ సందర్భంగా డంపింగ్ యార్డ్ జేఏసీ నాయకులు మాట్లాడుతూ జీహెచ్ ఎంసీ అధికారులు. రాంకీ యాజమాన్యం నిబంధనలు తుంగలో తొక్కుతూ ప్రజల జీవితాలతో ఆటలాడుతుండటం దుర్మార్గమని దుయ్యబట్టారు. ఎన్జిటి కోర్టులో విచారణ జరుగుతుందని. ఆగస్టు 6న తీర్పు వెలువడనుందని, డంపింగ్యార్డ్ ప్రాంతంలోని బాధితులు శాంతియుతంగా నిరసన తెలిపి కోర్టు దృష్టికి తీసుకెళ్ళాలని అన్నారు. నీరు, గాలి. భూగర్భం అంతా పూర్తిగా కలుషితమైందని. ఇక్కడి ప్రజలు ఎలా బతకాలని ప్రభుత్వాన్ని నిలదీశారు. జవహర్ నగర్ డంపింగ్ యార్డు చెత్తను తగ్గిస్తామంటూ రోజురోజుకు పెంచుతున్నారని డంపింగ్ యార్డ్ ప్రాంతమంతా అత్యంత ప్రమాదకరంగా మారిందనీ ఎప్పుడు అమౌతుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. డంపింగ్ యార్డును మరోమూడు చోట్ల పెడుతున్నామని రాంకీ చెప్పడమే తప్పితే ఇంత వరకు చేసిందేమీలేదని జవహర్ నగర్ కువచ్చే చెత్తను తగ్గించాలని విజ్ఞప్తి చేశారు. దారి పొడవునా చెత్త లారీలు నిలిచిపోయాయి. అనంతరం జవహర్ నగర్ పోలీసులు జేఏసీ నాయకులను పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు సమ్మిరెడ్డి, శంకర్ నారాయణ, సంజీవరెడ్డి, స్వర్ణ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోండి

- ఎమ్మెల్యేకు బీఆర్ఎస్ నాయకుల వినతి



అల్వాల్, జూన్, 28 (నినాదం న్యూస్): గౌతమ్ నగర్ డివిజన్లో లో అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై చర్యలకు కృషి చేయాలని కోరుతూ గౌతమ్ నగర్ డివిజన్ కు చెందిన బీఆర్ఎస్ నాయకులు స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కి వినతి పత్రం సమర్పించారు. గౌతమ్ నగర్ లోని పలు ప్రాంతాలలో అనుమతులకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని దీనిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని చర్యలకు కృషి చేయాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే అక్రమ నిర్మాణాలపై సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి నిర్మాణాల తొలగింపుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల రాము యాదవ్, బైరు అనిల్, సూర్య ప్రకాష్, హబీబ్, సిద్ధులు తదితరులు ఉన్నారు.

## స్వేచ్ఛకు నివాళులర్పించిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలు



మేడ్చల్ మల్కాజిగిరి, జూన్28, (నినాదం న్యూస్): సీనియర్ జర్నలిస్టు, టీవీ యాంకర్,కవయిత్రి స్వేచ్ఛ అకాల మరణం పట్ల తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) నాయకులు తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ సంతాపం తెలియజేశారు. శనివారం పార్శిగుట్టలో స్వేచ్ఛ బౌతిక కాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య, ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, గుడిగ రఘు, రాజశేఖర్, కార్యదర్శి సలీమా తదితరులు స్వేచ్ఛ బౌతిక కాయానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ, మీడియారంగంలో చురుకైన జర్నలిస్టుగా, రచయితగా ఎంతో ధైర్యంతో ముందుకు సాగుతున్న స్వేచ్ఛ మరణాన్ని జీర్ణించుకోలేక పోతున్నామని.. స్వేచ్ఛ మరణంపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

## రోడ్ల నిర్మాణంలో నాణ్యతపై రాజీ పడేది ప్రసక్తే లేదు

- కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి



శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్): సిమెంట్ రోడ్డు నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించాలని, రోడ్ల నిర్మాణంలో నాణ్యతపై రాజీ పడేది ప్రసక్తే లేదని చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి కాంట్రాక్టర్ కు సంబంధిత అధికారులకు సూచించారు. శనివారం చందానగర్ డివిజన్ కేఎస్ఆర్ కాలనీలో నుతనంగా చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణా పనులను చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి కాలని వాసులు ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజా అవసరాలకు అనుగుణంగా చేపట్టే పలు అభివృద్ధి పనుల వల్ల కాలని వాసులకు ఇబ్బందులు తలెత్తకుండా సిసి రోడ్డు నిర్మాణా పనులు పుర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ప్రజలు కూడా అభివృద్ధి పనులకు సహకరించాలని కోరారు. రోడ్డు నిర్మాణంలో కాంట్రాక్టర్ నాణ్యత ప్రమణాలు పాటించకపోతే కఠన చర్యలు తీసుకోవాలని అదికారులకు సుచించారు. ఈ కార్యక్రమంలో కాలని సంక్షేమ సంఘం అధ్యక్షులు లింగారెడ్డి, రామారావు, సుందీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంట రూరల్ సీఐ కే.కిషోర్ బదిలీ

- ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ సహజమే : సీఐ కోరే కిషోర్



**జమ్మికుంట, జూన్ 28 (నినాదం న్యూస్) :**జమ్మికుంట రూరల్ సీఐ కోరే కిషోర్ ను బదిలీ చేస్తూ మల్టీ జోన్ వన్ ఐజిపి చంద్ర శేఖర్ రెడ్డి ఉత్తర్వులు తయారు చేశారు. సాధారణ బదిలీలో భాగంగా జరిగిన బదిలీలలో జమ్మికుంట రూరల్ సీఐ గా బాధ్యతలు నిర్వహిస్తున్న కోరే కిషోర్ ను ఐజి కార్యాలయానికి అటాచ్డ్ గా బదిలీ చేశారు. ఐజి కార్యాలయంలో వెయిటింగ్ లిస్టులో ఉన్న కే లక్ష్మీనారాయణ ను జమ్మి కుంట రూరల్ ఇన్స్పెక్టర్ గా బదిలీ చేశారు. ఆయన సోమవారం విధుల్లో చేరనున్నారు. సుమారు రెండు సంవత్సరాలుగా కిషోర్ తన సేవలను హుజురాబాద్ సబ్ డివిజన్లో అందిస్తూ అన్ని వర్గాల ప్రజల నుండి ప్రశంసలు పొందారు. విధి నిర్వహణలో నిక్కచ్చిగా విధరిస్తూ శాంతిభద్రతల పరిర క్షణలో కాంప్రమైజ్ కాకుండా తన విధులను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ మంచి పేరు తెచ్చుకున్నారు. ఈ సందర్భంగా సిఐ కోరే కిషోర్ మాట్లాడుతూ, ప్రతి ప్రభుత్వ ఉద్యో గికి బదిలీ సహజమే అని అన్నారు. ఇక్కడ పనిచేస్తున్న రోజులు నాకు సహకరిం చిన సహచర పోలీస్ సిబ్బందికి రాజకీయ రాజకీ య నాయకులు ప్రజలు పాత్రికేయ మిత్రు లు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. మనం ఎక్కడ పని చేసినా ఎన్ని రోజులు చేసామ న్నది ముఖ్యం కాదని చేసే పనిలో నిబద్ధత అనేది ఉండాలని ఆయన పేర్కొన్నారు.

# ఆర్టీఐ దరఖాస్తు దారుడిని దూషించిన కార్యదర్శి



**జమ్మికుంట, జూన్28 (నినాదం న్యూస్):** సమాచారం హక్కు చట్టం ద్వారా జీపీ వివరాలు అడిగిన ఆర్.టి.ఐ దరఖాస్తు దారుడితో పంచాయతీ కార్యదర్శి దురుసుగా ప్రవర్తించిన ఘటన మండల కేంద్రం లో చోటు చేసుకొంది. శుక్రవారం మండలం లోని సిరిసేడు గ్రామానికి చెందిన జె. అనిల్ ఇల్లందకుంట జీపీ కి చెందిన అభివృద్ధి నిధుల వివరాలతో కూడిన సమా చారం కోసం ఇల్లందకుంట కార్యదర్శి కి ఆర్టిఐ ద్వారా దరఖాస్తు అందించాడు. కార్యదర్శి ని రిసీవ్డ్ కాపీ అడగగా నేను బిజీ గా ఉన్న నీకు ఇవ్వవలసిన అవసరం లేదు, ఇచ్చావు కదా వెళ్ళు అంటూ దురుసుగా ప్రవర్తించాడని అన్నారు.ఇదే విషయం పై అనిల్ మాట్లాడుతూ, సామాన్య పౌరునిగా ఆర్టిఐ ద్వారా దరఖాస్తు ఇచ్చినప్పుడు సమాచార అధికారి అదే సమయంలో రిసీవ్ కాపీ ఇవ్వాలని ఈ సందర్భంగా తెలిపారు,ఇవ్వని కార్యదర్శి పై శాఖాపరమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ విషయ పై జిల్లా పంచాయతీ అధికారి కి, జిల్లా కలెక్టర్ కి, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి కి, పిర్యాదు చేస్తానన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇళ్ల స్థలాలు ఇచ్చాము ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి చేస్తున్నాం
- ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్, జూన్ 28(నినాదం న్యూస్) :** బైపాస్ రోడ్డులోని స్పోర్ట్స్ స్కూల్ వద్ద దాదాపు ఇరవై సంవత్సరాల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వంలో జర్నలిస్టులకు దాదాపు అయిదు ఎకరాలలో ఇండ్ల స్థలాలు మంజూరు చేశామని మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం లోనే నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.పదిలక్షలు సుడా నిధులతో సిసి రోడ్డు నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని మల్కాపూర్ శివారులో జర్నలిస్టులకు కేటాయించిన స్థలాన్ని కూడా అభివృద్ధి చేస్తామని అక్కడ సమస్యలేమైనా ఉంటే సంభందిత మంత్రుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని అన్నారు.

# జమ్మికుంట రూరల్ సీఐగా కే.లక్ష్మీనారాయణ



**జమ్మికుంట, జూన్ 28 (నినాదం న్యూస్) :**జమ్మికుంట రూరల్ సీఐగా కే లక్ష్మీనారాయణ బదిలీపై రానున్నారు. మల్టీ జోన్ వన్ ఐ జి పి చంద్రశేఖర్ రెడ్డి శుక్రవారం చేసిన బదిలీల్లో భాగంగా ఐజి కార్యాలయంలో వెయిటింగ్ లిస్ట్ లో ఉన్న కే లక్ష్మీనారాయణ జమ్మికుంట రూరల్ సీఐగా బాధ్యతలు స్వీకరించనున్నారు. ఇక్కడ పనిచేస్తున్న కే కిషోర్ ఐజి కార్యాలయానికి అటాచ్డ్ గా వెళ్ళనున్నారు. లక్ష్మీనారాయణ సోమవారం బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉన్నట్లు సమాచారం.

# ఆన్ లైన్ బెట్టింగ్ ముఠాలపై ఉక్కు పాదం మోపాలి :వన్నాల



**జమ్మికుంట, జూన్ 28 (నినాదం న్యూస్) :** యువతను బలితీసుకుంటున్న మోసపూరితమైన ఆన్ లైన్ బెట్టింగ్ గేమ్ ల ముఠాలపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఉక్కుపాదం మోపాలని వర్ధన్నపేట మాజీ శాసన సభ్యులు వన్నాల శ్రీరాములు డిమాండ్ చేశారు.జమ్మికుంట మండలం శ్రీరాముల పల్లి గ్రామానికి చెందిన గుత్తికొండ అఖిలేష్ (23) రెండు రోజుల క్రితం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న కుటుంబాన్ని శనివారం వన్నాల శ్రీరాములు పరామర్శించారు. శ్రీరాములపల్లెకు చెందిన గుత్తికొండ కనకలక్మి-రాజయ్యకు దంపతులకు ఇద్దరు కుమారులు కాగా పెద్ద కుమారుడు ఒక ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తుండగా చిన్న కుమారుడు గుత్తికొండ అఖిలేష్ బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు.కొన్ని సబ్జెక్టులు పాస్ కాకపోవడంతో ఇంటివద్ద ఉండి ప్రిపేర్ అవుతున్నాడు.కాగా గురువారం ఉదయం గుత్తికొండ అఖిలేష్ ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.గుత్తికొండ అఖిలేష్ ఆన్ లైన్ బెట్టింగ్ గేమ్ ల భారిన పడి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. ఇదిలా వుండగా పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన నిరుపేద కుటుంబంలో చేతికి వచ్చిన యువకుడు ఈ విధంగా ఆత్మహత్య చేసుకోవడం విచారకరం అని వన్నాల శ్రీరాములు అన్నారు.ఈ సందర్భంగా వన్నాల మాట్లాడుతూ యువత అత్యాశకు పోయి ఆన్ లైన్ బెట్టింగ్ గేమ్స్ ఆడి ఆర్థికంగా సర్వం కోల్పోయి ఆత్మహత్యలకు పాల్పడటం దురదృష్టకరమని అన్నారు.యువత ఆన్ లైన్ బెట్టింగ్ గేమ్స్ కు అలవాటుపడకుండా దూరంగా ఉండాలని పిలుపు నిచ్చారు.ఎక్కువగా యువత డ్రగ్స్,మారక ద్రవ్యాలకు,ఆన్ లైన్ బెట్టింగ్ గేమ్ లకు బానిసలుగా మారి బంగారు భవిష్యత్తును చేజేతులా నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఆన్ లైన్ బెట్టింగ్ గేమ్ ల భారిన పడిన యువత ఆత్మహత్యలు చేసుకోకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం టోల్ ఫ్రీ నెంబర్ ప్రకటించి భరోసా కల్పించాలని వన్నాల కోరారు. యువత తమ విలువైన ప్రాణాలను తీసుకొని కన్న తల్లి తండ్రులకు కడుపు కోత మిగల్చవద్దని వన్నాల పిలుపు నిచ్చారు.యువకులను ఆకర్షించి ఆర్థిక నేరాలకు పాల్పడుతున్న ఆన్ లైన్ బెట్టింగ్ యాప్ ల నిర్వాహకులపై రాష్ట్ర ప్రభుత్వం ఉక్కు పాదం మోపాలని వన్నాల సూచించారు.బెట్టింగ్ యాప్ ల ద్వారా ఆర్థికంగా నష్టపోయిన కుటుంబాలకు తిరిగి డబ్బులు ఇప్పించాలని వన్నాల డిమాండ్ చేశారు. ఆత్మహత్యకు పాల్పడిన గుత్తికొండ అఖిలేష్ కుటుంబ సభ్యులను వన్నాల ఓదార్చారు.ఆయన వెంట తెలంగాణ ఆన్ లైన్ మీడియా వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి, ధీంబాయ్ టీవీ సీఈవో వేముల సదానందం నేత ఉన్నారు.

# కుటీల రాజకీయాలకు తెరలేపిన బీజేపీ

- మతం బూచి చూపి లబ్ధి పొందాలని బీజేపీ కుట్ర పన్నుతోంది
- పునర్విభజన ప్రక్రియలో కాంగ్రెస్ పార్టీ ఎక్కడా జోక్యం చేసుకోలేదు
- సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్, జూన్ 28(నినాదం న్యూస్):**మతం పేరుతో కులం పేరుతో లబ్ది పొందాలని కుటిల రాజకీయాలు చేయడం బిజెపి కి వెన్నతో పెట్టిన విద్య అని నిన్నటి వరకు కరీంనగర్ అభివృద్ధికి బండి సంజయ్ ఒక్క రూపాయి తేలేదన్న వ్యక్తి ఈ రోజు బండి సంజయ్ అభివృద్ధి ప్రదాత అని మాట్లాడ దం చూస్తే ఊసరవెల్లులు సుగ్గుపడుతు న్నా యని సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్య క్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఎద్దేవా చేశారు. నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వార్డుల పునర్వి భజన ప్రక్రియలో ఎక్కడా కూడా కాంగ్రెస్ పార్టీ జోక్యం చేసుకోలేదని పచ్చ కామెర్ల వ్యాధి ఉన్నోళ్లకు లోకమంతా పచ్చగ కనిపించినట్టు గతంలో వీరి హాయంలో జరిగినట్టే ఇప్పుడు జరిగినట్టు భ్రమ పడుతున్నారని నరేందర్ రెడ్డి విమర్శిం చారు. అధికారులు అందరి వినతులను పరిగణనలోకి తీసుకుని ప్రక్రియ పారదర్శ కంగా చేసింద్రు అని నరేందర్ రెడ్డి అన్నా రు. అనవసర ఆరోపణలు చేసి లబ్ది పొందా లని చూస్తే ప్రజలు కర్రు కాల్చి వాత పెడ తారని నరేందర్ రెడ్డి మండిపడ్డారు, ఊసర వెల్లుల మాటలు ప్రజలు నమ్ముతార నుకుంటే ఆది పొరపాటని ఎన్నికలొస్తు న్నా యంటే చాలు బిజెపి కుటిల రాజకీయాలకు తెర లేపుతుందని నరేందర్ రెడ్డి విమ ర్శించారు. ఈ విలేకరుల సమావేశంలో శ్రవణ్ నాయక్,జిడి రమేష్,దన్నా సింగ్, దండి రవీందర్, ఆస్థాపురం రమేష్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, బషీర్, భారీ, సాయిరాం,రాజ్ కుమార్, షభాన,అంజయ్య తదితరులుపాల్గొన్నారు.

# ఆషాడ మాసం గోరింటాకు సంబురాలు




**కరీంనగర్, జూన్ 28(నినాదం న్యూస్):**కరీంనగర్ పట్టణ కేంద్రంలోని అల్ఫోర్స్ బాలికల ఇ టెక్నో పాఠశాలలో ఆషాడమాస గోరింటాకు సంబురాలు ఘనంగా నిర్వ హించడం జరిగింది. ఈ కార్యాక్రమంలో అల్ఫోర్స్ విద్యాసంస్థ అధినేత డా.వి నరేందర్ రెడ్డి పాల్గొని గోరింటాకు ప్రత్యేకతను విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఒకరి చేతు లకు ఒకరు గోరింటాకు పెట్టుకుంటూ వారి ఆనందో త్సాహాలు జరుపుకున్నారు. పలువురు విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యాక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఇటువంటి కార్యాక్రమాలు నిర్వహిం చడం ద్వారా విద్యార్థులు మన సంస్కృతి, సాంప్రదా యాల విలువలను తెలుసుకుంటారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పారమిత వరల్డ్ స్కూల్‌లో ఘనంగా శుభారంభ్ ఉత్సవం

**కరీంనగర్, జూన్ 28(నినాదం న్యూస్):**కొత్త విద్యార్థులు ఉత్సాహంతో ఉప్పొంగుతూ, పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ, రకరకాల ఆటలతో స్థానిక అల్గునూర్ లోని పారమిత వరల్డ్ స్కూల్ ప్రాంగణంలో విద్యార్థులు శుభారంభ్ పేరుతో నూతన విద్యార్థులకు స్వాగతం పలికారు .ఈ ఫ్రెషర్స్ డే పార్టీ కార్యక్రమం పూర్వ విద్యార్థులు తమ తోటి నూతన విద్యార్థులతో శాశ్వత సంబంధాలను ఏర్పరచుకోవడానికి వీలు కల్పించింది. ఈ కార్యక్రమంలో ముందుగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన పారమిత పాఠశాల చైర్మన్ ఈ. ప్రసాదరావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. హాస్టల్ విద్యార్థులు తమ అనుభవాలను అందరితో పంచుకుంటూ, పారమిత పాఠశాలలో




విద్యా జీవితం ఎలా ఉపయోగకరంగా మారిందో వివరించారు. .అనంతరం విద్యార్థులు స్వాగత జానపద నృత్యాలతో,పాటలతో ఎంతగానో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన పారమిత విద్యాసంస్థల చైర్మన్ ఈ ప్రసాద్ రావు మాట్లాడుతూ, విద్యార్థులు ఒకరి నొకరు తెలుసుకోవడం, బృంద స్ఫూర్తిని పెంపొందించడం,నాణ్యమైన విద్యను అందించడంలో వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించడంలో పారమిత పాఠశాల నిబద్ధతను కలిగి వుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ ప్రసూన, వి యు ఎం ప్రసాద్, అనుకర్ రావు, వినోద్ రావు, పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.శ్రీకర్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# బాలుర సంక్షేమ వసతి గృహంలలో వైద్య శిబిరం




**జమ్మికుంట, జూన్ 28 (నినాదం న్యూస్):** వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జమ్మికుంట మున్సిపల్ పరిధిలో గల బాలుర సంక్షేమ వసతి గృహం లలో డాక్టర్ చందన ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది. ఈ వైద్య శిబిరంలో దగ్గు, జలుబు వంటి చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్న 18 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా వసతి గృహం లలోని బాలురకు డాక్టర్ చందన హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి వ్యక్తి గత పరిశు భ్రత, పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధులు మలేరి యా, డెంగీ, చికెన్ గున్య, మెదడువాపు, టైఫా యిడు, జాండిస్ మొదలగు వ్యాధులు వ్యాపించు విధానం, వ్యాధుల లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలను చేతుల పరిశుభ్రత గురించి హ్యాండ్ వాష్ చేసే పద్ధతులు గురించి విద్యార్థులకు వివరించారు. బయటి తిను బండారాల జోలికి వెళ్ళవద్దని కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని సూచించినారు. ఈ కార్యక్రమములో డాక్టర్ చందన, హెల్త్ ఎడ్యుకేటరు మోహన్ రెడ్డి, సూపర్ వైజర్ రత్నకుమారి, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ప్రవీణ్, హెల్త్ అసిస్టెంట్ నరేందర్,ఏఎన్ఎం సాజిదా పర్వీన్ ఆశా కార్యకర్త లక్ష్మి విద్యార్థులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్లు పరిశీలించిన అదనపు కలెక్టర్ బిఎస్ లత



**మల్యాల, జూన్ 28 (నినాదం న్యూస్):**మండలంలోని సర్వాపూర్ గ్రామంలో శనివారం నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను జగిత్యాల అదనపు కలెక్టర్ బిఎస్ లతా పరిశీలించారు. అలాగే మొత్తానికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం ప్రారంభించని లబ్ధిదారులతో మాట్లాడి నిర్మాణం చేసే విధంగా ప్రోత్సహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ వసంత, ఎంపీడీవో స్వాతి ,ఎంపీ ఓ ప్రవీణ్ ,ఆర్ఐ తిరుపతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బహుముఖ ప్రజ్ఞాశాలి మాజీ ప్రధాని పీవీ నరసింహారావు

- ఏఎంసీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, దేశిని కోటి
- జమ్మికుంటలో ఘనంగా పీవీ జయంతి వేడుకలు

**జమ్మికుంట, జూన్ 28 (నినాదం న్యూస్):** మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలో బహుముఖ ప్రజ్ఞాశాలి బహుభాషా కోవిదుడు మాజీ ప్రధాని పీవీ నరసిం హారావు జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన ఇల్లంతకుంట దేవస్థానం మాజీ చైర్మన్ దేశిని కోటి మాట్లాడుతూ, మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు ఒక ఎమ్మెల్యే స్థాయి నుండి భారత ప్రధాని వరకు అంచెలంచెలుగా ఎదిగి తెలంగాణ పేరును ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు వచ్చే విధంగా తన సేవలను అందించాలని ఆయన అన్నారు. బహుభాషా కోవిదుడుగా పేరుపొందిన పివి నరసింహారావు మంచి ఆర్థిక వేత్తగా ఇందిరాగాంధీ దానిగా ఉన్న సమయంలో ఆర్థిక శాఖను నిర్వహిస్తూ భారత ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టిన ఘనుడు పీవీ నరసింహారావు అని కొనియాడారు. పీవీ నరసింహారావు జయంతి వేడుకలను జమ్మికుంట పట్టణంలో ఘనంగా నిర్వహించడం మన అదృష్టమని మన ప్రాంతానికి



చెందిన వ్యక్తి ప్రధానమంత్రి అయి దేశ ఆర్థిక వ్యవస్థను చక్కబెట్టి ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చి దేశ అభివృద్ధి చేశారని 13 భాషలు స్పష్టంగా మాట్లాడే ఏకైక వ్యక్తి మన మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు అని కొనియాడారు. తన ఆశయ సాధనకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని కోరడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు మారపల్లి బిక్షపతి. పిట్టల శ్వేత రమేష్. శ్రీపతి నరేష్. మార్కెట్ డైరెక్టర్ గడ్డం దీక్షిత్ .దేవస్థాన డైరెక్టర్ మర్రి రామిరెడ్డి. మాజీ ఏఎంసి డైరెక్టర్ ఎండి సలీం పాషా. మహిళా కాంగ్రెస్ నాయకులు తోట స్వప్న .పిడుగు భాగ్యలక్ష్మి. పూదరి శివ. మైస మహేందర్. ముద్దమల్ల రవి. పంజాల అజయ్. శ్రీ పాల్. కిరణ్. శ్రీను. ప్రవీణ్. రాజు. సురేష్ తదితరులు పాల్గొన్నారు

# లైబ్రరీ సైన్స్‌లో పీహెచ్‌డీ సాధించిన కరీంనగర్ వాసి



**కరీంనగర్, జూన్ 28(నినాదం న్యూస్):** కరీంనగర్ పట్టణం సుభాష్ నగర్ కు చెందిన గుండ శ్రీకాంత్ ఉస్మానియా యూనివర్సిటీ నుండి లైబ్రరీ సైన్స్ లో పి.హెచ్ డి పూర్తి చేసి డాక్టరేట్ పట్టా పొందారు.లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ విభాగం లో ఆర్ కే పవన్ కుమార్ పర్యవేక్షణ లో యూటిలైజేషన్ అఫ్ లైబ్రరీ సైనెస్ బై ఫేకల్టీ మెంబర్స్ అండ్ రీసెర్చ్ స్కాలర్స్ ఇన్ ఉస్మానియా యూనివర్సిటీ అండ్ కాకతీయ యూనివర్సిటీ, ఏ కంపారిటివ్ స్టడీ అనే అంశం పై పరిశోధన చేసిన క్రమంలో ఉస్మానియా అధికారులు గత నెలలో డాక్టరేట్ ప్రదానం చేసినట్లు శ్రీకాంత్ తెలిపారు.ప్రస్తుతం హైదరాబాద్ ట్రిపుల్ ఐటి కళాశాల లో విధులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. తనకు సహకరించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్ లో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని సహచర విద్యార్థి న్యాయవాది సుగుర్తి జగదీశ్వరాచారి అభినందనలు తెలిపారు.

# దౌర్జన్యాలతో మీడియాను కట్టడి చేయలేరు

- ఇది పిరికి పందల చర్య
- వంచ శ్రీనివాస్ రెడ్డి కన్వీనర్, అడ్ హాక్ కమిటీ, టీడీపీ పార్లమెంట్ నియోజకవర్గం

**కరీంనగర్, జూన్ 28(నినాదం న్యూస్):** హైదరాబాదులోని మహా న్యూస్ ప్రధాన కార్యాలయం పై జరిగిన గుండాల, రౌడీల దాడిని తీవ్రంగా తెలుగుదేశం పార్టీ తర పున ఖండిస్తున్నాం. ఇది హేయమైన చర్య. ఇలా జరగడం దురదృష్టకరం. మహా న్యూస్ సిబ్బందికి తెలుగుదేశం పార్టీ తర పున సంఘీభావాన్ని తెలియజే స్తున్నాం.



ప్రజాస్వామ్యంలో దాడులకు, దౌర్జన్యాలకు తావులేదు. ప్రజలు, సమాజం ఇలాంటి దాడులను ఆమోదిం చదు. ప్రజాస్వా మ్యంలో మీడియా స్వేచ్ఛను పరిరక్షించా ల్సిన బాధ్యత మన అందరిదీ. మహా న్యూస్ కార్యాలయం పై దాడులు చేసి భయానికి వాతావరణా న్ని సృష్టించడం పిరికి పందల చర్యగా భావిస్తున్నాం. దౌర్జన్యాలతో మీడియాను కట్టడి చేయలేరు. దాడి చేసిన గుండాలు, రౌడీలు ఏ పార్టీకి చెందిన వారైనా వెంటనే అరెస్టు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని, ఈ దాడి వెనుక ఎంతటి వారు ఉన్నా తక్షణమే అదుపులోకి తీసుకొని విచారించి కఠినంగా శిక్షించాలని కోరారు.

# వికాస తరంగిణి ఆధ్వర్యంలో స్వర్ణామృత ప్రాసన

- 210 మంది పిల్లలకి చుక్కల మందు వేసిన నిర్వాహకులు

**జమ్మికుంట, జూన్ 28 (నినాదం న్యూస్) :** శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారి మంగళ శాసనములతో వికాస తరంగిని జమ్మికుంట శాఖ వారు 6నెలల నుండి 16 సంవత్సరాల వయసు గల బాల, బాలికలకు శనివారం స్థానిక వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వర్ణమృత ప్రాసన కార్యక్రమం లొ 210 మందికి డ్రాప్స్ వేశారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు ముక్క జితేందర్ గుప్తా మాట్లాడుతూ, గత నెలలో ప్రారంభించిన ఈ మహత్తర కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుందని వికాస తరంగిణి ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న ఈ కార్యక్రమం ద్వారా ఎంతో మంది చిన్న పిల్లలకు మంచి జరగనున్నదని వారు తెలిపారు. చిన్నపిల్లల మేధాశక్తి సంపూర్ణ ఆరోగ్యం కోసం ఈ చుక్కల మందులు వికాస తరంగిణి ఆధ్వర్యంలో అందించడం గొప్ప విషయం అని ఎలాంటి లాభా పేక్ష లేకుండా నిస్వార్ధంగా



సేవ చేస్తున్న వారికి జమ్మికుంట పట్టణ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలుపు తున్నానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో వికాస్ తరంగిని చీఫ్ కో ఆర్డినర్స్, బచ్చు వీరలింగం, ముక్క శివకు మార్, దేవాలయం ప్రధానచార్యులు డింగరి హరికృష్ణ మచా ర్యులు, అంతం రాజిరెడ్డి, పుల్లూరి ప్రభాకర్ రావు , వికాస తరంగిణి వీఆర్వోలు ఎదులాపురం వెంకన్న సమ్మయ్య, కమి టీ సభ్యులు, మహిళా వికాస్ తరంగిణి సభ్యులు పాల్గొన్నారు.

# ఓనమాలు నేర్చిన బడిలో పుస్తకాలు పంపిణీ

- స్వగ్రామం కౌకుంట్లలో విద్యార్థులకు చేయూతనిచ్చిన రాచకొండ ఏసీబీ అంజయ్య



**చేవెళ్ల జూన్ 28(నినాదం న్యూస్):** బడిలో ఓన మా లు నేర్చి ఎస్ఐ సిఐడి ఎస్పి ఏసిపి ఉన్నత పద వులు చేపట్టిన ఏసీబీ అంజ య్య చేవెళ్ల మండ లంలోని కౌకుంట్ల గ్రామంలోని పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్నులు పంపిణీ చేశారు. చిన్నతనం నుండి పేదరికంలో ఉన్న ఉన్నత విద్యను అభ్యసించి తాను చదివిన కళాశాలలోనే లెక్చరర్ గా తర్వాత ఎస్సైగా సీఐగా డిఎస్పీగా ఏసీపీగా ఎన్నో బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పే బ్యాక్ టు సొసైటీకి అందరు పేద విద్యార్థుల చదు వుకు తోడ్పాటున అందించాలన్నారు. విద్యతోనే అనుకున్న లక్ష్యాన్ని చేదించవచ్చున్నారు. పిల్లలు చక్కగా మంచిగచదివి తల్లిదండ్రులకు గురువులకు పుట్టినూరుకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది ఎక్స్ ఎస్ ఎంసి చైర్మన్ సారా శివకుమార్, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు మొగులయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాత్రిపూట ఈ నీళ్లు తాగితే ఆ వ్యాధులకు చెక్ !



ఆరోగ్యమే మహాభాగ్యం. అయితే మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి... మంచి ఆరోగ్యకరమైన ఫుడ్ మాత్రమే తీసుకోవాలి. అయితే ప్రస్తుత కాలంలో.. ఎలాంటి వ్యాధులు రాకుండా ఉండాలంటే పసుపు, పాలు రెండు కలిపి తాగాలని చెబుతున్నారు వైద్య నిపుణులు. ఈ రెండిటి మిశ్రమం కారణంగా.. శరీరానికి ఎలాంటి హాని జరగదని అంటున్నారు. ముఖ్యంగా మైండ్ రిలాక్స్ కావడమే కాకుండా నిద్ర కూడా బాగా వస్తుందట. పసుపు కారణంగా రాత్రిపూట వచ్చే నొప్పులు అలాగే వాపులు కూడా తగ్గిపోతాయని చెబుతున్నారు. యాంటీ ఇన్ ఫ్లమెటరీ జీర్ణశయ పొర వాపులను కూడా తగ్గిస్తాయని అంటున్నారు. పసుపులో ఉండే ఆంటీ ఇన్ ఫ్లమెటరీ... యాంటీ మైక్రోబియల్ గుణాలు రోగనిరోధక శక్తిని కూడా పెంచుతాయని చెబుతున్నారు. వ్యర్థాలు అలాగే మలినాలు పోయి.. లివర్ కూడా క్లీనింగ్ అవుతుందట.



పాలపొడి పిల్లల ఆరోగ్యానికి మంచిదేనా..

# బీపీ నియంత్రణకు కొత్త టెక్నిక్..

### ఉప్పు కాదు.. అరటిపండే ముఖ్యం



శరీరంలో సోడియం, పొటాషియం రెండూ ముఖ్యమైన ఎలక్ట్రోలైట్లు. ఇవి శరీరంలో విద్యుత్ సంకేతాలను నియంత్రిస్తాయి, కండరాల కదలికలను ప్రేరేపిస్తాయి, ద్రవ స్థాయిలను నియంత్రిస్తాయి. ఈ రెండూ ఆహారం ద్వారానే శరీరానికి అందుతాయి. సోడియం కణాల వెలుపల పనిచేస్తుంది. శరీరంలో నీటిని నిలుపుదల చేసి, రక్తనాళాలపై ఒత్తిడి పెంచి రక్తపోటును పెంచుతుంది. పొటాషియం కణాల లోపల ఉండి, మూత్రపిండాలను ప్రేరేపించి రక్తం నుండి సోడియంను తొలగిస్తుంది. తద్వారా సోడియం స్థాయిలను తగ్గించి, అధిక రక్తపోటు దుష్ప్రభావాల నుండి శరీరాన్ని రక్షిస్తుంది.

**పొటాషియం పెంచితే బీపీకి చెక్..**

రక్తపోటును తగ్గించే పొటాషియం సామర్థ్యం గురించి కొంతకాలంగా తెలుసు. అయితే, అమెరికన్ జర్నల్ ఆఫ్ ఫిజియాలజీ అండ్ రీనల్ ఫిజియాలజీ అధ్యయనం సోడియం, పొటాషియంల మధ్య పరస్పర చర్యలను, ఆరోగ్య ప్రయోజనాలను పొందడానికి అవసరమైన నిష్పత్తిని పరిశీలించింది. పరిశోధకులు ఆశ్చర్యకరమైన విషయాలు కనుగొన్నారు. సోడియం తగ్గించడం కంటే ఆహారంలో పొటాషియం పెంచడం రక్తపోటుపై ఎక్కువ రక్షణాత్మక ప్రభావాన్ని చూపుతుందని పరిశోధన వెల్లడించింది. “సాధారణంగా, అధిక రక్తపోటు ఉన్నప్పుడు ఉప్పు తక్కువ తినమని సలహా ఇస్తారు,” అని అధ్యయన రచయితలలో ఒకరైన వాటర్‌లూ యూనివర్సిటీకి చెందిన అనితా లేటన్ తెలిపారు. “అరటిపండ్లు లేదా బ్రోకలీ లాంటి పొటాషియం అధికంగా ఉన్న ఆహారాలను మీ ఆహారంలో చేర్చుకోవడం, సోడియంను తగ్గించడం కంటే రక్తపోటుపై మంచి సానుకూల ప్రభావాన్ని చూపుతుందని మా పరిశోధన సూచిస్తుంది.” ప్రపంచవ్యాప్తంగా దాదాపు మూడింట ఒక వంతు పెద్దలను అధిక రక్తపోటు ప్రభావితం చేస్తుంది. ఇది గుండె జబ్బులు, మూత్రపిండాల వ్యాధులు, మతిమరుపు లాంటి అనేక పరిస్థితులకు ప్రమాద కారకం. పురుషులలో అధిక రక్తపోటు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంది. ఈ అధ్యయనం ప్రకారం, రక్తపోటుపై పొటాషియం రక్షణాత్మక ప్రభావం పురుషులలో మరింత స్పష్టంగా ఉంది.


**పొటాషియం అధికంగా ఉన్న ఆహారాలు**

అరటిపండ్లలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఒక అరటిపండులో 400 మిల్లీగ్రాముల పొటాషియం ఉంటుంది. అరటిపండు తినడం ఇతర ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తుంది. ఇందులో పీచు పదార్థం అధికం. ఇది ప్రేగు కదలికలను మెరుగుపరుస్తుంది, బరువును నియంత్రించడంలో సహాయపడుతుంది. రక్తనాళాలు, గుండెకు నష్టం జరగకుండా రక్షించే విటమిన్ బి6 కూడా అధిక స్థాయిలో ఉంటుంది. అరటిపండ్లు రుచికరమైనవి, పచ్చిగా, స్మూతీలలో లేదా అరటిపండు రొట్టెగా కూడా తినవచ్చు. అయితే, మరీ ఎక్కువ అరటిపండ్లు (రోజుకు మూడుకు మించి) తినకుండా చూసుకోవడం ముఖ్యం. ఆరోగ్యకరమైన మోతాదులో పొటాషియం ప్రయోజనకరంగా ఉన్నప్పటికీ, అధిక పొటాషియం హైపర్‌కలేమియా అనే పరిస్థితికి దారితీస్తుంది. ఇది మూత్రపిండాల పనిచేయని వారికి ప్రమాదకరం. “అరటిపండ్లు తినే విషయంలో స్థిరత్వం ముఖ్యం. అప్పుడప్పుడు ఎక్కువ తినడం కంటే క్రమం తప్పకుండా, మితంగా తీసుకోవడం మంచిది,” అని ఇంటిగ్రేటివ్ మెడిసిన్ ఫిజిషియన్ ఏంజెలో ఫాల్కోన్ తెలిపారు. పొటాషియం అధికంగా ఉన్న ఇతర ఆహారాలలో అవకాడో, పాలకూర, చిలగడదుంప, నారింజ, సాల్మన్, ఆప్రికాట్లు, బ్రోకలీ ఉన్నాయి. ఈ రుచికరమైన, ఆరోగ్యకరమైన ఎంపికలను ఎలాంటి ఆహారంలోనైనా సులభంగా చేర్చుకోవచ్చు. రుచిని తగ్గించకుండానే గరిష్ట రక్తపోటు ప్రయోజనాలను అందిస్తాయి.


# అవని

## హృదయ స్పందనకు సక్రమమైన సమాదానం

### డ్రాగన్ ఫ్రూట్ తినే ముందు ఈ విషయాలు తప్పకుండా తెలుసుకోండి..!



డ్రాగన్ ఫ్రూట్‌ను తరచూ తినడం గుండెకు మేలు చేస్తుందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ఇందులో ఉండే ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు రక్తనాళాల్లో కొలెస్ట్రాల్ పేరుకుపోకుండా ఆపుతాయి. దీని వల్ల గుండె సంబంధిత జబ్బులు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. గుండె స్పందన సరిగ్గా ఉండటానికి ఇది సహాయపడుతుంది. ఈ పండులో ఫైబర్ ఎక్కువగా ఉండటంతో జీర్ణ వ్యవస్థ సరిగా పనిచేస్తుంది. దాంతో ఆమ్లత, అజీర్ణం, గ్యాస్ లాంటి సమస్యలు తగ్గుతాయి. అలాగే మలబద్ధకం లాంటి సమస్యలకూ ఇది సహజ పరిష్కారం. తేలికగా జీర్ణమయ్యే పండుగా దీనిని చెప్పవచ్చు. డ్రాగన్ ఫ్రూట్‌లో విటమిన్ C, యాంటీఆక్సిడెంట్లు బాగా ఉంటాయి. ఇవి శరీరంలో రోగనిరోధక శక్తిని మెరుగుపరచడానికి సహాయపడతాయి. జబ్బులను ఎదుర్కొనే శక్తిని పెంచి.. వైరస్ లు, బాక్టీరియా వల్ల వచ్చే ఇన్ఫెక్షన్లను దూరంగా ఉంచుతాయి. బరువు తగ్గాలని అనుకునే వారు డ్రాగన్ ఫ్రూట్ ను ఆహారంలో చేర్చడం ద్వారా మంచి లాభం పొందగలరు. ఇందులో క్యాలరీలు తక్కువగా ఉండటం, ఫైబర్ ఎక్కువగా ఉండటంతో కడుపు నిండిన భావన కలుగుతుంది. దీని వల్ల ఎక్కువగా తినే అలవాటు తగ్గుతుంది. చర్మానికి సంబంధించిన సమస్యలు ముఖ్యంగా మొటిమలు, మచ్చలు లాంటి వాటి నివారణకు డ్రాగన్ ఫ్రూట్ లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు ఉపయోగపడతా యి. ఇందులోని నీటి శాతం ఎక్కువగా ఉండటంతో శరీరం తేమను కోల్పోకుండా చూస్తుంది. ఇది సహజంగా చర్మాన్ని తాజాగా, ఆరోగ్యంగా ఉంచుతుంది. శరీరంలో ఐరన్ తక్కువగా ఉన్నప్పుడు దాన్ని సరిచేయడంలో డ్రాగన్ ఫ్రూట్ ఉపయోగ పడుతుంది. ఇది హిమోగ్లోబిన్ స్థాయిని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ముఖ్యంగా రక్తహీనత ఉన్నవారికి ఇది మంచి సహాయకారిగా నిలుస్తుంది. డ్రాగన్ ఫ్రూట్‌లో ఉండే కొవ్వు ఆమ్లాలు, విటమిన్ C, ఐరన్ లాంటివి జుట్టు పెరుగుదల కోసం అవసరమైన పోషకాలు. ఇవి జుట్టును బలంగా, మెరిసేలా ఉంచు తాయి. తలకు చర్మ సమస్యలు ఉన్నవారికి ఇది సహజ పరిష్కారం కావచ్చు. మీ ఫుడ్ డైట్ లో డ్రాగన్ ఫ్రూట్ ను చేర్చడం ద్వారా శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవ చ్చు. ఇది సహజంగా శక్తిని ఇవ్వడమే కాకుండా.. రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. అయితే దీన్ని తినడం ప్రారంభించే ముందు మీ శరీరం పరిస్థితిని బట్టి వైద్య నిపుణుడి సలహా తీసుకోవడం మంచిది.



# పాలపొడి సురక్షితమైనా...?

పాలపొడి అంటే తాజా పాల నుంచి నీటిని తీసేసిన తర్వాత మిగిలే ఉత్పత్తి. ఇది పూర్తి కొవ్వుతో (ఫుల్ క్రీమ్), కొవ్వు తీసేసినది (స్కిమ్డ్) అని రెండు రకాలుగా దొరుకుతుంది. దీన్ని ఎక్కువ కాలం నిల్వ చేసుకోవచ్చు. అత్యవసర సమయాల్లో ఉపయోగించుకోవడానికి కూడా ఇది సౌకర్యంగా ఉంటుంది. ఆరోగ్య నిపుణులు ఈ విషయంపై స్పందిస్తూ.. పాలపొడిని చాలా చోట్ల సురక్షితంగా వాడుతున్నారు. అయితే దీన్ని వాడేటప్పుడు లాభాలు, నష్టాలు రెండింటినీ గమనించాలి. ముఖ్యంగా చిన్నపిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకోవాలి అని వివరించారు. పాలపొడిని సరిగ్గా నిల్వ చేయకపోతే బ్యాక్టీరియా చేరే అవకాశం ఉంది. ఇది అరుదుగా జరిగినా.. చిన్నపిల్లల ఆరోగ్యానికి ప్రమాదంగా మారవచ్చు. ఎందుకంటే వారి రోగనిరోధక శక్తి పూర్తిగా అభివృద్ధి చెందదు. అందుకే పాలపొడి వాడే ముందు ఎప్పుడూ శుభ్రమైన నీటితో కలపాలి. దీన్ని ఎండ తగలకుండా చల్లగా ఉండే చోట ఉంచాలి.

బ్రాండ్ల పాలపొడుల్లో తయారీ సమయంలో విషపూరిత లోహాలు, రసాయనాలు కలిసే అవకాశం ఉంది. ఇవి పిల్లల ఆరోగ్యాన్ని ప్రభావితం చేయవచ్చు. దీనికి పరిష్కారంగా గుర్తింపు పొందిన సంస్థల నుంచి సర్టిఫైడ్ ఉత్పత్తులనే ఎంచుకోవాలి. ఆర్గానిక్ బ్రాండ్లైనా కూడా.. ప్రతి ప్యాక్ కు భద్రతా ధృవీకరణ ఉందో లేదో చూసుకోవాలి. చిన్నపిల్లల కోసం ప్రత్యేకంగా తయారయ్యే వాణిజ్య పాలపొడుల్లో ఎక్కువగా చక్కెర, ఫ్లేవర్స్, కెమికల్ ప్రిజర్వేటివ్ లు కలుపుతారు. ఇది పిల్లల్లో బరువు పెరగడానికి, పళ్ల సమస్యలకు, భవిష్యత్తులో షుగర్ వచ్చే ప్రమాదం పెరగడానికి కారణం కావచ్చు. అందుకే తల్లిదండ్రులు కొనే ముందు లేబుల్ చదివి.. చక్కెర లేని లేదా తక్కువ చక్కెర ఉన్న పాలపొడిని ఎంచుకోవడం మంచిది.

పాలపొడి కొంతవరకు ముఖ్యమైన పోషకాలు అందించినా.. దీనిపై ఎక్కువగా ఆధారపడితే ఇతర ముఖ్యమైన పోషకాల లోపం ఏర్పడవచ్చు. ముఖ్యంగా సహజంగా ఉండే కొవ్వులు, శక్తివంతమైన కొన్ని పదార్థాలు తాజా పాలలో ఉంటాయి. అలాంటి వాటిని పాలపొడి అందించకపోవచ్చు. అందువల్ల పిల్లల ఆహారంలో అన్ని రకాల ఆహార పదార్థాలతో పాటు పాలపొడిని పరిమితంగా వాడాలి. పాలపొడిలో కూడా లాక్టోస్ ఉంటుంది. ఇది కొంతమంది పిల్లల జీర్ణవ్యవస్థలో సమస్యలు కలిగించవచ్చు. ముఖ్యంగా లాక్టోస్ పడని పిల్లలకు పొట్ట ఉబ్బరం, పేగుల సమస్యలు, వాంతులు లాంటివి రావచ్చు. అలాంటి పరిస్థితుల్లో లాక్టోస్ ఫ్రీ పాలపొడి లేదా బాదం పాలు, సోయా పాలు లాంటి ప్రత్యామ్నాయాలను తల్లిదండ్రులు ఆలోచించవచ్చు. పాలపొడి చవకైన ధరలో అవసరమైనప్పుడు మంచి ప్రత్యామ్నాయంగా ఉపయోగపడుతుంది. కానీ దీన్ని పిల్లల రోజువారీ ఆహారంలో భాగం చేసే ముందు జాగ్రత్త పడాలి. ఎందుకంటే తాజా పాలతో సమానంగా పోషక విలువలు అందించలేకపోవడం, కొంతవరకు ప్రమాదం కలిగించే అవకాశం ఉండడం వల్ల.. దీనిపై నిర్ణయం తీసుకునే ముందు మీ పిల్లల ఆరోగ్య పరిస్థితిని బట్టి నిపుణుల సలహా తీసుకోవడం మంచిది.

## ఎక్కువ మైలేజీ ఇచ్చే స్పోర్ట్స్ బైక్స్ ఇవే..

### ధర, వివరాలు ఇవే ?



ఇండియన్ మార్కెట్లో అనేక రకాల బైక్స్ వస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో మైలేజ్ ఎక్కువ ఇచ్చే బైక్ లకు జనాల నుంచి ఆదరణ లభిస్తుంది. ఇక.. అదే సమయంలో స్పోర్ట్స్ బైక్స్ కూడా... జనాలు ఆసక్తిగా కొంటున్నారు. ఈ స్పోర్ట్స్ బైక్‌లలో కూడా... మైలేజ్ ఎక్కువ ఇచ్చేవి కూడా ఉన్నాయి. వాటి వివరాలు ఒకసారి పరిశీలిస్తే... కేటీఎం ఆర్ సి 200.. ఈ బైక్ ఒక్క లీటర్ కు 35 కిలో మీటర్ల మైలేజ్ ఇస్తుంది. ఈ బైక్ ధర 2.54 లక్షల వరకు ఉంటుంది. యమహా R 15 వీ 4... ఈ బైక్ కూడా మార్కెట్లో బాగా విక్రయాలు జరుపుకుంటుంది. ఇక ఈ బైక్ ధర 1.89 లక్షలు మాత్రమే ఉంది. ఈ బైక్ లీటర్కు 45 కిలోమీటర్ల మైలేజ్ ఇస్తుంది. బజాజ్ పల్సర్ ఆర్ఎస్ 200.. ఈ కంపెనీ బైక్స్ కూడా.. జనాలు ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు. ఈ బజాజ్ పల్సర్ బైక్ లీటర్ కు 35 నుంచి 40 కిలోమీటర్ల మైలేజ్ ఇస్తుంది. ఈ బైక్ ధర వచ్చేసి 1.85 లక్షల వరకు ఉంటుంది. BMW G310 RR బైకు కూడా మంచి క్రేజ్ ఉంది. ఈ బైక్ లీడర్ కు 31 కిలో మీటర్ల మైలేజ్ ఇస్తుంది. ఈ బైక్ ధర 3.5 లక్షలుగా ఉంది.

## భారీగా తగ్గిన బంగారం ధరలు..



ఇంట్లో ఏ శుభకార్యం జరిగినా మహిళలు బంగారు అభరణాలు ధరిస్తారు. ముఖ్యంగా మన తెలుగు రాష్ట్రాల్లోని మహిళలందరూ బంగారానికి ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తారు. అనేక రకాల డిజైన్లతో లక్షల్లో విలువ చేసే కమ్మలు, నెక్లెస్లు, బ్యాంగిల్స్ వంటివి కొనుగోలు చేస్తుంటారు. ఆడవాళ్లకు ప్రతిరోజూ షాపింగ్ చేసిన బోర్ కొట్టదనడంలో ఎటువంటి సందేహం లేదని చెప్పవచ్చు. కాగా గోల్డ్ రేట్లు ఎప్పుడెప్పుడు తగ్గుతాయా? అంటూ మహిళలు వేయి కళ్లతో ఎదురుచూస్తుంటారు. కాస్త పసిడి ధరలు తగ్గుముఖం పట్టగానే బంగారం షాపుల్లో ఎగబడుతారు. అయితే ఇటీవల బంగారం ధరల్లో హెచ్చుతగ్గులు జరుగుతోన్న విషయం తెలిసిందే. ఈ రేట్లతో మహిళల్లో ఓసారి ఉత్సాహం నెలకొనగా... మరోసారి నిరాశకు గురవుతుంటారు. ముఖ్యంగా ఈ మధ్య కాలంలో బంగారం రేట్లు భారీగా పెరుగుతున్నాయి. కొంచెం తగ్గగానే డబుల్, త్రిబుల్ ధర పెరుగుతుంది. ఇవాళ గోల్డ్ ప్రియులకు కాస్త ఊరట లభించింది. నిన్న 22 క్యారెట్లు.. 10 గ్రాముల బంగారం రూ. 90,700 ఉండగా.. నేడు రూ. 850 తగ్గి రూ.89,850గా ఉంది. ఇక నిన్న 24 క్యారెట్లు 10 గ్రాముల బంగారం ధర రూ. 98,950 గా ఉంది. నేడు రూ. 930 తగ్గి రూ. 98, 020 గా ఉంది. ఇక తెలుగు కాగా ఈ నేపథ్యంలో నిన్నటి ధరతో పోలిస్తే ఇవాళ పసిడి ధరల్లో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి.




## మీ SBI క్రెడిట్ కార్డ్ నుండి ఆటో డెబిట్‌ను ఎలా తొలగించాలి?



చాలా మందికి క్రెడిట్ కార్డులకు, డెబిట్‌కార్డులకు ఆటో డెబిట్ ఆప్షన్ ఉంటుంది. దీని వల్ల ఆ సేవలు ఉపయోగించకపోయినా నెలనెల ఆటోమెటిగ్‌గా డబ్బులు కట్ అవుతూనే ఉంటాయి. ఆటో డెబిట్‌ను ఇ-మాండేట్ లేదా ఆటోపే అని కూడా అంటారు. ఇది SBI కార్డ్ ద్వారా లేదా సంబంధిత సర్వీస్ ప్రొవైడర్లతో నేరుగా చేసే స్టాండింగ్ ఇన్‌స్ట్రక్షన్ సెట్. ఉదాహరణకు, అద్దెకు తీసుకున్న ఫ్లాట్ విద్యుత్ బిల్లుకు ఆటో డెబిట్. ఈ సందర్భంలో ఇంటిని అద్దెకు తీసుకున్న వ్యక్తి బయటకు వెళ్లిన తర్వాత ఆటో డెబిట్‌లను నిలిపివేయాలి. ఇది చేయకపోతే డెబిట్ చేయడానికి నిర్ణయించిన తేదీన వ్యక్తి SBI క్రెడిట్ కార్డ్ స్వయంచాలకంగా సెట్ చేసిన నిధుల మొత్తాన్ని డెబిట్ చేస్తుంది.

**మీ ఎస్‌బీఐ క్రెడిట్ కార్డ్ నుండి ఆటో డెబిట్ ఆపడానికి దశల వారీ గైడ్**

ఎస్‌బీఐ కార్డ్ వెబ్‌సైట్ లేదా మొబైల్ యాప్ ఉపయోగించి ఆటో డెబిట్‌ను రద్దు చేయండి

మీ SBI కార్డ్ ఖాతాలోకి లాగిన్ అవ్వండి.

‘ఖాతా’ – ‘ఆటో డెబిట్’ లేదా ‘యుటిలిటీ బిల్ చెల్లింపులు’ – ‘రిపీట్ ఇ-ఆదేశాలు’కు వెళ్లండి.

మీరు రద్దు చేయాలనుకుంటున్న ఆటో డెబిట్ ఆప్షన్‌ను గుర్తించి, ‘ఇ-ఆదేశాన్ని రద్దు చేయి’ని ఎంచుకోండి.

రద్దును నిర్ధారించండి. అప్పుడు మీకు రసీదు, SMS అందుతాయి.

అటువంటి సందర్భాలలో అధిక భద్రతను సులభతరం చేయడానికి రద్దు చేయడం తక్షణమే జరుగుతుంది.

**ఆఫ్‌లైన్ ఫారమ్ ఉపయోగించి ఆటో డెబిట్‌ను డీయాక్టివేట్ చేయండి**

మీరు SBI కార్డ్ వెబ్‌సైట్ నుండి ఆటో డెబిట్ డీయాక్టివేషన్ లెటర్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. మీ పేరు, కార్డ్ నంబర్, మాండేట్ ID వంటి వివరాలను పూరించి, సంతకం చేసి, ఎస్‌బీఐ కార్డ్స్ ప్రాసెసింగ్ చిరునామాకు పంపండి. ఆమోదించబడిన తర్వాత మాండేట్ నిష్క్రియం అవుతుంది.

నెట్ బ్యాంకింగ్ ద్వారా ఎస్‌బీఐ క్రెడిట్ కార్డ్ ఆటో డెబిట్‌ను తొలగించండి:

బ్యాంకింగ్ ఛానల్ స్టాండింగ్ సూచనల ద్వారా ఆటో డెబిట్ సెట్ చేయబడితే, ఇంటర్నెట్ బ్యాంకింగ్‌లోకి లాగిన్ అవ్వండి. స్టాండింగ్ సూచనలు/ NACHకు నావిగేట్ చేయండి. ఎస్‌బీఐ కార్డ్ కోసం యాక్సెస్‌ను రద్దు చేయండి.

**ఆటో డెబిట్ రద్దు చేసిన తర్వాత గుర్తుంచుకోవలసిన విషయాలు**

ఎస్‌బీఐ కార్డ్ డిజిటల్ ఛానెల్‌ల ద్వారా రద్దులు, రియల్ టైమ్‌లో ప్రాసెస్ అవుతాయని గుర్తుంచుకోవడం ముఖ్యం. మీరు మీ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు SMS ద్వారా SR (సర్వీస్ రిక్వెస్ట్) నంబర్, తక్షణ నిర్ధారణను అందుకుంటారు. ఇంకా, ఇంటర్నెట్ బ్యాంకింగ్ లేదా ఆఫ్‌లైన్ ఫారమ్ ద్వారా రద్దు చేస్తే మూడు పని దినాల వరకు అనుమతించండి. మీ స్టాండింగ్ ఇన్‌స్ట్రక్షన్ జాబితాలో స్థితిని ధృవీకరించండి. సందేహం ఉంటే సంబంధిత కస్టమర్ సర్వీస్ బృందంతో మీ సమస్యలను ఎల్లప్పుడూ చర్చించండి.

## హైడ్రోజన్ వాహనాల నంబర్ ప్లేట్ కలర్ ఏంటో తెలుసా?

### ప్రభుత్వం ముసాయిదా నోటిఫికేషన్ జారీ

కేంద్ర ప్రభుత్వం హైడ్రోజన్ ఇంధన వాహనాల కోసం ప్రత్యేక నంబర్ ప్లేట్ వ్యవస్థను ప్రతిపాదించింది. రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ శుక్రవారం ముసాయిదా నోటిఫికేషన్ జారీ చేసి ఈ సమాచారాన్ని అందించింది. ఈ ప్రతిపాదన ప్రకారం, ఇప్పుడు హైడ్రోజన్ వాహనాలను గుర్తించడానికి ప్రత్యేక రంగులతో కూడిన నంబర్ ప్లేట్లను ఉపయోగిస్తారు.

**నంబర్ ప్లేట్ ఎలా ఉండాలి?**

మంత్రిత్వ శాఖ ప్రతిపాదన ప్రకారం.. వాహనం హైడ్రోజన్-శక్తితో నడిచే వాణిజ్య వాహనం అయితే, దాని నంబర్ ప్లేట్ పైభాగం ఆకుపచ్చగా, దిగువ భాగం నీలం రంగులో ఉంటుంది. దానిపై నంబర్లు పసుపు రంగులో రాసి ఉంటాయి. మరోవైపు వాహనం ప్రైవేట్ ఉపయోగం కోసం అయితే నంబర్ ప్లేట్ పైభాగం ఆకుపచ్చగా, దిగువ భాగం నీలం రంగులో ఉంటుంది. ఇది కాకుండా దానిపై నంబర్లు తెలుపు రంగులో రాసి ఉంటాయి. అదే సమయంలో వాహనం అద్దె క్యాబ్ (ఆన్ రెంట్ టాక్సీ) అయితే, నంబర్ ప్లేట్ పై భాగం నలుపు, దిగువ భాగం నీలం రంగులో ఉంటుంది. దానిపై రాసిన సంఖ్యలు పసుపు రంగులో ఉంటాయి. దీని కోసం మంత్రిత్వ శాఖ సూచనలు, అభ్యంతరాలను కోరింది. ఆ తర్వాత దీనిని అమలు చేయవచ్చు.

**హైడ్రోజన్ ఇంధన వాహనాలు అంటే ఏమిటి?**

సాంప్రదాయ పెట్రోల్, డీజిల్‌కు బదులుగా హైడ్రోజన్ వాయువును ఉపయోగించే వాహనాలను హైడ్రోజన్-శక్తితో నడిచే వాహనాలు అంటారు. వీటిని ఇంధన సెల్ ఎలక్ట్రిక్ వాహనాలు (FCEV) అని కూడా అంటారు. ఈ వాహనాలు విద్యుత్తును ఉత్పత్తి చేయడానికి హైడ్రోజన్, ఆక్సిజన్ రసాయన ప్రతిచర్యను ఉపయోగిస్తాయి. ఉద్గారంగా నీటిని మాత్రమే విడుదల చేస్తాయి. దీని అర్థం ఈ వాహనాల వల్ల కలిగే కాలుష్యం దాదాపుగా చాలా తక్కువ.

**భారతదేశంలో హైడ్రోజన్ ఇంధన వాహనాల స్థితి ఏమిటి?**

ప్రస్తుతం భారతదేశంలో హైడ్రోజన్ ఇంధనంతో నడిచే వాహనాల సంఖ్య చాలా తక్కువగా ఉంది. టాటా మోటార్స్, టయోటా వంటి కొన్ని ఎంపిక చేసిన ఆటో కంపెనీలు దీనిపై పైలట్ ప్రాజెక్టులను ప్రారంభించాయి. అదే సమయంలో నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్ కింద 2047 నాటికి క్లీన్ ఎనర్జీతో నడిచే వాహనాలను ప్రోత్సహించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ దశ భారతదేశంలో హైడ్రోజన్ వాహనాలను గుర్తించడం, ట్రాక్ చేయడం సులభతరం చేస్తుంది. నగరంతో సహ ప్రజలు కూడా పెద్ద ఎత్తున కాలుష్యం నుండి ఉపశమనం పొందుతారు.



# రైలు ప్రమాదాలను తగ్గించేందుకు కొత్త టెక్నాలజీ!



భారతీయ రైల్వేలు తన రైలు నియంత్రణ వ్యవస్థను మెరుగుపరుచుకోబోతున్నాయి. ఈ వ్యవస్థ 100 సంవత్సరాలకు పైగా పురాతనమైనది. ఈ రైల్వే నెట్‌వర్క్ ప్రపంచంలో నాల్గవ స్థానంలో ఉంది. ఇప్పుడు దీనిని ఆధునీకరించనున్నారు. ఇది పనితీరు, భద్రతను మెరుగుపరుస్తుంది. ఎకనామిక్ టైమ్స్ ప్రకారం.. రైల్వే బోర్డు ఒక కొత్త ప్రణాళికను రూపొందిస్తోంది. ఇది కార్యకలాపాలు, ట్రాఫిక్ నియంత్రణ కోసం సాంకేతికతను ఉపయోగిస్తుంది. ఇది ప్రమాదాలను తగ్గిస్తుంది. రైళ్ల వేగం పెరుగుతుంది. పని వేగవంతం అవుతుంది. ఈ రోజుల్లో రైల్వే ట్రాఫిక్ చాలా పెరిగింది. అందుకే ఇది అవసరం.

**ఈ మార్గాలపై దృష్టి :**

సరుకు రవాణా కారిడార్లు, హైస్పీడ్, మిశ్రమ ట్రాఫిక్ మార్గాలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తామని సీనియర్ అధికారి తెలిపారు. జపాన్, రష్యా, జర్మనీ, స్విట్జర్లాండ్, ఫ్రాన్స్, స్పెయిన్ రైల్వే వ్యవస్థల నుండి రైల్వే బోర్డు నేర్చుకుంటుంది. కానీ, అక్కడి వ్యవస్థలను నేరుగా ఉపయోగించలేము. ఎందుకంటే భారతదేశంలో రైల్వేల పని చాలా భిన్నంగా ఉంటుంది. ఏదైనా పరిష్కారం భారతదేశానికి అనుగుణంగా ఉండాలని అధికారి చెప్పారు.

**ఈ వ్యవస్థ ఇప్పుడెందుకు..?**

ఇటీవల కొన్ని రైలు ప్రమాదాలు జరిగాయి. రైలు నియంత్రణ వ్యవస్థలో కొన్ని లోపాలు ఉన్నాయని ఇది చూపించింది. అందువల్ల, మెరుగుదలలు చేయడం చాలా ముఖ్యం అయింది. రైల్వే బోర్డు ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ ట్రాఫిక్ నియంత్రణ వ్యవస్థను మెరుగుపరచడానికి సూచనలు ఇస్తుంది.

**కొత్త వ్యవస్థలో ఏం ఉంటుంది?**

కొత్త వ్యవస్థలో ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్ ఉంటుంది. రైలు కార్యకలాపాలకు సంబంధించిన అన్ని విభాగాలు, శాఖలు దీనిలో కలిసి పనిచేస్తాయి. మెరుగైన సాంకేతికతతో, రైలు కదలిక, రూట్ ప్లానింగ్, అత్యవసర నిర్వహణ మెరుగైన రీతిలో చేస్తారు. ప్రస్తుతం చాలా పనులు మాన్యువల్‌గా జరుగుతున్నాయి. దీనివల్ల రైలు కంట్రోలర్లపై చాలా ఒత్తిడి పెరుగుతుంది. పెరుగుతున్న ట్రాఫిక్‌ను వారు నిర్వహించలేకపోతున్నారు. ఇప్పుడు సాంకేతిక పరిజ్ఞానం వాడకంతో వారి పని సులభతరం అవుతుంది.

## మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన రజక శ్రేణులు



సుల్తానాబాద్, జూన్ 28 (నినాదం న్యూస్): నూతన మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్‌ను రజక సంఘం నాయకులు శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. శనివారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో ఆయనను కలుసుకుని శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కా ర్యక్రమంలో రజకసంఘం మండలాధ్యక్షుడు ని ట్టూరి శ్రీనివాస్,పట్టణాధ్యక్షుడు నిట్టూరి రాజేశం, వైస్ ప్రెసిడెంట్ నిట్టూరి అంజయ్య,ప్రధాన కార్య దర్శి దీపక్,కొత్తకొండ శ్రీనివాస్,తోటపల్లి సంతోష్, నిట్టూరి మైసయ్య,నిట్టూరి కృష్ణ,నిట్టూరి శ్రీనివాస్, చాతల శివ,బుత్కూరి శంకర్,నిట్టూరి ఓదెలు త దితరులు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాలకు పెద్ద ఎత్తున కృషి

- మంథని ప్రాంత అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి
- భూములు కోల్పోయే రైతులకు న్యాయమైన పరిహారం అందిస్తాం
- పారిశ్రామిక వాడ ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉపాధి అవకాశాల కల్పన
- మంథని పట్టణంలో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన ఐటీ శాఖ మంత్రి మంత్రి శ్రీధర్ బాబు



.మంథని జూన్ 28 (నినాదం న్యూస్):మంథని ప్రాంతంలో మౌలిక సదుపాయాలకు పెద్ద ఎత్తున కృషి చస్తామని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. శనివారం మంథని పట్టణంలో జిల్లా కలెక్టర్ తో కలిసి ఆయన విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని ప్రాంత అభివృద్ధికి ప్రతి ఒక్కరు తమ వంతు సహకారం అందించాలని కోరారు. మంథని ప్రాంతంలో మౌలిక సదుపాయాల పెద్ద ఎత్తున అభివృద్ధి చేయాలని సీఎం, రోడ్లు భవనాల శాఖ మంత్రి సహకారంతో కృషి చేస్తున్నామని అన్నారు. గోదావరి నది పై మంథని నుంచి శివారం వరకు 125 కోట్లతో చేపట్టిన హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు,162 కోట్ల రూపాయలతో మంథని పట్టణానికి 9.4 కిలోమీటర్ల మేర 4 లైన్ రింగ్ రోడ్డు పనులకు, 22 కోట్లతో 50 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులకు భూమి పూజ చేశామని అన్నారు. హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం, రింగ్ రోడ్డు లో భూములు కోల్పోయే రైతులకు నష్టపరి హారం అందించి అందరికీ న్యాయం చేస్తామని అన్నారు. రింగ్ రోడ్డు వల్ల మంథని, మంచిర్యాల, చెన్నూరు, మహారాష్ట్ర రాకపోకల పెరుగుతాయని బ్రిడ్జి వల్ల వాణిజ్యం పెరుగుతుందని, దీని నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని మంత్రి కోరారు. పట్టణంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఉపయోగపడేలా అన్ని హంగులతో నూతన ఆసుపత్రి నిర్మాణం జరుగుతుందని అన్నారు. న్యాయవాదుల కోరిక మేరకు జ్యుడీషియల్ క్వార్టర్స్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని మంత్రి కలెక్టర్ కు సూచించారు. మంథని ప్రాంతంలో పారిశ్రామిక వాడ ఏర్పాటుకు అవసరమైన భూసేకరణ చేసి పరిశ్రమలు ఆకర్షించి స్థానికంగా యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. మంథని ప్రాంత అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, అభివృద్ధి పనులకు అవరోధాలు సృష్టించవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ. సురేష్, అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచం గర్వించదగ్గ మేధావి పివి

- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దామోదర్ రావు
- పివి జయంతి వేడుకలు



సుల్తానాబాద్, జూన్ 28(నినాదం న్యూస్): ప్రపంచం గర్వించదగ్గ మేధావి మాజీ ప్రధాని కీ.శే. పివి నరసింహరావు అనిబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దన్ నాయక్ దామోదర్ రావు కొనియాడారు.భా రత మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని స్థాని క చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీవీ నరసిం హారావు ఆర్థిక సంస్కరణల సృష్టికర్తగా భారత దేశంలో పేరు భావించారని కరీంనగర్ జిల్లా పేరు నిలబెట్టారని ఆయన చేసిన సేవలను కొనియా డారు. ఈ కార్యక్రమంలో, మినుపాల ప్రకాష్ రావు, , పన్నాల రాములు, బిరుదు కృష్ణ, వేగోళం అబ్బ య్య గౌడ్, చిలుక సతీష్, మేకల పోశం తదితరు లు పాల్గొన్నారు.

## అడ్మిషన్లు పెంచేలా చర్యలు తీసుకోవాలి



మంథని జూన్ 28( నినాదం న్యూస్): కళాశాలలో అడ్మిషన్లు పెంచేలా చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి జిల్లా ఇంటర్ విద్యాధికారి కల్పన సూచించారు. శనివారం మంథని బాలికల జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు కావాల్సిన అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రతి అధ్యాపకులు విద్యార్థుల ఇంటికి వెళ్లి అడ్మిషన్స్ పొందేలా చూడాలన్నారు. ప్రభుత్వ సంస్థల్లో చదివిన వారికి ఇంజనీరింగ్లో ఉచితంగా ప్రవేశం ఉంటుందన్నారు. అనంతరం రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో అధ్యాపకులు, సిబ్బంది పాలొన్నారు.

## కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు సంక్షేమ పథకాలు

- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు



.సుల్తానాబాద్, జూన్ 28(నినాదం న్యూస్): కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు సంక్షేమ పథ కాలు దశలవారీగా అందిస్తున్నామనిపెద్దపల్లి ఎ మ్మెల్యే చింతకుంట విజయ రమణారావు స్పష్టం చేశారు.సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ఎస్వీ ఆర్ గార్డెన్స్ లో సుల్తానాబాద్ మండలం, పట్టణ నికి సంబంధించిన నూతన రేషన్ కార్డ్స్605 మం ది లబ్ధిదారులకు, 33 మంది లబ్ధిదారులకు 33, లక్షల 03 వేల 828 వందల రూపాయల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు 105 మంది లబ్ధి దారులకు 41,37,000/- రూపాయల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను స్థానిక నాయకుల తో కలిసి పంపిణి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ,పది సంవత్సరాలు బి.ఆర్.ఎస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిన రేషన్ కార్డులను మన ప్రజా ప్రభుత్వం అధికారంలోని వచ్చాక కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత ముఖ్యమం త్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా పాలన అనే కా ర్యక్రమంతో పేద ప్రజలకు న్యాయం జరుగుతుం దన్నారు . కొత్త రేషన్ కార్డులకు త్వరలోనే సన్న బియ్యం పంపిణీ చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత నేను శాసనస భ్యుడిగా ఎన్నికైన తర్వాత మన నియోజక వర్గం లో ఎలాంటి తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు చేసి రైతన్నల మొహంలో చిరునవ్వు చూశామని తెలిపారు. మన పెద్దపల్లి నియోజకవర్గంలో వడ్ల బోనస్ ఘనియంగా జమ చేయడం మనకు గర్వ కారణం అని అన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బషీర్, ఎంపీడీఓ దివ్యదర్శన్, జిల్లా గ్రంథాల య సంస్థ చైర్మన్ అంతటి అన్న య్య గౌడ్, మార్కెట్ చైర్మన్ మినిపల ప్రకాష్ రావు, పట్టణ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్, మండల అధ్యక్షులు చిలుక సతీష్, సింగల్ విండో చెర్మన్, శ్రీగిరి శ్రీనివా స్, సాయి ది మహేందర్, బిరుదు కృష్ణ, పన్నాల రాములు, టీ ప్రభాకర్, అమిరిశెట్టి రాజలింగు, మాజీ ప్రజాప్రతినిధులు, సర్పంచ్ లు, ఎంపీటీసీ లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్త లు పలు గ్రామాల ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనానికి పాల్పడ్డ వ్యక్తి అరెస్ట్



.మంథని జూన్ 28 (నినాదం న్యూస్): మంథని పట్టణానికి చెందిన ఇల్లెందుల వెంకటేశ్వర్లు ఇంట్లో దొంగతనానికి పాల్పడ్డ వ్యక్తి నీ అరెస్ట్ చేసినట్టు మంథని సి ఐ రాజు తెలిపారు. శనివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 22 న తాళం వేసి తన కుటుంబ సభ్యులతో కలిసి అతను హైదరాబాద్ వెళ్లగా ఇంటి తాళాలు పగలగొట్టి ఇంట్లో ఉన్న టీవీ, ల్యాప్ టాప్, ట్యాబ్, వెండి వస్తువులు మరియు 20వేల రూపాయలు గుర్తుతెలియని దొంగలు ఎత్తుకెళ్లినారని ఫిర్యాదు చేశారన్నారు. దీంతో మంథని పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేశామన్నారు. ఈ దర్యాప్తు లో మంథని పట్టణానికి చెందిన తిరునహరి రాజనర్సింహస్వామి ఈ దొంగతనానికి పాల్పడ్డట్టు పేర్కొన్నారు. నిందితున్ని అరెస్టు చేసి టీవీ , వెండి వస్తువులను స్వాధీన పరచుకొని రిమాండ్ కు తరలించామన్నారు. కేసును చేదించిన మంథని ఎస్ఐ డి రమేష్ ను, రామగిరి ఏఎస్ఐ స్వామి, కానిస్టేబుళ్లు దుబాసి రమేష్, రాజ్ కుమార్, శివ, అశోక్ లను సిఐ అభినందించారు.

## చికిత్స పొందుతూ వికలాంగుడు మృతి



. మంథని జూన్ 28 (నినాదం న్యూస్): మండల కేంద్రానికి చెందిన ఇనుముల ఓదెలు (50) చికిత్స పొందుతూ శనివా రం మృతి చెందాడు. ఈ నెల 6న ఓదెలు భార్య నిర్మల తో కలసి బేగంపే టకు వెళ్లి తిరుగు ప్రయాణంలో మండ లంలోని కాసర్లగడ్డ వద్ద తన మూడు చక్రాల బ్యాటరీ బండి అదుపు తప్పి కింద పడడంతో భార్య-భర్తలు ఇద్దరు తీవ్రం గా గాయపడ్డారు. వెంటనే స్థానికులు వరంగల్లోని ఏంజీఎం ఆసుపత్రికి తరలించినప్పటికీ చికిత్స పొందుతూ ఓదెలు మృతి చెందాడు. వారం రోజులు చికిత్స పొందిన అనంతరం నిర్మల డీచార్జ్ అయింది. కాగా మృతునికి కుమార్, శ్రావణ్ ఇద్దరు కుమారులు ఉన్నారు.

## ఆనిసాకు చిక్కిన అవినీతి ఉద్యోగులు

- సుల్తానాబాద్ మున్సిపాలిటీలో ఏసీబీ వల
- ఇంటి నెంబర్ కొరకు రూ.10 వేలు డిమాండ్
- లంచం తీసుకుంటుండగా ఇద్దరు అరెస్ట్
- నిత్యం దాడులు జరుగుతున్న చలనం లేని ఉద్యోగులు



.సుల్తానాబాద్, జూన్ 28 (నినాదం న్యూస్): సుల్తానాబాద్ మండల కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలోఇద్దరు ఉద్యోగులు లంచంతీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడటం కలకలంలేపింది.పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ఏసీబీ అధికారులు నిత్యం ప్రభుత్వ కార్యాలయ ల్లో దాడులునిర్వహిస్తున్న కొందరి ఉద్యోగుల్లో మా త్రం ఎలాంటి చలనం లేకుండా పోయింది. లక్షల్లో జీతాలు వస్తున్న అక్రమ సంపాదన ధ్యేయంగా వి విధ పనుల నిమిత్తం కార్యాలయాలకు వస్తున్న బాధితులను పట్టిపీడిస్తున్నారు.శనివారం సుల్తా నాబాద్ మున్సిపల్ పట్టణ పరిధిలో ఆర్నకొండ ప్రసాద్ ( రాజు) అనే వ్యక్తి తన ఇంటి నెంబర్ మం జూరుకై ఏడాది నుండి సుల్తా నాబాద్ మున్సిపల్ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణాలు చేస్తూ ఉన్నా డు. సదరు బాధితుడు అవసరాన్ని ఆసరాగా చే సుకుని సుల్తానాబాద్ మున్సిపల్ లో ఇన్చార్జిగా ఆర్ ఐ విధులు నిర్వహిస్తున్న వినోద్, బిల్ కలెక్టర్ నాంపల్లి విజయ్బాధితుడి వద్ద డబ్బులు డి మాం డ్ చేయడం మొదలుపెట్టారు. ఆర్ ఐ వినోద్ బిల్ కలెక్టర్ విజయ్ చేష్టలకు విసిగి వేసారి పోయిన ప్రసాద్ ఎసిబినిఆశ్రయించాడు. ఆర్ ఐ వినోద్ ,బిల్ విజయ్ ఇద్దరూ పూసాల రోడ్ లో గల ప్రసా ద్ ఫోటోషాప్ లో ప్రసాద్ వద్ద నుండి 5వేలు రూపాయల డబ్బులు తీసుకుంటుండగా ఏసీబీ అధి కారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఏసీబీ డిఎస్పి విజయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం బాధితుడు ప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మున్సిపల్ ఉద్యోగులు వినోద్,విజయ్ లను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకోవడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కార్యాలయాలకు పని మీద వచ్చే బాధితులను లంచాలకే ఎవ రు పీడించిన కఠిన చర్యలు తప్పవని ఏసీబీ డిఎస్పి విజయ్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో పలువురు ఏసీబీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంధకారంలో గ్రంథాలయం

- విద్యుత్ సరఫరాతో పాటు కనీస సదుపాయాలు కరువు
- నిర్వాహకులు లేక తరచూ మూసివేత పాఠకుల అవస్థలు
- విజ్ఞాన కేంద్రాలుగా మారాలంటే గ్రంథాలయాల ముఖ చిత్రాలు మారాలి
- ప్రజా సంఘాల నాయకుల డిమాండ్



.మంథని టౌన్ జూన్ 27 ( నినాదం న్యూస్ ): నిరుద్యోగులు,పోటీ పరీక్షల అభ్యర్థులు, విద్యార్థులకు విజ్ఞానాన్ని పంచాల్సిన గ్రంథాలయాలు అంధకారం లో కొట్టుమిట్టాడు తున్నాయని ప్రజా సంఘాల నాయకులు అన్నారు. శుక్రవారం మంథని పట్టణంలో శిధిలావస్థలో చీకటి గదులతో దీనస్థితిలో ఉన్న గ్రంథాలయాన్ని వ్యవసాయకార్మిక సంఘం, డివైఎఫ్ఐ సంఘాల నాయకులు సందర్శించారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే నిరుద్యోగులను సమస్య లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నా యకులు మాట్లాడుతూ మంథనిలో ఉన్న గ్రంథా లయం మూల గట్టున శిధిలావస్థలో కొట్టుమిట్టాడు తున్నదని మంచినీటిసమస్య ,మూత్రశాలలు, మరుగుదొడ్లు,లేక పాఠకులకు తీవ్రంగాఇబ్బందు లనుఎదురుకుంటున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే నిరుద్యోగులకు చదువుకోవ దానికి పాఠ్య పుస్తకాలు గానీ మెటీరియల్ గాని గ్రంథాల యంలోలేకపోవడంశోచనీయమని అన్నారు.శాశ్వత అసిస్టెంట్ లైబ్రరీ యన్ లేకపోవడంతో ఇంచార్జ్ నీ నియమించడంతో వారానికి రెండు రోజులు వచ్చి వెళు తుండడంతో పర్యవేక్షణ లోపించి తరచూ మూసివేయ డంతో పాఠకులు తీవ్ర అవస్థలు పడుతున్నారని అన్నారు. కార్యాలయం లోపల పిచ్చి మొక్కలు ఏపుగా పెరగడం వలన పాములు,,విషపురుగులు, క్రిమి కీటకాలతో ప్రమాదం పొంచి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు..మంథనీని విజ్ఞాన కేంద్రాలుగా మార్చాలంటే మొదట ప్రజలకు జ్ఞానాన్ని అందించే గ్రంథాలయాల ముఖచిత్రాన్ని మార్చాలని డిమాండ్ చేశారు. గ్రంథాలయాల చైర్మన్ లను నియమిస్తారు కానీ ఖాళీ పోస్టులు మాత్రం భర్తీ చేయరా...? అని ప్రశ్నించారు. పోటీ పరీక్షల కొరకు మెటీరియల్స్ కొనుక్కునే ఆర్థిక స్తోమత లేని నిరుపేద విద్యార్థులకు గ్రంథాలయంలో అన్ని రకాల పోటీ పరీక్షలకు కావలసిన మెటీరియల్స్ అందుబాటులో ఉంచాలని కోరారు. మంథని మునిసిపాలిటీగా విస్తరించడం వల్ల ఇక్కడ గ్రంథాలయం కొనసాగించడం ఏ కోశానా అనువుకాదని, భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచు కొని ఇక్కడున్న గ్రంథాల యాన్ని మంథని కాలేజ్ గ్రౌండ్ లోకి మార్చాలని కోరారు. కాలేజీకి గ్రౌండ్ కు వచ్చేటు వంటి వాకర్స్, సీనియర్ సిటిజనులకు,విద్యార్థులు,నిరుద్యోగులు, యువకులు, ఇతర గ్రామాల నుండి వచ్చే ప్రజానికానికి ఇక్కడ గ్రంథాల యాన్ని ఏర్పాటు చేస్తే అందరికీ అందుబాటులో ఉంటుందని తెలిపారు.ఖాళీగా ఉన్న అసిస్టెంట్ లైబ్రేరియన్ పోస్టును భర్తీ చేసి చీకటిమయంలో కొనసాగుతున్న గ్రంథాలయాన్ని కాలేజీ గ్రౌండ్ లోకి మార్చివెలుగులోకి తీసుకురావాలని ఈసందర్భంగా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గొర్రెంకల సురేష్ , వ్యకాస జిల్లా నాయకులు బావు, రవి, విరుగురాల ప్రసాద్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్య కళాశాలలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు




.ఆసిఫాబాద్ ,జూన్ 28 (నినాదం న్యూస్): ప్రభుత్వ వైద్య కళాశాలలో విద్యార్థులకు మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర ఆరోగ్య శాఖ అడిషనల్ సెక్రటరీ అయేషా మస్రత్ ఖమ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రానికి సమీపంలోని అంకుశాపూర్ లో గల ప్రభుత్వ వైద్య కళాశాలను జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే తో కలిసి సందర్శించి కళాశాలలోని గదులు, తరగతి గదులు పరిశీలన జరిపి విద్యార్థులతో మాట్లాడి సౌకర్యాలు, విద్యా బోధన వివరాలను తెలుసుకున్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆరోగ్య శాఖ అడిషనల్ సెక్రటరీ మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తి స్థాయిలో వసతులు కల్పిస్తున్నామని, త్వరలో వైద్య కళాశాలలో బోధన కొరకు ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లను నియమిస్తామని, ఒప్పంద పద్ధతిలో ల్యాబ్ టెక్నీషియన్ ఇతర సిబ్బందిని నియమించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రి, వైద్య కళాశాల భవన పనులు దాదాపుగా పూర్తి కావస్తున్నాయని, విద్యార్థులకు త్వరలో వసతి గృహాల నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమం, ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారిస్తూ వైద్య రంగాన్ని బలోపేతం చేసే దిశగా కృషి చేస్తుందని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలకు అనుబంధంగా నర్సింగ్ కళాశాల భవనం పూర్తి చేస ఒకే ప్రాంతంలో ఉండే విధంగా వైద్య విద్యార్థుల వసతి కొరకు వసతి గృహాన్ని త్వరలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వసతుల కల్పనకు కృషి చేస్తామని తెలిపారు.అనంతరం జిల్లా కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి దయాలసిస్ కేంద్రం, ఇంటెన్సివ్ కేర్ యూనిట్ గదులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే వారికి నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, అందుబాటులో ఉంటూ ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ఆసుపత్రిలోని నిర్మాణంలో ఉన్న భవనాల గదుల నిర్మాణ పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ శ్రీలక్ష్మి, ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు, వైద్యులు, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేపట్టాలి



.ఆసిఫాబాద్ ,జూన్ 28 (నినాదం న్యూస్): చింతలమానేపల్లి మండలంలోని ఖర్జెల్లి నుండి గూడెం వరకు ఉన్న రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని మండల మాజీ ప్రజా ప్రతినిధులు, ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అనుచరులు డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. గతంలో కొందరు నాయకులు రోడ్డుకు మరమ్మత్తుల పేరిట లక్షలు వెచ్చించి సమాధానం చేస్తే చిన్నపాటి వర్షానికి పూర్తిగా బురదమయం అయిందని ఎద్దేవా చేశారు. ప్రస్తుతం ప్రజా ప్రతినిధులుగా ఉన్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ఇతర నాయకులు, అధికారులు స్పందించకపోతే వారం రోజుల తర్వాత మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సహాయంతో తామే ఈ రోడ్డుకు మరమ్మతులు చేస్తామని తెలిపారు. ఈ రోడ్డు గుండా నిత్యం వందల సంఖ్యలో వాహనాలు వెళ్తూ వస్తుంటాయని పూర్తిగా బురదమయం కావడంతో వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో వారికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని సందర్భంగా ఈ సందర్భంగా హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దుబ్బుల వెంకయ్య, మాజీ కో ఆప్షన్ మెంబెర్ నాజీమ్ హుస్సేన్, మాజీ సర్పంచ్ డోకే రాజన్న, మాజీ ఎంపీటీసీలు జాబరి రాజన్న, డోకే నారాయణ, రామగోని నీలాగౌడ్, డోకే శీను, ఫణిందర్, శంకర్, సాగర్, విగ్నేష్, రౌతు దేవాజీ, బోరె చిన్నన్న తదితరులు పాల్గొన్నారు.

## కాగజ్ నగర్‌లో పోలీసుల కార్డెన్ సెర్చ్



.కాగజ్ నగర్ నినాదం న్యూస్ 28 : కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని సుభాష్ కాలనీ తైబా నగర్ అశోక్ కాలనీ రైల్వే స్టేషన్ ఏరియాలలో ఉదయం పోలీసుల ఆధ్వర్యంలో కార్డెన్ సర్చ్ నిర్వహించారు సరైన పత్రాలు లేని ద్విచక్ర వాహనాలు ఆటోలను మహారాష్ట్రకు చెందిన దేశి మద్యం బాటాలను స్వాధీనం చేసుకొన్నారు. పోలీసులు మాట్లాడుతూ ఏరియాలలో ఎవరైనా అనుమానాస్పదంగా కొత్త వ్యక్తులు కనపడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని వార్డు ప్రజలకు వారు సూచించారు యువత మత్తు పదార్థాలకు బానిస కా వద్దన్నారు చట్ట విరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పదని పోలీసులు పలు సూచనలు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాగజ్ నగర్ డిఎస్పి రామానుజం పట్టణ సీఐ ప్రేమ్ కుమార్ రూరల్ సీఐ శ్రీనివాస్ ఎస్సైలు సుధాకర్ సురేష్ సందీప్ సాగర్ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు



## అపోలో ఫార్మసీలో ఉద్యోగ అవకాశాలు

.మంచిర్యాల ప్రతినిధి, జూన్ 28(నినాదం న్యూస్): జిల్లా కేంద్రంలోని మిమ్స్ డిగ్రీ కళాశాలలో జిల్లా నిరుద్యోగ యువత కొరకు ఈ నెల 30 తేదీన ఉదయం 10:30 గంటలకు మినీ జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి రవికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. అపోలో ఫార్మసీ సంస్థ నందు 40 ఫార్మసిస్ట్, 20 ట్రైనీ ఫార్మసిస్ట్, 30 ఫార్మా అసిస్టెంట్, 10 రిటైల్ ట్రైనీ అసోసియేట్స్. పోస్టులకు గాను హైదరాబాద్/మంచిర్యాల ప్రాంతాలలో పని చేసేందుకు ఎస్. ఎస్. సి./ఇంటర్/డి. ఫార్మసీ/బి. ఫార్మసీ/డిగ్రీ. అర్హత కలిగిన 18 నుండి 35 సంవత్సరాల వయసు గల పురుష అభ్యర్థులు సకాలంలో మినీ జాబ్ మేళాకు హాజరు కావాలని తెలిపారు. వివరాలకు 8247656356, 9121171671, 9110368501 నెంబర్లలో సంప్రదించాలని, ఈ అవకాశాన్ని ఆసక్తి అర్హత గల అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## వైద్య విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

**-రాష్ట్ర ఆరోగ్యశాఖ డైరెక్టర్ అయేషా మస్రత్ ఖానం**

.మంచిర్యాల ప్రతినిధి, జూన్ 28(నినాదం న్యూస్): ప్రభుత్వ వైద్య కళాశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలనీ రాష్ట్ర ఆరోగ్యశాఖ డైరెక్టర్ అయేషా మస్రత్ ఖానం అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి హరీష్ రాజ్, ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు హరిశ్చంద్రారెడ్డి, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ సులేమాన్, టి.జి.ఎం.ఐ.డి.సి. ఈ.ఈ. నరసింహ రావు లతో సమీక్ష నిర్వహించారు.మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రభుత్వ వైద్య కళాశాలలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభు త్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రభుత్వ వైద్య కళాశాలలో పూర్తి స్థాయిలో వసతులు కల్పించాలని, త్వరలో విద్యాబోధన కొరకు ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్ల పోస్టుల భర్తీకి చర్యలు తీసుకుంటామన్నారు.

## చట్టబద్ధంగా దత్తత తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, జూన్ 28 (నినాదం న్యూస్) :** మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ కు చెందిన రెండు కుటుంబాల్లోని పిల్లలు లేని వారు వారి బంధువులు, రక్తసంబంధీకుల నుండి చట్టబద్ధమైన దత్తత తీసుకున్నారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి దత్తత ఉత్తర్వులను దత్తత తల్లిదండ్రులకు అందజేశారు. కలెక్టర్ కార్యాలయంలో శనివారం జరిగిన ఈ దత్తత కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,పిల్లలు లేని దంపతులు చట్టబద్ధమైన దత్తత తీసుకోవాలని అన్నారు. బంధువులు రక్తసంబంధీకుల నుండి దత్తత తీసుకోదలిస్తే జిల్లా పరిషత్ కార్యాలయం లోని జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం కరీంనగర్ లో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, డిసిపిఓ పర్వీన్, ఎల్.సి.పి.ఓ రాజు పాల్గొన్నారు.

## విద్యా వ్యవస్థ బలోపేతానికి సర్కారు కృషి

### కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా విద్యాబోధనకు చర్యలు

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం) :** రాష్ట్ర వ్యాప్తంగా విద్యా వ్యవస్థను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శనివారం టేకుమట్ల మండలం కస్తూరి భా గాంధీ గురుకుల పాఠశాలలో 2.30 కోట్ల తో నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదులు, ప్రయోగ శాల భవనాలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి తో కలిసి ఆయన ప్రారంబించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యారంగాన్ని పటిష్టం చేసేలా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని విద్యాశాఖను తన దగ్గరే పెట్టుకొని విద్యాశాఖ అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ అధికారంలోకి వచ్చిన సంవత్సరన్నర కాలంలోనే ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను భర్తీ చేయడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులో గవర్నమెంట్ పాఠశాలలో సీట్లు కోసం రికమెండ్ చేసే రోజులు రాబోతున్నాయని అన్నారు. గురుకులాల నుండి పాఠశాలలకు బస్సులు ఏర్పాటు చేసి విద్యార్థులను తరలించే రోజులు త్వరలో వస్తాయన్నారు. విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో మెరుగైన విద్యా బోధన అందించేందుకు నియోజకవర్గంలో ఘనపురం మండలం గాంధీ నగర్ గుట్ట వద్ద 30 కోట్ల తో ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషన్ స్కూల్ క్యాంప్లెక్స్ ను నిర్మించబోతున్నామని తెలిపారు. ఎస్ డి ఎఫ్ నిధుల నుండి ఇప్పటి వరకు పాఠశాలలకు 7 కోట్లు వరకు కేటాయించడం జరిగిందని, ప్రభుత్వ గురుకుల పాఠశాలలులో విద్యార్థుల కు వేడి నీళ్లు కొరకు గీజర్లు , దుప్పట్లు అందించామని త్వరలో గురుకులాల్లో కావలసిన బెడ్లు, ఇతర సౌకర్యాలు కల్పిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. విద్యార్థులు చక్కగా చదువుకొని తమ లక్ష్యాలను చేరుకోవాలని ప్రభుత్వ పాఠశాలలలో చదివిన విద్యార్థులు ఎందులో తక్కువ కాదని నిరూపించాలని ఆయన ఆకాంక్షించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ భూపాలపల్లి కలెక్టర్ గా విధులలో చేరిన సంవత్సర కాలంలో విద్యా, వైద్యం పై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని, జిల్లాలో ప్రతి రోజు ఎక్కడో ఒక చోట మండల ప్రత్యేక అధికారులు, జిల్లా కలెక్టర్ సైతం గురుకుల పాఠశాల ల్లో తనిఖీలు చేపడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యా, భోజనం అందిస్తున్నామని తెలిపారు. ఉపాధ్యాయులు అడిగిన మేరకు పాఠశాలలో ప్రహరీ గోడ నిర్మాణానికి, చేతిపంపు, డయాస్ నిర్మాణానికి నిధులు విడుదల చేస్తామని తెలిపారు. జిల్లాలోని అన్ని గురుకుల పాఠశాలల ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి గురుకుల పాఠశాలలో కావలసిన అన్ని వసతులు కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిసిడిఓ శైలిజ, తహసీల్దార్ విజయ లక్ష్మి, ఎంపీడీవో అనిత, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్న కాళేశ్వరం పనుల్లో వేగం పెంచాలే...

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం) :** చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. శనివారం ఐడిఓసీ కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాల్‌లో చిన్న కాళేశ్వరం పనులు ప్రగతిపై ఇరిగేషన్, ఫారెస్ట్, రెవెన్యూ శాఖల అధికారులతో పాటు మెగా కంపెనీ ప్రతినిధులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మాణం చేపట్టిన చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ పనులలో వేగం పెంచాలని తెలిపారు. ఆధునీకరణలో ఉన్న చెరువుల, కాలువల పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. పంపు హౌస్ పనులను సైతం వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. భూ సేకరణ సమస్యలు ఉన్న గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి గ్రామస్థులతో తీర్మానం చేయించాలని, భూసేకరణ పూర్తి అయిన గ్రామాలలో పనులను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. సోమవారం నుండి ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు గ్రామాలలో క్షేత్ర స్థాయిలో పర్యటించి పనులలో పురోగతిని పరిశీలించి నివేదిక అందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డిఎఫ్ఓ నవీన్ రెడ్డి, ఇరిగేషన్ ఈ.ఈ సూర్య ప్రకాష్, మెగా కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో..

# మరిన్ని అద్భుతమైన వైద్యసేవలు అందించాలి

### కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్లగొండ ప్రతినిధి జూన్ 28 ( నినాదం న్యూస్) :** వైద్య వృత్తిలో పేద ప్రజలకు వైద్య సేవలందించడం అభినంద నీయమని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ముఖ్యం గా ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా పేద ప్రజలకు ఉచితం గా వైద్య సేవలు అందించడమే కాకుండా, గాంధీ, ఉస్మానియా ఆస్పత్రులకు ధీటుగా నల్గొండ జిల్లా ప్రభుత్వ వైద్య కళా శాల సహకారంతో ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి డాక్టట్లు అరుదైన శస్త్ర చికిత్సలు చేయడం పట్ల ఆమె ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి డాక్టర్ల ను అభినందించారు. ప్రజలకు వైద్య సేవలు అందించడం డాక్టర్ల బాధ్యత అయినప్పటికీ వారు చేస్తున్న సేవలు అమోఘమని, అందు కుగాను వారికి శుభాకాంక్షలు తెలియజేశా రు. ఇటీవల ప్రభుత్వ ప్రధానాస్పత్రిలో ఒక డాక్టర్ల బృందం మోకాలు మార్పిడి శస్త్ర చికి త్సను విజయవంతంగా, నిర్వహించగా మరో డాక్టర్ల బృందం 60 సంవత్సరాల వయసు కలిగిన మహిళకు శస్త్ర చికిత్స నిర్వహించి సుమారు 6 కిలోల కణతిని తొలగించడం జరిగింది. ఇందుకుగాను శనివారం జిల్లా కలెక్టర్ ప్రభుత్వ వైద్య కళాశాలలోని ఆడిటో రియంలో అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించి న డాక్టర్ల బృందంలోని డాక్టర్లు శ్రీకాంత్, నిఖిత, దివ్య, అనస్తేసియా డాక్టర్లు డాక్టర్ బద్రి నారాయ ణ, పరమేశ్వరి, సుధ, గిరిలను శాలువా, జ్ఞాపికలతో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ ప్రభుత్వ వైద్య కళాశాలకు అనుబంధంగా ఉన్న ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి రెండింటిని పటిష్టం చేస్తూ ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలను అందించేం దుకు రాష్ట్ర ప్రభు త్వం అన్నీ సౌకర్యాలు కల్పిస్తున్నదని తెలిపా రు. విద్యార్థుల కోరిక మేరకు ప్రభుత్వ వైద్య కళాశాలలో జిమ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. విద్యార్థులు ఎలాంటి చెడు వ్యసనాలకు లోను కాకుండా వృద్ధిలోకి రావాలన్నారు. సహాయ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ నగేష్ మాట్లాడుతూ నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి వైద్యులకు, అలాగే నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాల బోధన, బోధనేతర సిబ్బందికి జిల్లా కలెక్టర్ అందిస్తున్న ప్రోత్సా హానికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాలలో సీనియర్ ఫ్యాకల్టీతో పాటు, అన్ని రకాల సౌకర్యాలు, వైద్యపరమైన జాగ్రత్తలు, సేవలు అన్ని బాగున్నాయని, అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించి మహిళ కడుపులో నుంచి 6 కిలోల కణతిని తొలగించిన డాక్టర్ల బృంధాన్ని ఆయ న అభినందించారు.శస్త్ర చికిత్స నిర్వహిం చిన డాక్టర్లు శ్రీకాంత్,అనస్తేసియా డాక్టర్ బద్రి నారాయణలు మాట్లాడుతూ శస్త్ర నిర్వహించిన రోగి వివరాలు, సహక రించిన డాక్టర్లు,అనస్తేసియా బృందం తదితర వివరాలను వెల్లడించారు. అంతకుముందు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ గదిలో నిర్వహించిన ప్రభుత్వ వైద్య కళాశాల మాని టరింగ్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఏర్పాటుచేసే మౌలిక సదుపాయాలు, అకాడ మిక్ సౌకర్యాలు, భవనాలు, లెక్చర్ హాల్స్, లైబ్రరీ, లేబరేటరీ, విద్యార్థుల సంక్షేమం, హాస్టల్ తదితర విషయాలపై సమీక్షించారు. ప్రస్తుతం ఉన్న సౌకర్యాలు కాకుండా అత్య వసరమైన వాటికి ప్రతిపాదనలు రూపొం దించి ప్రభుత్వానికి పంపించేందుకు సిద్ధం చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

అనంతరం జిల్లా కలెక్టర్ వైద్య కళాశా లలో నూతనంగా నిర్మించిన మ్యూజియం, ఇండోర్ గేమ్స్ హాల్, డిస్సెక్షన్ హాల్, డైనింగ్ హాల్‌లను పరిశీలించారు. ఆ తర్వాత మెడికల్ కళాశాల పక్కనే ఉన్న స్థలంలో నర్సింగ్ కళాశాల నిర్మాణానికై స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆ పక్కనే ఉన్న ఎస్ఎల్బీసీ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ను తనిఖీ చేసి తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులకు చాక్లెట్లను పంపిణీ చేశారు .ఈ సందర్భంగా బాగా చదువుకోవాలని విద్యార్థులను ఆశీర్వదించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో నిర్మాణంలో ఉన్న టీచింగ్ హాస్పిటల్ నిర్మాణాన్ని తనిఖీ చేసి త్వరితగతిన పనులు పూర్తి చేయా లని, సాధ్యమైనంత త్వరగా ఈ భవనాన్ని అందుబాటు లోకి తీసుకువచేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర మెడికల్ ఎడ్యుకేషన్ సహాయ డైరెక్టర్ డాక్టర్ నగేష్‌తో పాటు, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ శ్రీవాని, ప్రభుత్వ ప్రధానాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అరుణకుమారి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్, డిసిహెచ్ఎస్ మాతృనాయక్, ప్రభుత్వ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపల్స్ వినీల రాణి, రామచంద్ర, టిఎస్ ఎంఐడిసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అజీజ్, డాక్టర్లు వందన, స్వరూప రాణి, తదితరులు పాల్గొన్నారు.

## కేసరి ఆస్పత్రిని సీజ్ చేసిన వైద్య అధికారులు

### చట్ట విరుద్ధంగా క్లినిక్‌లు నిర్వహిస్తే కఠిన చర్యలు

### మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్యశాఖ అధికారి ఉమాగౌరీ




**మేడ్చల్ మల్కాజిగిరి, జూన్ 28 (నినాదం న్యూస్) :** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర గ్రామంలోని కేసరి హాస్పిటల్ నిర్వహణలో తీవ్రమైన అవకతవకలు జరుగుతున్నాయని, ముగ్గురు డాక్టర్లు పారామెడికల్ సిబ్బందితో నమోదు అయిన ఈ హాస్పిటల్ పేరుతోనే అదే డాక్టర్లు సిబ్బంది వివరాలను వాడుతూ నాగారం ప్రాంతంలో రెండు క్లినిక్స్ కీసరలో మరో పోలీ క్లినిక్ కూడా నడుపుతున్నట్టు వైద్య అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో జిల్లా వైద్య ఆరోగ్యాధికారి డాక్టర్ సి ఉమా గౌరీ ఆధ్వర్యంలో కేసరి హాస్పిటల్ ను శనివారం తనిఖీ నిర్వహించగా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం అనేక నిబంధనల ఉల్లంఘనలు బయటపడ్డాయని చెప్పారు. దీనిపై షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు డాక్టర్ ఉమా గౌరీ తెలిపారు. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్, పిపిసి పిఎన్ డిటి యాక్ట్ లేదా ఎమ్ టిపి యాక్ట్ ఉల్లంఘిస్తూ నడుపబడుతున్న హాస్పిటల్స్, క్లినిక్స్, ల్యాబ్స్ డయగ్నొస్టిక్ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు అని ఆమె అన్నారు.

NINADAM CINEMA

## విజ్జూ.. నిన్ను గర్వపడేలా చేస్తా..

### మైసాపై నటి రష్మిక ఆసక్తిక పోస్ట్


విజయ్ దేవరకొండతో రష్మిక డేటింగ్ అంటూ కొన్నేళ్లుగా రూమర్లు వస్తున్నా వీరు మాత్రం స్పందించ ట్లేదు. ఎప్పటికప్పుడు అడ్డంగా దొరికిపోతూనే ఉన్నారు. తాజాగా రష్మిక చేసిన పోస్టు వీరిద్దరి డేటింగ్‌ను కన్ఫర్మ్ చేసేలా ఉంది. రష్మిక తన మైసా సినిమాను అనౌన్స్ చేసిన విషయం తెలిసిందే. ఈ మూవీకి స్టార్ హీరోలు విషెస్ చెబుతున్నారు. తాజాగా విజయ్ దేవరకొండ కూడా ఆమెకు కంగ్రాట్స్ చెబుతూ విషెస్ చెప్పారు. ఇది అద్భుతంగా ఉంటుంది అని ఇన్ స్టా స్టోరీలో పోస్ట్ చేశాడు. దానికి రష్మిక విజయ్ దేవరకొండను ఉద్దేశిస్తూ రిప్లై ఇచ్చింది. 'విజ్జూ ఈ సినిమాతో నిన్ను గర్వపడేలా చేస్తానని మాటిస్తున్నా' అంటూ లవ్ ఎమోజీతో రిప్లై ఇచ్చింది. ఆమె చేసిన ఈ పోస్టు కాస్త వైరల్ అవుతోంది. విజయ్ దేవరకొండను విజ్జూ అంటూ పిలవడం అందరికీ ఆశ్చర్యంగా అనిపిస్తోంది. ఆమె పోస్టు చూసిన వారందరికీ.. ఆమె విజయ్‌ను లవ్ చేస్తోందని కన్ఫర్మ్ చేసినట్టే అంటున్నారు. విజయ్ గర్వపడేలా చేయాల్సిన అవసరం ఆమెకు ఏముంది. వీరిద్దరి మధ్య ఏదో ఉంటేనే కదా ఇలాంటి రిప్లై ఇస్తుంది అని అంటున్నారు. ఏదేమైనా రష్మిక, విజయ్ తమ రిలేషన్ ను ప్రకటించకుండా.. చేయాల్సినవన్నీ చేసేస్తున్నారు. ప్రస్తుతం రష్మిక వరుస సినిమాలతో బిజీగా ఉంది. ఇలాంటి టైమ్‌లో లేడీ ఓరియెంటెడ్ సినిమాను చేయడం అందరికీ ఆశ్చర్యంగా అనిపిస్తోంది. ఈ సినిమాలో వయోలెంటిక్ పాత్రలో రష్మిక నటిస్తున్నట్టు తెలుస్తోంది.



## తమ్ముడు చిత్రానికి ఎ సర్టిఫికెట్



టాలీవుడ్ నటుడు నితిన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం తమ్ముడు వకీల్ సాబ్ ఫేమ్ వేణు శ్రీరామ్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. కన్నడ నటి సప్తమి గౌడ కథానాయికగా నటిస్తుంది. ఈ చిత్రాన్ని జూలై 4న విడుదల చేయనున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటున్నారు మేకర్స్. ఇప్పటికే ట్రైలర్‌ను విడుదల చేయగా.. ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా సెన్సార్ కంప్లీట్ చేసుకుంది. సెన్సార్ బోర్డు ఈ సినిమాకు ఏ సర్టిఫికెట్‌ను అందించింది. ఈ విషయాన్ని చిత్రయూనిట్ సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. ఈ సినిమాలో లయ, స్వశిక, వర్ష బొల్లమ్మ, సౌరభ్ సచ్‌దేవా కీలక పాత్రల్లో కనిపించనున్నారు. శ్రీ వెంకటేశ్వర బ్యానర్‌పై దిల్ రాజు నిర్మించిన ఈ చిత్రానికి అజనీష్ లోక్‌నాథ్ సంగీతం అందించారు.



## హరిహరవీరమల్లు ఆలస్యం.. అభిమానుల్లో అసహనం


పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా, నిధి అగర్వాల్ హీరోయిన్‌గా, క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'హరిహర వీరమల్లు'. ఈ చిత్రంపై అభిమానులు ఏ స్థాయిలో ఆశలు పెట్టుకున్నారో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. కానీ ఆ అంచనాలకు మేకర్స్ అనుగుణంగా స్పందించకపోవడంపై అభి మానుల్లో అసంతృప్తి పెరిగిపోతోంది. ఇప్పటికే షూటింగ్ పూర్తి అయినప్పటికీ, చిత్ర బృందం నుంచి సరైన అప్డేట్స్ లేకపోవడం అభిమానులకు తీవ్ర నిరాశ కలిగి స్తోంది. ముఖ్యంగా, ఈ వారం ట్రైలర్‌కు సంబంధించి అప్డేట్ వస్తుందని ప్రకటించినప్పటికీ, ఇప్పటివరకు విడుదల కాలేదు. దీంతొ చిత్రబృందం సోషల్ మీడియా వేదికగా కూడా ప్రమోషన్ పరంగా ఏమీ చేయక పోవడాన్ని అభిమానులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. సినిమా రిలీజ్‌ను మళ్లీ మళ్లీ వాయిదా వేయడమే కాదు, ఇప్పుడు ట్రైలర్ అప్డేట్స్ విషయంలో కూడా అజాగ్రత్తగా వ్యవహరించడం అభిమానులకు నిజమైన 'వరస్ట్ ఎక్స్పీరియన్స్'గా మారుతోంది.

## హిట్ టాక్‌లో కన్నప్ప మూవీ...

మంచు విష్ణు హీరోగా నటించిన కన్నప్ప సినిమా ఎట్టకేలకు నిన్న ప్రేక్షకుల ముందుకు వచ్చేసింది. కొన్నిసార్లు వాయిదా పడిన ఈ సినిమా శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి పాజిటివ్ టాక్ సంపాదించింది. సినిమా బాలేదని అనే వాళ్లు ఉన్నా సరే, ఎక్కువ శాతం మాత్రం సినిమా బాగుందని అంటున్నారు. అయితే ఈ సినిమా టీం మాత్రం ఒక ఆసక్తికరమైన పోస్టర్ రిలీజ్ చేయడం చర్చకు తావిస్తోంది. నిజానికి ఈ సినిమా ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ప్రేక్షకులు కూడా థియేటర్లకు వెళ్లి చూడాలనుకుంటున్నారు. చాలామంది చూస్తున్నారు. అయితే ఏకంగా మొదటి రోజే ఇండస్ట్రీ హిట్ కన్నప్ప అంటూ పోస్టర్ రిలీజ్ చేయడంతో ఒక్క రోజులోనే ఇండస్ట్రీ హిట్ స్టేటస్ సాధించిన ఘనత ఈ సినిమాకే దక్కుతుంది అంటూ సోషల్ మీడియాలో కొందరు ట్రోల్ చేస్తున్నారు. ఇండస్ట్రీలో అప్పటివరకు ఉన్న హిట్ సినిమా రికార్డులను ఈ సినిమా తిరగరాసి అత్యధిక కలెక్షన్లు రాబడితే దాన్ని ఇండస్ట్రీ హిట్ అని అభివర్ణిస్తారు. కానీ మంచు విష్ణు సినిమా టీం ఏమని ఆలోచించిందో తెలియదు, కానీ ఏకంగా రెండవ రోజు ఇలా రికార్డు స్థాయిలో ఇండస్ట్రీ హిట్ పోస్టర్ రిలీజ్ చేయడం చర్చకు తావిస్తోంది.

## పూర్తిస్థాయి దర్శకత్వం వహించలే..

### అప్పుడు నటనను వదిలేస్తానన్న అమీర్



'సితారే జమీన్ పర్' అంటూ ప్రేక్షకుల ముందుకువచ్చి మనసులను కదిలించారు బాలీవుడ్ అగ్ర కథానాయకుడు ఆమిర్ ఖాన్. విమర్శకుల ప్రశంసలు అందుకుంటోన్న ఈ సినిమా విజయం తర్వాత ఆయన ఓ ఇంటర్వ్యూలో పాల్గొని తనకు నటన అంటే ఎంతో ఇష్టమని తెలిపారు. అలాగే దర్శకత్వం వైపు వెళ్లకపోవడానికి గల కారణాన్ని వివరించారు. ఆమిర్‌ఖాన్ దర్శకత్వం వహించిన ఏకైక సినిమా 'తారే జమీన్ పర్'. హిట్ టాక్‌ను సొంతం చేసుకొని ఆయనకు పేరు తెచ్చిన ఆ సినిమా తర్వాత ఆయన దర్శకత్వం వహించలేదు. తాజాగా ఈ విషయంపై మాట్లాడుతూ.. 'పూర్తిగా దర్శకుడిగా మారకపోవడానికి ఏకైక కారణం నటనపై నాకున్న ఇష్టమే. ఈ పరిశ్రమలో దర్శకత్వం, నిర్మాణం రెండూ చాలా ఆసక్తికరంగా ఉంటాయి. ఒకవేళ నేను దర్శకత్వం వైపు వెళ్తే నటన బోరింగ్‌గా అనిపిస్తుంది. బోర్ కొట్టిన పనిని నేను చేయలేను. కాబట్టి నటన మానేస్తాను. 'తారే జమీన్ పర్'కు కూడా అనుకోని పరిస్థితుల్లో దర్శకత్వం వహించాను. అప్పుడు నేనున్న పరిస్థితులు అలా ప్రేరేపించాయి' అని చెప్పారు. ఇక లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో తాను నటించేది సూపర్ హీరో సినిమా అని ఆమిర్ తెలిపారు. 'లోకేశ్ ఎంతో ప్రతిభావంతుడు ఆయనతో కలిసి వర్క్ చేసేందుకు ఎదురుచూస్తున్నాను. ఈ చిత్రం సెట్స్ పైకి వెళ్లడానికి సమయం పడుతుంది. నేను రాజ్‌కుమార్ హిరాణీ సినిమా పూర్తిచేశాక ఇందులో నటిస్తాను. వచ్చే ఏడాది సెప్టెంబర్‌లో దీన్ని ప్రారంభించే అవకాశాలున్నాయి' అని చెప్పారు. ఇక ఆమిర్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన 'సితారే జమీన్ పర్' తాజాగా ప్రేక్షకుల ముందుకువచ్చింది. రాష్ట్రపతి ద్రౌపదీముర్ము కూడా దీన్ని వీక్షించి ప్రశంసించారు. రాష్ట్రపతి భవన్‌లో ఆమె కోసం ఈ చిత్రాన్ని ప్రత్యేకంగా ప్రదర్శించారు. మానసిక దివ్యాంగులు తమకున్న సమస్యను అధిగమించి ఎలాంటి విజయాన్ని అందుకున్నారన్నది ఇందులో హృద్యంగా చూపించారు.

## డిమాండ్ పెంచేసిన శ్రీలీల



పెళ్లి సందడి సినిమాతో తెలుగు సినీ పరిశ్రమకు పరిచయమైన శ్రీలీల ఆ తర్వాత మళ్లీ వెనక్కి తిరిగి చూసుకోవలసిన అవసరం పడలేదు. ఎందుకంటే ఆమెకు వరుస సినీ అవకాశాలు అలా వచ్చి పడ్డాయి. నిజానికి ఆమెకు ఎన్ని హిట్ సినిమాలు ఉన్నాయో అన్ని ఫ్లాప్ సినిమాలు కూడా ఉన్నాయి. కానీ ఆమె డిమాండ్ మాత్రం తగ్గడం లేదు, సరికదా ఎప్పటికప్పుడు పెరుగుతోంది. ఇప్పటికే ఆమె రెమ్యూనరేషన్ చాలాసార్లు పెంచింది. తాజాగా బాలీవుడ్ ఆఫర్లు వస్తున్నందున ఆమె ఇప్పుడు మరోసారి రెమ్యూనరేషన్ పెంచినట్లు తెలుస్తోంది. తాజా సమాచారం మేరకు శ్రీలీల ఏకంగా ఏడు కోట్లు డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. తెలుగు సినిమా హీరోయిన్‌కి రెమ్యూనరేషన్ అంటే చాలా పెద్ద అమౌంట్ అని చెప్పాలి. అయితే బాలీవుడ్ నిర్మాతలు శ్రీలీలకు ఆ మొత్తం ఇవ్వడానికి ఏమాత్రం వెనకాడడం లేదని అంటున్నారు. ఈ నేపథ్యంలో ఆమె రెమ్యూనరేషన్ భారీగా పెంచింది. అయితే ఆమెకు 7 కోట్లు ఇవ్వడానికి తెలుగు నిర్మాతలు ప్రస్తుతానికి సిద్ధంగా లేరు. అందుతున్న సమాచారం మేరకు ఆమె ఇప్పటివరకు రెండున్నర కోట్లు ఒక్కో తెలుగు సినిమాకి తీసుకునేది. పుష్ప సినిమాలో ఐటమ్ సాంగ్ కోసం మూడు కోట్లు తీసుకుంది. ఇప్పుడు బాలీవుడ్‌లో అవకాశాలు రావడం మొదలుపెట్టాయి కదా అని, డబ్బులు డిమాండ్ చేసి ఏకంగా ఏడు కోట్లు అడుగు తున్నట్లు తెలుస్తోంది. ఒకవిధంగా అఖిల్ అక్కినేని లెనిన్ సినిమా నుంచి బయటకు వెళ్లిపోవడానికి కూడా ప్రధాన కారణం ఇదే అని అంటున్నారు.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741